ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

# అన్నమయ్య ఆరాధన

పరమ భాగవతోత్తముడు, పదకవితా పితామహుడు అన్నమయ్య గురించి తెలుగు వారికి పరిచయం చెయ్యాల్సిన అవసరం లేదు.నిత్యస్మరణీయుడై,మహాత్ముడైన అన్నమయ్య భౌతికంగా శరీరాన్ని వీడిఐదు వందల సంవత్సరాలు దాటిపోయింది.తెలుగు పంచాంగం ప్రకారం దుందుభి నామ సంవత్సరం ఫాల్గుణ మాసం బహుళ ద్వాదశినాడు ఈ కవీశ్వరుడు వేంకటేశ్వరుడులో ఐక్యమయ్యాడు.మే 9వ తేదీ 1408లో జన్మించాడు.కడప ప్రాంతంలోని రాజంపేట దగ్గర 'తాళ్లపాక' వీరి ఊరు,ఇంటిపేరు కూడా అదే.95 ఏళ్ళపాటు పరిపూర్ణమైన,సంపూర్ణమైన జీవితాన్ని గడిపాడు. సమకాలీన జీవితంలోనూ,ఆ తర్వాత కొన్నేళ్లపాటుఒక వెలుగు వెలిగాడు.ఉత్తరభారతంలోని సూరదాసు, నందదాసు కంటే దాదాపు వందేళ్ల ముందే భక్తి సంగీతాన్ని ప్రచారం చేసిన భక్తాగ్రేసరుడు.ఈయన ప్రభావం తెలుగుదేశంలోనే కాక,దక్షిణాది మొత్తం విస్తరించింది. ఇంతటి మహనీయుడిని కూడా కొన్ని వందల సంవత్సరాల పాటు లోకం మర్చిపోయింది.వేటూరి ప్రభాకరశాస్త్రి కృషితోఆ ప్రభ మళ్ళీ పైకి వచ్చింది. నేలమాళిగలలో రాగిరేకుల్లోదాగి వున్న అన్నమయ్యఅద్భుత సారస్వతాన్ని బయటకు తీసి,పరిష్కరించి ప్రపంచానికి అందేలా చేసిన మహనీయుడు వేటూరి ప్రభాకరశాస్త్రి.ఆయన లేకపోతే,ఆ కృషి జరుగకపోతే అన్నమయ్యను లోకం మరి కొన్నాళ్ళు మర్చిపోయి ఉండేది.అన్నమయ్య సంకీర్తనా ప్రచార యజ్ఞంలో మొట్టమొదటగా స్మరించి,అంజలి ఘటించాల్సిన వ్యక్తి వేటూరి ప్రభాకరశాస్త్రి. స్మరణీయులలో రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ ద్వితీయులు. సాధు సుబ్రహ్మణ్యశాస్త్రి స్థానం విశిష్టం.ఆ సంకీర్తనలను తొలిగా స్వరపరిచి జాతికి సమర్పించింది రాళ్లపల్లి వారు.గౌరిపెద్ది రామసుబ్బశర్మ,మంగళంపల్లి, మల్లిక్, నేదు నూరి కృష్ణమూర్తి, కామిశెట్టి శ్రీనివాసు మొదలైన వారు చేసిన సేవ సామాన్యమైనది కాదు.ఈ వరుసలో గరిమెళ్ళ బాలకృష్ణప్రసాద్ వంటివారిని తప్పక చేర్చాలి. శోభారాజును తలచుకొని తీరాలి.'అన్నమయ్య ప్రాజెక్టు' రూపకల్పనలో మూల స్థంభం చెలికాని అన్నారావు.టీటీడీలో అధికారిగా,ఛైర్మన్ గా ఆయన అందించిన సేవలన్నీ ఒక ఎత్తు -అన్నమయ్య ప్రచారం ఇంకా ఎత్తు.ఇందరు మహనీయుల సేవా విశేషంగా మనకు దొరికిన ఈ అపూర్వ సంపదను సద్వినియోగం చేసు కోవడంలో ఇంకా బలంగా ముందుకు సాగాల్సి ఉంది.అన్నమయ్య 32వేల కీర్తన లను రచించినట్లు చరిత్ర చెబుతోంది.అందులో ఇంతవరకూసుమారు 12 వేలకు పైగా కీర్తనలు దొరికినట్లుగా చెబుతున్నారు.వేటూరి ప్రభాకరశాస్త్రి తనయుడు ఆచార్య ఆనందమూర్తి కూడా అన్నమయ్య ప్రచార యజ్ఞంలో పునీతులవుతున్నారు. ఆయన కూడా కొన్ని కీర్తనలను సేకరించి లోకానికి అందించారు. ఆనందమూర్తి సేవలను కూడా మనం సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోలేకపోయాం.ప్రస్తుతం వారు వృద్ధులై ఉన్నప్పటికీ,ఇంకా అన్నమయ్య కీర్తనలను సేకరించడం,లోకానికి అందించడంలో అలుపెరుగని సేవ చేస్తున్నారు.అన్నమయ్య తెలుగువాడి అక్షర సంపద,సంగీత సర్వస్వం.ఎన్నెన్నో పాటలు,పదాలు,కీర్తనలు ఆ కంఠం నుంచిఆ గంటం నుంచి వెలువడ్డాయి.అవన్నీ అత్యంత విలువైనవి.గీత రచన -స్వరరచన ఏకకాలంలో నిర్వహించిన వాగ్గేయకార ప్రసిద్ధులలో అన్నమయ్యది విభిన్నమైన మార్గం. సంస్కృతభూయిష్టమైనపదాల పోహళి%శీ%పు ఎంత ఉంటుందో.. అచ్చ తెలుగుపదాల పరిమళం అంతే ఉంటుంది.ఆనాటి రాయలసీమ,ముఖ్యంగా కడప జిల్లా మాండలిక పదాలే కాక, అప్పటి తెలుగు పదసంపద మొత్తం అన్నమయ్య పదాలలో ప్రతిధ్వనిస్తూ ఉంటుంది.జనంభాష అంత విరివిగా రాసిన కవీశ్వరులు చాలా చాలా అరుదు.సకల వేదాల సారాన్ని,సర్వ మానవ సాగరాన్ని మథించి కీర్తనల రూపంలో అందించిన తత్త్వవేత్త.వేంకటేశ్వరుడిని స్తుతిస్తూ కనిపిస్తూనేజీవిత తత్త్వం మొత్తాన్ని మానవాళికి బోధించాడు.వైభవం -వైరాగ్యం రెండింటినీ అనుభవించినవాడు కాబట్టేఅలతి అలతి పదాలలో అన్ని మర్మాలను అంత అందంగా,సులభంగా చెప్పాడు.కేవలం మానవాళియే కాదు,సర్వజీవుల పట్ల సమభావనతో జీవించాడు, జీవించమని చెప్పాడు.భక్తి రూపంలో మనిషికి గొప్ప శక్తిని అందించాడు.త్యాగయ్య, రామదాసు,క్షేత్రయ్య వంటి వాగ్గేయకార మహనీయులందరికీ గొప్ప ప్రేరణగా నిలిచాడు,వారి సంకీర్తనా ప్రస్థానానికి బంగారుబాటలు వేసిపెట్టాడు. పక్షిలో, జంతువులో,ప్రకృతిలో మనం నేర్చుకోవాల్సిన ఎన్నో గొప్ప గుణాలు ఉన్నాయని చాటి చెప్పాడు.అన్నమయ్య కీర్తన వింటే చాలు జ్ఞానం దర్శనమవుతుంది,జీవన మార్గం కనిపిస్తుంది.చందమామ రావె.. జాబిల్లి రావె.. అనే పాట తెలుగునాట బహుప్రసిద్ధం. అయితే,అది అన్నమయ్య రాశాడని చాలా తక్కువమందికి తెలుసు.ఇటువంటి జానపదాలు రాశాడు కాబట్టే జనపదాల్లో ఇప్పటికీ చిరంజీవిగా ఉన్నాడు.'బ్రహ్మమొక్కటె -పరబ్రహ్మమొక్కటె' ఈ ఒక్క కీర్తన చాలు అన్నమయ్య సమతామమతను చాటిచెప్పడానికి. "నిండార రాజు నిద్రించు నిద్రయు నొకటె... అంటనే బంటు నిద్ర అదియు నొకటె... కడగి ఏనుగు మీద కాయు ఎండొకటె...పుడమి శునకము మీద పొలయు ఎండొకటె "ఈ మాటలు చాలు అన్నమయ్య హృదయం ఏమిటో చెప్పేందుకు."ఒకపరి కొకపరి వయ్యా రమై.."అని ఆయనే అన్నట్లు ఒక్కొక్కమారు ఒక్కొక్క తీరులో పదకవితలు తెలు గులోకానికి అందించిన అన్నమయ్య అవతారపురుషుడు.తన సర్వ సారస్వతాన్ని, కవితాప్రతిభను దైవానికి,ఆ రూపంలో లోకానికి వెచ్చించాడు తప్ప,వ్యక్తిగత స్వార్ధాలకు, కీర్తి, కాంత,కనకాలకు తాకట్టు పెట్టలేదు."హరిని కీర్తించే నోటతో నరుని కీర్తించను" అని చెప్పిన ఆత్మాభిమాన ధనుడు."బాల రసాల సాల నవ పల్లవ కోమల కావ్యకన్యకన్ కూళలకిచ్చి.. అప్పుడుపు కూడు భుజించుట కంటె సత్కవుల్ హాలికులైన నేమి?" అన్నాడు పోతన్న కూడా. అన్నమయ్య గీతాలుఏ రాగానికైనా,ఏ తాళానికైనా,ఏ బాణీకైనా ఒదిగిపోతాయి. జానపదంగా,లలితగీతంగా,భక్తి సంగీతంగా,శాస్త్రీయ కీర్తనగా పాడు కోవచ్చు, ఆడుకోవచ్చు.అంతటి ఒదుగు ఎదుగు ఉన్న కవితాశిల్పం అన్న మయ్యది. యశఃకాయుడైన అన్నమయ్య జననమరణాలకు అతీతుడు.అంతట తానై అగుపించే అనంతుడు.దొరికిన సారస్వతం లోని పదాల విశేషాలు,అర్ధాలు, అంత రార్ధాలు, పరమార్ధాలు,సంగీత సాహిత్య మర్మాలు సామాన్యుడికి కూడా అర్ధమయ్యేలా రాయించి ప్రచారం చెయ్యాలి. అధ్యయనాలు,పరిశోధనలు పెద్దఎత్తున జరగాలి.ఈ బృహత్ బాధ్యతను టీటిడి సంపూర్ణంగా,సమగ్రంగా స్వీకరించాలి

# రైతాంగ ఉద్యమాలే ఊపిరిగా కొల్లి నాగేశ్వరరావు

ఊహ తెలిసినప్పటి నుంచి ఉద్యమాలలో పాల్గొన్నారు. విద్యార్థి దశలో ఉద్యమాలు ఉధృతం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం సాగించారు. రైతాంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం జరిపారు. రైతాంగాన్ని నట్టేట ముంచుతున్న విత్తన సంస్థపై సుప్రీం కోర్టులో పోరాటం సలిపారు. భార్యని, సంతానాన్ని వామపక్ష భావాల వైపు నడిపించారు కొల్లి నాగేశ్వరరావు.కొల్లి నాగేశ్వరరావు 1937 ఏప్రిల్ 7న జన్మించారు. కృష్ణా జిల్లా, నూజివీడు తాలూకా, గుల్లపూరి శివారు గుడిపాడు గ్రామం వీరి జన్మస్థలం. తల్లి రమణమ్మ, తండ్రి వెంకయ్య. వ్యవసాయ కుటుంబం. నాగేశ్వరరావు తనకు ఊహ తెలిసినప్పటి నుంచి వ్యవసాయంలోని ఒడిదుడుకులు, రైతాంగ సమస్యలు, వారు పడుతున్న కష్టాలు, కడగండ్లు గమనిస్తూ ఉండేవారు. అన్నదాతగా కీర్తిం పబడే రైతన్న ఎదుర్కొంటున్న కష్ట, నష్టాలను ఆకళింపు చేసుకుంటుండేవారు. వాటి నుంచి అన్నదాత బయట పడే మార్గాలు ఏమిటి? అని ఆలోచిస్తూనే చదువు సాగించేవారని వారి సన్నిహితులు చెపుతారు. ప్రాథమిక విద్యను గుడిపాడులో పూర్తి చేసి, ప్రాథమికోన్నత విద్యను నూజివీడులో కొనసాగించిన అనంతరం విజయవాడలోని యస్.ఆర్.ఆర్ అండ్ సి.వి.ఆర్ ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ చదివారు. అటు తర్వాత బీహారు రాష్ట్రంలోని భాగల్పూర్ విశ్వవిద్యాలయం నుంచి ప్రైవేటుగా పరీక్ష రాసి పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా అందుకున్నారు.జన్మస్థలమైన గుడిపాడు గ్రామం కమ్యూనిస్టు పార్టీ ప్రభావంలో వుండేది. 1942లోనే ఆ గ్రామంలో కమ్యూనిస్టు పార్టీకి అంకురార్పణ జరిగిందని చెపుతారు. ఆ కాలంలో కమ్యూనిస్టు పార్టీ బాలల కోసం ఒక సంఘం ఏర్పాటు చేసిందని చెపుతారు. అప్పటికి నాగేశ్వంరావుకు నాలుగేళ్ళు. బాలల సంఘం కార్యక్రమాలలో పాల్గొంటు ఒడేవారు. బాలల సంఘం నిర్వాహకులు సమాజ శ్రేయస్సును కోరిన వారు కావటంతో నాగేశ్వరరావుకు తల్లిదండ్రులు అడ్డు చెప్పేవారు కారు. హైస్కూలు చదువు నాటికి విద్యార్థి ఫెడరేషన్ వైపు దృష్టి సారించారు. విజయవాడలో కళాశాలలో చదువుతున్న కాలంలో విజయవాడ నగర విద్యార్థి ఫెడరేషన్ బాధ్యతలు చేపట్టారు. అటు తర్వాత కృష్ణా జిల్లా విద్యార్థి ఫెడరేషన్ బాధ్యతలు, ఆ పైన ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి బాధ్యతలు భుజాన వేసుకుని మోయటం ప్రారంభించారు. 1965లో కృష్ణాజిల్లా విద్యార్థి యువజన సంఘం కార్యదర్శిగా నియమితులై, విద్యార్థి లోకానికే కాక, జిల్లాలో యువతరాన్ని సక్రమ మార్గంలో నడిపించే ప్రయత్నం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ.) నాయకత్వం దృష్టిలో పడిన నాగేశ్వరరావు - 1967 నాటికి విజయవాడ నగర సి.పి.ఐ సహాయ కార్య



దర్శిగా నియమితులయ్యారు. 1968లో సి.పి.ఐ విజయవాడ నగర తాత్కాలిక కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 1974 నాటికి పార్టీలో ప్రమోషన్ అందుకున్నారు. ఆ ఏడాది కృష్ణా జిల్లా - సి.పి.ఐ సహాయ కార్యదర్శిగా నియమితులై, 1991 వరకూ పార్టీ విస్తరణ కార్యక్రమాల్లో నిర్విరామంగా కృషి చేశారు. 1992లో పార్టీలో మళ్ళీ ప్రమోషన్ లభించింది. పార్టీ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటూనే, బాల్యం నుంచి వ్యవసాయంలోని ఒడిదుడుకులను ఆకళింపు చేసుకున్నారు కాబట్టే రైతాంగ సమస్యల పరిష్కారం కోసం గూడా శ్రమించేవారు. ఆ ప్రభావం నాగేశ్వరరావును ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యే అవకాశం అందించింది. 1992లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా నియమితులై 2003 వరకూ కొనసాగారు. 1998లో సి.పి.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులై 2003 వరకూ కొనసాగారు. ఆ తర్వాత సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులై 2005 వరకూ కొనసాగారు. 2003 నుండి 2006 వరకూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులుగా గురుతర బాధ్యతలు నిర్వర్తించారు. 2003లోనే అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు.పార్టీ కార్యక్రమాలకే పరిమితం కాకుండా ప్రజాహిత కార్యక్రమాల్లో కూడా విరివిగా పాల్గొనేవారు. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావాలని నిరాహారదీక్ష ప్రారంభించి ప్రాణాలు విడిచిన పొట్టి శ్రీరాములు తర్వాత అదే బాటలో ప్రజాహిత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1966లో మొదలైన 'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' ఉద్యమానికి కన్వీనరుగా బాధ్యతలు నిర్వహించారు. 1986లో కృష్ణా జిల్లాలో మిగులు భూములు, బంజరు భూములు పంపిణీకై ఏర్పాటైన కమిటీ కన్వీనరుగా కూడా కొనసాగారు. ప్రపంచమే వ్యవసాయం మీద ఆధారపడి వుంది.

ప్రతి మనిషి రైతు పండించే ఆహారమే తినాలి, బ్రతకాలి. అలాంటి రైతుకు మేలు జాతి విత్తనాలు అవసరమని ప్రపంచ పరిశోధకులంతా విశ్వసిస్తున్నారు. అంతర్జాతీయంగా విత్తన పంపిణీ చేస్తున్న 'మాన్ శాంటో' అనే విత్తన సంస్థ నాశిరకం విత్తనాలను సరఫరా చేసి, వ్యవసాయ దిగుబడులు తగ్గించి, రైతాంగాన్ని నష్టపరుస్తున్న విషయాన్ని గ్రహించిన నాగేశ్వంరావు, ఆ సంస్థపై సుప్రీం కోర్టులో దావా వేసి రైతుల పక్షాన సుదీర్ఘ పోరాటం జరిపారు. 1998లో రాష్ట్ర వ్యాపితంగా పర్యటనలు నిర్వహించారు. రాష్ట్రంలో విరివిగా జరుగుతున్న రైతుల ఆత్మహత్యల నుంచి రైతుల్ని దారి మళ్ళించే ప్రయత్నంలో భాగంగా, 1998 మే, జూన్ నెలల్లో రాష్ట్రమంతా విస్తృతంగా పర్యటించారు. దానికి 'రైతాంగ సమర శంఖం' అని పేరు కూడా పెట్టారు. 1998-99ల్లో తెలంగాణకు గోదావరి జలాల వినియోగ ఉద్యమం నిర్వహించారు. ఈ సమస్య పరిష్కారానికి 1999 మార్చి 22న హైదరాబాదు శాసనసభ వద్ద నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు. మార్చి 24న ఈ విషయంపై శాసనసభలో చర్చించి ఏకగ్రీవ తీర్మానం ఆమోదం తెలిపే వరకూ కొనసాగించారు.1962లో ప్రపంచ యువజనోత్సవాలకు 'హెల్సెంకీ'లో పాల్గొన్నారు. ప్రపంచ యువజన మహా సభలో పాల్గొనటానికి రష్యా వెళ్లి వచ్చారు. 1973లో నాగేశ్వరరావు చెకొస్లొవేకియాలో పర్యటించి వచ్చారు. 1993, 1995ల్లో 'ప్రపంచ వాణిజ్య సంస్థ-ప్రజల అప్రమత్తులు' అనే పుస్తకం వెలువరించారు. 2001లో 'ప్రపంచ వాణిజ్య సంస్థ - రైతాంగం రక్షణలు', 2003లో 'బచావత్ అవార్డు-కృష్ణా గోదావరి జలాల వినియోగ వివాదాల పరిష్కారం', 2005లో 'ఆంధ్రప్రదేశ్ జలదర్శిని', 2006లో 'తెలంగాణకు గోదావరి జలాల వినియోగం' లాంటి అతి విలువైన రచనలు వెలువరించారు. ఇవేకాక, వ్యవసాయానికి సహకారం అందించే ఇరిగేషన్ ప్రాజెక్టులు, వ్యవసాయ సమస్యలు, డబ్ల్యు.టి.ఓ లపై అతి విలువైన వ్యాసాలు రాశారు. వాటిని విశాలాంధ్ర దినపత్రిక క్రమం తప్పకుండా ముద్రించేది. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం 'రైతులోకం' అనే మాసపత్రికను ప్రారంభించింది. ఆ పత్రిక సంపాదకులుగా బాధ్యతలు నిర్వర్తించారు.1961 నాటికే సి.పి.ఐ సభ్యులైన తవ్వా కుమారిని వివాహమాడారు. పెద్ద కుమార్తె ప్రగతి, చిన్న కుమార్తె ప్రశాంతిలే కాక, వారి మనుమలు. మనుమరాళ్ళు కూడా మార్క్సిజం, లెనినిజం, సోషలిజం పట్ల విశ్వాసం కలిగి ఉండేవారు. ఉద్యమాలకే తన పూర్తి జీవితాన్ని అంకితం చేసిన కొల్లి నాగేశ్వరరావు 2020 మే 20న కన్నుమూశారు.

**దాసరి ఆళ్వారస్వామి**

# భారత తొలి స్వాతంత్ర్య సమరయోధుడు మంగళ్ పాండే

బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం అలనాడు జరిగిన పోరాటంలో ఎందరో ధీరులు ప్రాణాలర్పించారు. తెల్లదొరలపై యుద్ధాన్ని ప్రకటించిన తొలి స్వాతంత్ర్య సమర యోధుడు మంగళ్ పాండే. ప్రాణాలకు లెక్కచేయక బ్రిటీష్ వారి మీద తుపాకీ ఎక్కు పెట్టిన ధైర్యవంతుడు.బ్రిటిష్ వారి పెత్తనానికి తలవొగ్గి వారు చేస్తున్న అరాచకాలు, అవమానాలు మౌనంగా భరించిన భారతీయుల ఆలోచనలను స్వేచ్ఛా స్వాతంత్ర్యాల వైపు మళ్లించిన ఘనత మంగళ్ పాండేదే.బ్రిటిష్ పాలన నుండి దేశాన్ని విడిపించేందుకు తన ప్రాణాలను అర్పించిన స్వాతంత్ర్య సమరయోధుడుగా మంగల్ పాండే భారత చరిత్రలో నిలిచి పోయాడు. 1857 నాటి తిరుగుబాటులో అతను కీలక పాత్ర పోషించాడు. మూడుపదుల వయసుకు చేరకుండానే ఉరికంబం ఎక్కేందుకు ఏ మాత్రం వెనకడుగు వేయని ధైర్యవంతుడు, తన త్యాగం దేశంలోని యువతను మేల్కొలుపు తుందని, విశ్వసించాడు. తన ఆత్మ బలిదానం మరెందరో వీరులకు స్ఫూర్తిని కలిగిస్తుందని, అలా స్ఫూర్తిని పొంది భరతమాత దాస్య విముక్తికి అంకితం అవుతారని, ఆ దిశగా యత్నం చేస్తారని భావించాడు. సుమారు రెండు శతాబ్దాలు మన దేశాన్ని పాలించిన శ్వేత జాతీయులపై తిరుగు బాటును ప్రకటించిన తొలి స్వాతంత్ర్య సమర యోధుడు మంగళ్ పాండే. మంగళ్ పాండే 1827 జూలై 19 న నేటి ఉత్తరప్రదేశ్ నందు గల పైజాబాద్ జిల్లాలోని సుర్హపుర అను గ్రామంలో ఒక సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు.22 సంవత్సరాల వయసులో మంగళ్ పాండే తనకు తెలిసిన వ్యక్తి ద్వారా తాను సిపాయిగా చేరాడు. శిక్షణ అనంతరం పాండేని 34 బెంగాల్ రెజిమెంట్ లోని 6వ కంపెనీకి సిపాయిగా పంపించారు. సెలవులకు ఇళ్లకు వెళ్లి వచ్చిన సైనికుల ద్వారా బ్రిటీషు వారి దోపిడీలు, దేశమంతటా చెలరేగుతున్న స్వాతంత్ర్య ఉద్యమం గురించి వార్తలు అందుతుండేవి. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న స్థానిక పాలకులు సంఘటితంగా బ్రిటిషు వారిపై 1857 మే 31 న తిరుగుబాటు జరపాలని నిర్ణయించు



కున్నారు. ఈ తిరుగు బాటుకు నాయకత్వం వహించిన వారిలో ఝాన్సీ రాణి లక్ష్మిబాయి, తాంతియా తోపె, బహుదూర్ షా తదితరులు ఉండిరి. తుపాకీ తూటాల తయారీలో గోవు, పంది కొవ్వు వాడుతున్న విషయం సైనికులకి తెలిసి లోలోపల రగిలి పోయారు. గోమాంసం వాడకం గురించి తెలుసుకున్న మంగళ్ పాండే ఉడికిపోయి, తోటి సైనికులతో తిరుగు బాటుకు పథకం వేశాడు. ఈ విషయం బ్రిటిషు అధికారులు మార్చి 29 న గుర్తించారు.తమ తమ తుపాకీలని సిద్ధంగా ఉంచుకొని, కన్పించిన బ్రిటిషు అధికారినల్లా కాల్చి పారేయాలని తోటి సైనికులందర్నీ ఉత్తేజ పర్చాడు పాండే . ఈ లోగా అధికారి వాగ్ రావటం మంగళ పాండే అతనిమీద తూటా పేల్చటం జరిగింది, కానీ అది గురితప్పి అతని గుర్రానికి తగిలింది. చేతి పిస్టల్ తో కాల్పులు జరిపాడు వాగ్. తప్పించుకున్న మంగళ్ పాండే తిరగబడి, తన తుపాకీ తో కొట్టబోయాడు. అప్పటికే చేరుకున్న శార్జంట్ హ్యూసన్ వచ్చి పాండే చేతిలోని తుపాకీని నెట్టి పారేశాడు. పాండే ని అరెస్ట్ చేయమని అధికారులు ఆదేశించినా ఎవ్వరూ ముందుకు రాలేదు. తెల్లవారి చేతికి చిక్కటం ఇష్టం లేక, తన తుపాకీతో తానే కాల్చుకాగా, ఆ బుల్లెట్ గాయం చేసింది కానీ ప్రాణం తీయలేదు. తర్వాత భయంతో అతన్ని బ్రిటిషు అధికారులు సమీపించి ఆస్పత్రికి తరలించారు. వారం రోజుల్లో కోలుకున్న మంగళ్ పాండే మీద రాజద్రోహం, తిరుగుబాటు నేరాలు మోపి కోర్టులో హాజరు పరిచారు. వీలైనంత త్వరగా విచారణ ముగించటం, ఉరిశిక్ష విధించటం ఆంగ్లేయ పాలకుల దుర్నీతికి పరాకాష్ఠ. విచారణలో మంగళ్ పాండే ధైర్యంగా ఇలా ప్రకటించాడు... "నేను చేసిన తిరుగుబాటు నా దేశం కోసం, నా ధర్మం కోసం చేశాను. ఇది నా స్వప్రేరణతో నా మాతృభూమి కోసం చేశాను, అంతే కానీ దీనికి మరెవ్వరినీ బాధ్యులని చేయొద్దు". విచారణ పూర్తిచేసి, ఏప్రిల్ 18న ఉరితీయాలని ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటికే తిరుగుబాటు వార్త వ్యాపించి, అనేక రెజిమెంట్లలో చైతన్యం మొదలయ్యింది. మరోవైపు అనేక రాజ సంస్థానాలు, సంస్థానాల్లోని ప్రజలు తిరుగుబాటుకు ఏకమయ్యారు. భారత దేశమంతా ప్రథమ స్వతంత్ర్య సంగ్రామానికి తెర లేచింది. మంగళ్ పాండే ఉరి ప్రభావంతో సైనికుల్ని అణచి వేయటానికి ఏప్రిల్ 8 నే ఉరిశిక్షను అమలు చేశారు. మంగల్ పాండే ప్రభావమున్న సైనిక కంపెనీని పూర్తిగా రద్దు చేశారు.2005 లో మంగళ్ పాండే పై ఒక హిందీ సినిమా తీసారు. భారత ప్రభుత్వం మంగళ్ పాండే గౌరవార్థం, అక్టోబరు 5, 1984 న ఒక తపాళా బిళ్ళను విడుదల చేసింది. భారత దేశ స్వాతంత్ర్య పోరాటపు తొలిసారి తిరుగుబాటు బావుటా ఎగురవేసిన వీరుడు మంగళ్ పాండే. 1857 నాటి తిరుగు బాటుకు మూలమై, బ్రిటీష్ సిపాయిగా పనిచేస్తూ బ్రిటీష్ పాలకుల మీద తిరుగు బాటు చేసిన సాహసిగా, తొలి స్వాతంత్ర్య సమర యోధుడిగా పాండే చిరకాలం గుర్తుండి పోతాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

# వృద్ధ జంబూకం 'నాటో'

రెండు ఖండాలను కలుపుతూ ప్రపంచానికి శాంతినీ, సుస్థిరతనూ, రక్షణనూ వాగ్దానం చేస్తూ బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లో ఏర్పడిన నాటో కూటమి గురువారం తన 75 వసంతాల సంబరాలను జరుపుకొంది.అయితే ప్రకటిత సంకల్పానికీ, దశాబ్దాల దాని ఆచరణకూ ఎక్కడా పొంతన కనబడదు. నాటో నేపథ్యం, దాని ఉద్దేశాలు పూర్తిగా కొట్టిపారేయదగ్గవి కాదు. ఎందుకంటే రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ నియంత అడాల్ఫ్ హిట్లర్ సైన్యాన్ని మట్టికరిపించిన సోవియెట్ యూనియన్ సేనలు తూర్పు యూరప్ దేశాల్లో తిష్ఠవేసి కదల్లేదు.అవి తమవైపు చొచ్చుకు రావొచ్చన్న సందేహం పశ్చిమ యూరప్ దేశాలకుంది. తాము ఒక్కటై ఎదిరించకపోతే దురాక్రమణకు బలి కావటం ఖాయమన్న భయం వాటికి పట్టుకుంది. నాటి అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ దీన్ని చక్కగా వినియోగించుకుని ఉత్తర అమెరికా ఖండంలో తన పొరుగు దేశమైన కెనడాను కలుపుకొని పశ్చిమ యూరప్ దేశాలతో జతకట్టి పటిష్ఠమైన సైనిక కూటమి నాటోకు అంకురార్పణ చేశారు. సోవియెట్ సేనలకు వ్యతిరేకంగా దృఢమైన సైనిక కుడ్యం ఏర్పర్చటమే దీని ప్రధాన ధ్యేయం. నాటో దేశాలు రోజూ పరస్పరం సంభాషించుకుంటాయని, పరిస్థితులను సమీక్షించుకుంటూ నిరంతర సంసిద్ధ తలో వుంటాయని, తగిన నిర్ణయాలు తీసుకుంటాయని నాటో వెబ్‌సైట్ ఘనంగా చెబుతోంది.మంచిదే. కానీ ఇన్నేళ్ల దాని ఉనికిలో ఒక్కసారైనా సోవియెట్ యూనియన్ నుంచీ లేదా దాని ప్రస్తుత రూపమైన రష్యా నుంచీ ప్రత్యక్షంగా కావొచ్చు... పరోక్షంగా కావొచ్చు ఏనాడూ సవాళ్లు ఎదురు కాలేదు. సైనిక కూటమి ఆవిర్భావం దానికదే ప్రత్యర్థిని హద్దు మీరకుండా చేసివుండొచ్చన్న వాదన కూడా కొట్టి పారేయలేం. కానీ నాటో హడావిడి గమనించాక 1955లో సోవియెట్ యూనియన్ సైతం తన ఆధ్వర్యంలోని తూర్పు యూరప్ దేశాలను కలుపుకొని వార్సా కూటమి పేరుతో మరో సైనిక కూటమి నిర్మించింది. ఇరుపక్షాలూ అణ్వాయుధాలనూ, ఇతర భారీ ఆయుధ సామగ్రిని మోహరించటంతో ప్రచ్ఛన్న యుద్ధ దశలో యూరప్ ఖండం



మొత్తం నిరంతర యుద్ధ భయంతో వణికింది.మరి ప్రపంచ శాంతి, సుస్థిరతల జాడెక్కడ? పరస్పర మోహరింపులతో నెలకొన్న ఒక రకమైన స్తబ్దతను శాంతిగా భావించటం సాధ్యమేనా? నాటో అంచనాకు తగ్గట్టు సోవియెట్ సేనలు దండయాత్రలు చేయకపోలేదు. 1956లో హంగరీ, 1968లో జెకొస్లోవేకియా, 1979లో అఫ్గానిస్తాన్ దేశాలను అవి దురాక్రమించాయి. కానీ యూరప్ ఖండంలోని తటస్థ దేశాలు ఫిన్లాండ్, స్విట్జర్లాండ్, స్వీడన్, యుగోస్లేవియా, ఆస్ట్రియా వైపుగానీ... నాటో దేశాలవైపుగానీ చొచ్చుకొచ్చే ఆలోచన చేయలేదు. నిజానికి తాను కూడా నాటోలో చేరతానన్న సోవియెట్ యూనియన్ వినతిని 1954లో తోసిపుచ్చాకే వార్సా కూటమి ఏర్పడింది.1989లో సోవియెట్ పతనం, అంతకుముందే తూర్పు యూరప్ దేశాలు ఒక్కొక్కటిగా దాన్నుంచి దూరం జరగటం, వార్సా కూటమి కనుమరుగవటం వంటి పరిణామాల తర్వాత వాస్తవానికి నాటో అవసరం ఎంతమాత్రం లేదు. చిత్రం ఏమంటే... సోవియెట్ పతనానికి బాటలు పరిచిన నాటి అధ్యక్షుడు గోర్బచెవ్, ఆ తర్వాతకాలంలో ప్రస్తుత రష్యా అధ్యక్షుడు పుతిన్ సైతం నాటోలో చేరటా నికి సిద్ధపడ్డారు. కానీ ఆ ప్రతిపాదనను నాటో తోసిపుచ్చింది. అంతేకాదు... ఉభయ జర్మనీల విలీ నానికి సహకరించాలంటూ పశ్చిమ యూరప్ దేశాల నేతలు గోర్బచెవ్‌ను అర్థించినప్పుడు ఆయన కొక హామీ ఇచ్చారు.నాటోను ఒక్క అంగుళం కూడా విస్తరించబోమన్నదే ఆ హామీ సారాంశం. కానీ జరిగిందంతా అందుకు విరుద్ధం. సోవియెట్ పతనం నాటికి నాటో సభ్య దేశాలు 16 కాగా, రష్యా అభ్యంతరాలనూ బేఖాతరు చేస్తూ మరో 15 దేశాలను చేర్చుకున్నారు. ఇందులో పూర్వపు వార్సా కూటమి దేశాలున్నాయి. కనీసం తన ఇరుగు పొరుగు దేశాలకు సభ్యత్వం ఇవ్వొద్దన్న రష్యా ప్రతి పాదన సైతం బుట్టదాఖలా అయింది.పొరుగునున్న కెనడా, మెక్సికో దేశాలకు వార్సా కూటమి సభ్యత్వం ఇస్తే అమెరికా చూస్తూ ఊరుకుంటుందా? నాటో పుట్టుకకు దారితీసిన మూలకారణమే మాయమైనప్పుడు విశాల యూరప్ భద్రత కోసం ఒక నూతన వ్యవస్థ ఏర్పాటు చేయటానికి బదులు రష్యాను ఏకాకి చేయాలన్న వ్యూహం వెనకున్న విజ్ఞతేమిటో ఆ కూటమి నేతలు చెప్పగలరా? నిజానికి నాటో చిత్తశుద్ధితో విశాల యూరప్ భద్రతపై దృష్టి సారించివుంటే పుతిన్ ఉక్రెయిన్ దురాక్రమణకు సాహసించేవారు కాదు. యూరప్ ఖండంలో అణ్వాయుధాల బెడద పూర్తిగా సమసిపోయేది.అసలు ప్రపంచ శాంతి, సుస్థిరతలకు దోహదం కలగటం మాట అటుంచి నాటో వల్ల ప్రపంచానికి వచ్చిన సమస్యలే అధికం. ప్రపంచవ్యాప్తంగా ఇంతవరకూ 200 సైనిక ఘర్షణలు చోటు చేసుకోగా అందులో 20 వరకూ విస్తృతమైనవి. వెళ్లినచోటల్లా విధ్వంసమే తప్ప నాటో సాధించిందేమీ లేదు. ఇందుకు లిబియా, సిరియా, అఫ్గానిస్తాన్, సూడాన్, సోమాలియా వగైరాలను ఉదా హరించవచ్చు.స్థానిక ప్రభుత్వాలను కూలదోసేందుకు విచ్చలవిడిగా మిలిటెంట్ సంస్థలకు నాటో ఆయుధాలందించటం పర్యవసానంగా ఐసిస్ అనే భయంకర ఉగ్రవాద సంస్థ పురుడుపోసుకుంది. కనిపించని శత్రువుపై కత్తి ఝుళిపించటం కోసం నాటో సభ్యదేశాల్లో ప్రతి ఒక్కటీ తమ జీడీపీల్లో 2 శాతం నాటోకు అర్పిస్తున్నాయి. తన ఉనికి కోసం శత్రువును 'సృష్టించుకునే' ధోరణి నుంచి నాటో బయటపడనంతకాలం ఈ పరిస్థితి మారదు. ప్రపంచంలో శాశ్వత శాంతి కోసం ప్రయత్నించ టమా... నిరంతరం యుద్ధ భయంతో అణ్వాయుధాల నీడలో మనుగడ సాగించటమా అన్నది యూరప్ దేశాల ప్రజలే తేల్చుకోవాలి.

## సయ్యద్ గాలిబ్ షాహిద్ ఉరుసులో పాల్గొన్న

# కేశినేని నాని, ఆసిఫ్



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 7, (ఆంధ్రపత్రిక) :** విజయవాడ భవానిపురంలోగల సూఫీ మతగురువులు హజ్రత్‌సయ్యద్ గాలిబ్ షాహిద్ రహమతుల్లాలై గురువుల వారి 436 వ ఉరుసు మహోత్సవంలో విజయవాడ ఎంపీ కేశినేని నాని, వైసీపీ పశ్చిమ అభ్యర్థి షేక్ ఆసిఫ్ , విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేసి రాబోవు ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 175 కి 175 సీట్లు గెలవాలని, పార్లమెంట్ సభ్యులుగా కేశినేని నాని గెలవాలని పశ్చిమ అభ్యర్థిగా షేక్ ఆసిఫ్ గెలవాలని ప్రార్థనలు చేశారు. .అర్ధరాత్రి బాబావారి గంధ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఫకీర్ల తప్పెట్లు,వెలుగులలో ప్రత్యేకంగా విద్యుత్ దీపాల అలంకరించిన దర్గా ప్రాంగణంలో మహోత్సవంలో అగ్రభాగాన నిలిచాయి. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ గౌస్ మొహిద్దిన్ ,సీనియర్ నాయకులు జిఎంసి భాషా,స్థానిక కార్పొరేటర్లుఎండి ఇర్ఫాన్, పి.చైతన్య రెడ్డి,దర్గా ప్రెసిడెంట్ సయ్యద్ ముస్తాక్ అహ్మద్, కమిటీ పెద్దలు సత్తార్, రెహమాన్, అస్గర్, బద్రుద్దీన్, ఇషాక్, కాజా, మైనారిటీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సమన్వయకర్తలతో ప్రత్యేక సమావేశం



**సత్తెనపల్లి, ఏప్రిల్ 7, (ఆంధ్రపత్రిక) :** సత్తెనపల్లిలోలి పల్నాడు జిల్లా పరిధిలోని నియోజకవర్గల తెలుగు దేశం పార్టీ –జనసేన పార్టీ – బిజెపి సమన్వయకర్తలతో ప్రత్యేక సమావేశం పాల్గొన్న ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, వినుకొండ నియోజకవర్గ బీజేపీ ఇంఛార్జి యార్లగడ్డ లెనిన్, జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశీను రాయల్ తదితరులు పాల్గొన్నారు..

## హరివిల్లు ఫౌండేషన్ వారిచే

# దాహార్తులకు మజ్జిగ పంపిణీ



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 7, (ఆంధ్రపత్రిక) :** గత మూడు సంవత్సరాలుగా వివిధ సేవాకార్యక్రమాలు చేస్తున్న హరివిల్లు ఫౌండేషన్ ఈ వేసవి కాలంలో ప్రజలకు తమవంతుగా సేవచేయాలనే ఉద్దేశంతో ఏప్రిల్ నెల నుండి జులై నెల వరకు నగరంలోని వివిధ ప్రాంతాలలో ప్రతి ఆదివారం మజ్జిగ పంపిణీ సేవాకార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా మొదటి ఆదివారం అయిన ఈరోజు అజిత్‌సింగ్‌నగర్‌లోని పిఅండ్‌టి కాలనీ వద్ద మధ్యాహ్నం12గంటల నుంచి 3గంటలవరకూ వేసవి తాపంతో ఇబ్బంది పడుతున్న పాదచారులకు, వాహనచోదకులకు చల్లటి మజ్జిగను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సీనియర్ సభ్యులు ఎమ్. బాలసూర్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటివరకూ తమ ఫౌండేషన్ వైద్య రంగంలో, విద్యారంగంలో, అనాథాశ్రమాలలో, వృద్ధాశ్రమాలలో ఇంకా అనేక సామాజిక సేవాకార్యక్రమాలు గత మూడు సంవత్సరాలుగా చేస్తున్నామని వివరించారు. ఈ సంవత్సరం నుంచి ప్రతి వేసవికాలం నాలుగు నెలల పాటు వారానికి ఒకరోజు దాహార్తులకు మజ్జిగ పంపిణీ చేయాలని భావించి ఈరోజు ఈ సేవాకార్యక్రమాన్ని ప్రారంభించామని తెలియచేసారు. ఫౌండేషన్ అధ్యక్షులు శశికాంత్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ చేయసంకల్పించిన ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి తమ ఫౌండేషన్ సభ్యులేకాక ఈ సేవాకార్యక్రమం గురించి తెలుసుకుని స్వచ్ఛందంగా సహకరించడానికి దాతలు కూడా ముందుకురావడం హర్షణీయమన్నారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి డా.శరత్ కుమార్, కోశాధికారి ఎమ్. రవికుమార్,ఉపాధ్యక్షులు రఫీ, సహాయకార్యదర్శి యు. కనకారావు, సభ్యులు ఎమ్. వి. ఎస్. ఎన్. ప్రసాద్, అప్పలరాజు, కిరణ్మయి, కె. సీతారామారావు,ఉషాదీప్తి, పి గణేష్ కుమార్, పి. వాసంతి, సతీష్, పి. లక్ష్మణరావు తదితరులు పాల్గొని తమ సేవలను అందించారు.

## అవనిగడ్డు కోడూరు ప్రధాన రహదారి నిర్మాణం పనులు

ఎమ్మెల్యే సింహాద్రి..



**కోడూరు ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** కోడూరు ప్రధాన రహదారి నిర్మాణ పనులను పర్యవేక్షించిన:- ఎమ్మెల్యే సింహాద్రి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు, యువ నాయకులు సింహాద్రి వికాస-కోడూరు ప్రధాన రహదారి నిర్మాణ పరులు పనులను పర్యవేక్షించి, రహదారి నిర్మాణ పనులు చేసే యంత్రాల సామర్థ్యం గురించి సూపర్ వైజర్స్, కార్మికులను అడిగి తెలుసుకొని, రహదారి నిర్మాణ నాణ్యతలో ఏలాంటి లోపాలు ఉండకూడదని, సూచించిన, స్థానిక శాసన సభ్యులు శ్రీ సింహాద్రి రమేష్ కృష్ణా ఎన్టీఆర్ గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు , సింహాద్రి రమేష్ బాబు . తనయులు యువ నాయకులు సింహాద్రి వికాస్ ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులే ఆర్థిక

# వ్యవస్థకు పునాది

ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశంలో మంత్రి రజిని



**గుంటూరు ప్రతినిధి, ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** తనను ఆదరించి ముందుకు నడిపిస్తే.. అందరికీ అండగా ఉండి కష్టనష్టాల్లో తోడుగా ఉంటానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. గుంటూరు రింగ్ రోడ్డులోని ఐటీసీ హెూటల్‌లో ఆదివారం ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సమావేశానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి వెయ్యి మందికిపైగా ఆర్యవైశ్యులు హాజరయ్యారు. మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సమాజ చోదక శక్తులని, భారతదేశ ఆర్థిక వ్యవస్థకు పునాది రాళ్లు వంటి వారని తెలిపారు. నిజాయితీ, విశ్వసనీయతతో వ్యాపారం చేస్తూ, అవసరమైతే అప్పులు ఇచ్చి ఆదుకుంటూ, ఆ ప్రాంత ప్రజలకు ఆప్తుడిగా, వారి కుటుంబంలో ఒకడిగా ప్రతి ఆర్యవైశ్యుడు సమాజానికి అందించే సేవ ఎంతో గొప్పదని ప్రశంసించారు. స్వాతంత్ర్యోద్యమంలో మహాత్మా గాంధీ ముందుండి నడిపించి జాతిపితగా ఖ్యాతి గడిరచారని, మన రాష్ట్రంలో ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని.. అలాంటి మహనీయులు ఆర్యవైశ్యులకే కాదని, మన దేశం, రాష్ట్రానికే మణి రత్నాలు అని కొనియాడారు. నెల్లూరు జిల్లాకు శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా నామకరణం చేయడమే కాక, పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.

**పేద కుటుంబాలకు ఎంతో చేశాంః ఎంపీ అయోధ్య రామిరెడ్డి**

రాజ్యసభసభ్యుడు అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ నవరత్నాలు పథకాల ద్వారా పేద ఆర్యవైశ్యులందరూ జగనన్న ప్రభుత్వంలో లబ్ధి పొందుతున్నారన్నారు.

**రజినమ్మను, రోశయ్యను గెలిపించండిః ఎమ్మెల్యే మద్దాలిగిరి**

సమావేశంలో గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాల ద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని తెలిపారు.

ఈసారి విడదల రజినికి, ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్యకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

**జగన్ ను మించిన నాయకులు రాలేరుః గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారు రోశయ్య**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మించిన నాయకులు ఈ రాష్ట్రంలో ఎప్పటికీ రాలేరని పొన్నూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు పార్లమెంటు అభ్యర్థి కిలారు వెంకటరోశయ్య తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగరంలోని ఆర్యవైశ్య ప్రముఖులంతా పాల్గొన్నారు. ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## కొండప్రాంత ఇళ్లకు

# రిజిస్ట్రేషన్లు చేయిస్తాం

సిపిఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు ప్రచారం



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 7, (ఆంధ్రపత్రిక) :** తాను కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో కార్పొరేషన్ పరిధిలోని స్థలాలను క్రమబద్ధీకరించి రిజిస్ట్రేషన్ చేయించామని, తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కొండ ప్రాంతంలోని ప్రతి ఇంటికి పట్టా ఇప్పించి రిజిస్ట్రేషన్ చేయిస్తానని ఇండియా కూటమి బలపరిచిన సీపీఐ పశ్చిమ అభ్యర్థి జి.కోటేశ్వరరావు చెప్పారు. స్థానిక 51వ డివిజన్‌లోని కొత్తపేట వాగుసెంటర్ కొండ ప్రాంతంలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొండ ప్రాంతంలోని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం కోట్ల రూపాయలను కుమ్మరించే బడా బాబులను కాకుండా, నిత్యం ప్రజల మధ్య ఉంటూ ఏ సమస్య వచ్చినా పిలిస్తే పలికే కమ్యూనిస్టులను గెలిపించాలని జి.కోటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు తాడి పడియ్య, కొట్టు రమణారావు, పంచదార్ల దుర్గంబ, కార్యవర్గ సభ్యులు డివి. రమణ బాబు, సంగుల పెరయ్య, సింగరాజు సాంబశివరావు, దోనేపూడి సూరి బాబు, నాయకులు ఆకుల ఏసు, ఎస్. శ్రీనివాసరావు, పితా రాజు, దుర్గశి రమణమ్మ, చింతాడ పార్వతి, కె. వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. కాగా లెనిన్‌భవన్‌లో మీడియాతో సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, అభ్యర్థి జి.కోటేశ్వరరావు మాట్లాడుతు కమ్యూనిస్టులే నిజమైన ప్రజా సేవకులని అన్నారు. కమ్యూనిస్టులను, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.విజయవాడను అభివృద్ధిచేసింది కమ్యూనిస్టులేనని వారు వివరించారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన వేటపాలెంకు చెందిన 80 కుటుంబాలు



**చీరాల ఏప్రిల్ 7 ఆంధ్రపత్రిక :** వేటపాలెంకు చెందిన పొగడ దండ సుబ్బారావు నరసింహ ఆధ్వర్యంలో 80 కుటుంబాలు తెదేపా పార్టీలో చేరాయి. ఆదివారం వేటపాలెం గ్రామం పొగడదండ వెంకటేశ్వర్లు కుమా రులు పొగడదండ సుబ్బారావు, నరసింహ ఆధ్వర్యంలో 80 కుటుంబాలు ఆదివారం చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి తమ మద్దతును తెలియజేశారు . ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని కొండయ్య పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని వారిని కోరారు. ఈ సమావేశంలో యువ నాయకులు గౌరీ అమర్నాథ్ మహేంద్ర నాథ్, సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

## కరణం ప్రచారానికి

# పోటెత్తిన ప్రజానీకం



**చీరాల ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక) :** చీరాల మండలం గాంధీనగర్ పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో శాసన సభ్యులు కరణం బలరాం కృష్ణ మూర్తి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ బాబు ఆదివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.తొలుత ఎంజీహెచ్ కాలనీ రామాలయం లో పూజలు నిర్వహించి,కాలనీలోని కళ్యాణ మండపంలో ఎంజీహెచ్ కాలనీ వాసులతో చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ బాబు సమావేశం నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ వైకాపా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. మే 13 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా మరోసారి ఫ్యాన్ ప్రభంజనం ఖాయమన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో ప్రజల ఇబ్బందులను కళ్ళారా చూసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్న ముఖ్యమంత్రి అయ్యాక పేదల అభ్యున్నతి కోసం నవరత్నాల పథకాలు అమలుచేశారన్నారు. ప్రభుత్వ అందించిన సంక్షేమ పథకాల వల్ల పేదల జీవన ప్రమాణాలు మెరుపడ్డాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అందిస్తున్న పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్న ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలతో పాటు చెప్పని వాటిని కూడా అమలు చేశామన్నారు. కరోనా మహమ్మరి ప్రభావంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థి తులు బాగాలేకున్నా పేదల బాగుకోసం సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్మో హన్ రెడ్డి కి దక్కుతుందన్నారు.ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా కరణం వెంకటేష్ బాబుని, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్ ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశాది అద్దంకి రెడ్డి, చిన్నిలీలధర్,గునిమి చెంచురెడ్డి,ఆశాది రాజారెడ్డి,మంచాల నాగరాజు,మా కాని శ్రీనివాసరావు,పల్లప్రోలు సాయి,దిండు కోటిరెడ్డి,కోకి రాఘవరెడ్డి,పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర డైరెక్టర్లు,జిల్లా నాయకులు,చీరాల మరియు వేటపాలెం మండల నాయకులు, సర్పంచులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీపీలు, మునిసిపల్ చైర్మన్,వైస్ చైర్మన్లు,మునిసిపల్ కౌన్సిలర్లు,వార్డు ఇన్చార్జిలు,కోఆప్షన్ సభ్యులు,వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు,జగనన్న అభిమానులు, కరణం అభిమానులు, గ్రామ ప్రజలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పశ్చిమ రిటర్నింగ్ అధికారికి ఆకుల శ్రీనివాస్ ఫిర్యాదు



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 7, (ఆంధ్రపత్రిక) :** పశ్చిమ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి , తెలుగుదేశం పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ ఇరువురు కలిసి ఎలక్షన్ కమిషనర్ ఇచ్చిన ఆదేశాలను ధిక్కరించి గత రెండు రోజుల క్రితం భవానిపురం ఎన్నికల ప్రచారంలో మహిళలు హారతులు ఇచ్చిన సమయంలో డబ్బులు ఇచ్చిన ఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పశ్చిమ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాసకుమార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో వైఎస్ఆర్సిపి నాయకులు ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం, బిజెపి అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో మహిళలు హారతులు ఇచ్చిన సమయంలో డబ్బులు ఇచ్చారని,వారిపైచట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డబ్బు సంచులతో పశ్చిమ నియోజకవర్గాన్ని కొనుగోలు చేద్దామని రాజకీయాలు చేస్తున్న వారికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు .వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు అల్లం పూర్ణచంద్రరావు, పి. సుబ్బారెడ్డి, పొదిలి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్స్, పాతనేరస్థులు

# సత్ప్రవర్తనతో మెలగాలి

: జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్



**బాపట్ల ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటాం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రౌడీ షీటర్స్, పాతనేరస్థులకు కౌన్సిలింగ్ నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు.రౌడీ షీటర్స్, పాతనేరస్థులు సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏప్రిల్ 7న ఆదివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు వారి స్టేషన్ పరిధిలో నివాసము ఉంటున్న రౌడీ షీటర్లు, పాతనేరస్థులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.గతంలో చేసిన తప్పులను తెలుసుకొని, తిరిగి అటువంటి నేరాలు మరల పునరావృతం కాకుండా, సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారుల సూచనలు పెడచెవిన పెట్టి చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొన్న, ఎన్నికల నియమావళిని అతిక్రమించిన అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. జిల్లా పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం వుండే పాతనేరస్థులు, రౌడీ షీటర్స్ పై నిరంతర నిఘా ఉంచాలని ఎస్పీ గారు ఆదేశించారు. ఎస్పీ గారి ఆదేశాలతో జిల్లా పోలీస్ అధికారులు వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం వుంటున్న రౌడీ షీటర్లు, పాత నేరస్థులకు కౌన్సిలింగ్ నిర్వహించి, ప్రస్తుత జీవన విధానం, వారు చేస్తున్న వృత్తి, ఇతర ముఖ్యమైన సమాచారాన్ని తెలుసుకొని, రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అనుగుణంగా నడుచుకోవాలని, ఏటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకుండా, సత్ప్రవర్తనతో మెలగాలని, సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని సూచించారు.

## మైదాన ప్రాంత గిరిజనులకు
# రాజకీయ అవకాశం కల్పించాలి

**గిరిజన విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు కేతావత్తు పాండు నాయక్**



**గుంటూరు ప్రతినిధి, ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** రాజకీయ పార్టీలు మైదాన ప్రాంతాల్లో ఉన్న గిరిజనులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించడంలో విఫలమయ్యారని గిరిజన విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు కేతావత్తు పాండు నాయక్ అన్నారు. ఆదివారం అరండల్ పేట లోని ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గిరిజనులకు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తున్నప్పుడు మైదాన ప్రాంతంలో ఉన్న గిరిజనులకు ఎందుకు అవకాశం కల్పించడం లేకపోతున్నారు అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు కనీసం జనాభా ప్రతిపదికన చట్టసభల్లో గిరిజనులకు అవకాశం కల్పించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కంటి తుడుపు చర్యగా అవకాశాలు కల్పించి రాజకీయంగా గిరిజనులను అణగతొక్కుతున్నారని ఆయన అన్నారు అదేవిధంగా గిరిజన గ్రామీణ ప్రాంతాలను పంచాయతీలుగా గుర్తించారు కానీ రెవెన్యూ పరంగా గుర్తించకపోవడం వలన అభివృద్ధి అనేది జరగడం లేదన్నారు ఈ విషయాలపై పలు రాజకీయ పార్టీల నేతలు ఆలోచించి ఎస్సీలను ఎలాగైతే జిల్లా యూనిట్ గా తీసుకొని రాజకీయ ప్రాధాన్యత కల్పించారో అదే విధంగా ఎస్టీలను కూడా జిల్లా యూనిట్గా తీసుకొని రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్.

## ఘనంగా కొండపల్లి హజ్రత్ సయ్యద్ గాలిబ్ షహీద్ బాబా దర్గా
# 436 ఉరుసు మహోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరైన సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా**



**మైలవరం, (ఇబ్రహీంపట్నం), ఏప్రిల్ 7: (ఆంధ్రపత్రిక) :** కొండపల్లి ఖిల్లా వద్ద గల ప్రాచీన పుణ్యక్షేత్రం హజ్రత్ సయ్యద్ గాలిబ్ షహీద్ బాబా దర్గా 436వ ఉరుసు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూఫీ మాత గురువులు అల్తాఫ్ బాబా పాల్గొన్నారు. కొండపల్లి పురవీధుల గూండా ఊరేగింపుగా సాగిన గంధం మహోత్సవం, ఆదివారం తెల్లవారుజామున కొండపై దర్గా వద్దకు చేరుకుంది. బాబా వారికి ప్రత్యేక చాదర్ మరియు గంధం మహోత్సవం సమర్పించిన అనంతరం మానవాళి శ్రేయస్సు కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అల్తాఫ్ బాబా ముజావర్ల ఆధ్వర్యంలో భక్తుల కొరకు ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా ముజావర్లు సయ్యద్ కమాలుద్దిన్న కిర్మనీ సోదరులు సభ్యులు, ముతవల్లి సయ్యద్ అస్లాం, ఖలీల్, ఖాజా, సయ్యద్ నజీరుద్దీన్ బాబా పాల్గొన్నారు.

# తాము వైకాపాకే మద్దత్తు

**- ప్రకటించిన చీరాల ఎంజీహెచ్ కాలనీవాసులు**



**చీరాల ఏప్రిల్ 6 (ఆంధ్రపత్రిక) :** తమ మద్దతు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ బాబుకే అని చీరాల ఎంజీహెచ్ కాలనీ వాసులు అన్నారు. ఆదివారం చీ రాల మండలం గాంధీనగర్ పంచాయితీ ఎం. జీ హెచ్ కా లనీ మహాత్మా గాంధీ కో ఆపరేటివ్ కళ్యాణ మండపం వద్ద కాలనీ వాసులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశ ము కార్యక్రమానికి చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి వై సీ పీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సోదరులు మాట్లాడుతూ 2019 లో శాసన సభ్యులుగా కరణం బలరామ కృష్ణ మూర్తి ని అత్యంత మెజారిటీతో ఎలాగైతే గెలిపించుకునామో అలాగే రేపు జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో కరణం వెంకటేష్ ని కూడా అంతకు మించిన మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి బాలకృష్ణ,చిన్ని లీలాధర్, రవి షాపింగ్ మాల్ అధినేత తిరువీధుల రవి,శ్రీరామ్ వేణుగోపాల్,అచ్చుతా శ్రీనివాసరావు,చెక్క చెన్నకేశవులు, చారగొల్ల గురు ప్రసాద్, ఊటుకూరు కృష్ణమోహన్, యిరవలపాటి మురళి,చాదెళ్ల చంద్రమౌళి,అచ్యుత గిరి, కోటా శ్రీమన్నారాయణ,గుంటూరు మాధవరావు,గుర్రం రాఘవ,నూనె సుబ్బారావు,నేరెళ్ల చంద్ర,కాకరపర్తి సుబ్బారావు,హీరో హెూండా సుబ్బారావు, కాలనీ యూత్ టంగుటూరి సత్యనారాయణ, అచ్యుత కృష్ణ ప్రసాద్, చెక్క అన్నపూర్ణ,శ్రీరామ్ సురేష్,శ్రీరామ్ రత్నాకర్,నేరెళ్ల రాముడు, శ్రీరామ్ సుశీల్ కుమార్, నివ మా అరుణ్,మోజేటి రవి, బాంబే సురేష్,మేదూరి శివ,మోజేటి సూర్య, ఊటుకూరి ప్రవీణ్,శ్రీరామ్ సుధీ ర్, మేజేటి ఫణి,సాయి,మనోజ్, శరణ్, మన్యం, రుతిక్, రవి శ్రవణ్, యోగి, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టిడిపిలోకి చేరిన
## పిట్టల వారి మండలం కొత్తపాలెం చెందిన కార్యకర్తలు



**బాపట్ల ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** పిట్టలవాని మండలం, కొత్తపా లెంలో నాగేశ్వరరెడ్డి, సాంబిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు నాని ఆధ్వర్యంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన 27 మంది వైసీపి నుండి టీడీపిలోకి చేరారు వారందరినీ బాపట్ల నియోజకవర్గ టీడీపి, బీజేపీ జనసేన, కూటమి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ గారు పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా పని చేసేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అవినీతి రహితమైన పాలన ప్రజలకు అందిస్తానన్నారు.

**పార్టీలో చేరిన వారి పేర్లు**

కోనేటి రత్నం, కోనేటి బుల్లియ్య,కోనేటి సత్యం, గున్నం కోటయ్య, కోనేటి రాము, కుంచాల గంగారెడ్డి, అక్కల వెంకట రెడ్డి, విష్ణు మూర్తి రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, రామచంద్రా రెడ్డి, పోతురాజు రెడ్డి, దోమ నాగరాజు రెడ్డి, డేగల సూర్యనారాయణ రెడ్డి, ఎలమందారెడ్డి, శ్రీనివాసరెడ్డి, చిన బాజీరెడ్డి, హేమంత్, నరసింహా రెడ్డి, చైతన్య రెడ్డి, పూర్ణ చంద్రారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కోటిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, డీ శ్రీనివాసరెడ్డి, కె. రాఘవరెడ్డి, హేమంత్ రెడ్డి, మణికంఠేశ్వర రెడ్డి, దోమ నాగేశ్వర రెడ్డి తదితరులు. ..

## నేడు సెయింట్ ఆన్స్‌లో టి.వి.యస్ సుందరం ఫాస్టనర్స్ లిమిటెడ్ క్యాంపస్ సెలక్షన్స్

**వేటపాలెం, ఏప్రిల్ 8, (ఆంధ్రపత్రిక):** సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాలలో సోమవారం 'టి.వి.యస్ సుందరం ఫాస్టర్స్ లిమిటెడ్ ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.'టి.వి.యన్ సుందరం ఫాస్టర్స్ లిమిటెడ్, శ్రీసిటి వారు క్యాంపస్ సెలక్షన్స్ కళాశాలలో బి.టెక్ మరియు పాలిటెక్నిక్ కోర్సు లలో ఇ.ఇ.ఇ., ఇ.సి.ఇ, మెకానిక్ బ్రాంచిలలో 2024 విద్యా సంవత్సరంలో పూర్తి చేయబోయే విద్యార్థులకు, 2021,2022, 2023 లలో పూర్తి చేసిన కళాశాల విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ సోమవారం ఉదయం గం.9.00లకు సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి కళాశాలలోని రిక్రూట్మెంట్ ఫెసిలిటి నందు జరుగునని కళాశాల ప్రిన్సిపాల్ డా? కె. జగదీష్ బాబు తెలియజేశారు. ఈ క్యాంపస్ సెలక్షన్స్ కు అర్హత కలిగిన విద్యార్థులు పాల్గొనాలని కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ యన్. పూర్ణచంద్రరావు తెలిపారు.

# గ్రామాల రూపురేఖలు మార్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన

**కర్లపాలెం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహిస్తున్న శాసనసభ్యులు కోన రఘుపతి**
**పార్టీలకతీతంగా మద్దతు ప్రకటిస్తున్న మహిళలు**



**బాపట్ల ఏప్రిల్ 07 (ఆంధ్రపత్రిక) :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో గ్రామాల రూపురేఖలు మారిపోయాయని బాపట్ల శాసనసభ్యులు మాజీ డిప్యూటీ స్పీకర్ వైసీపీ అభ్యర్థి కోన రఘుపతి తెలియజేశారు. ఆదివారం కర్లపాలెం మండల పరిధిలోని బొలాయపాలెం, నాగరాజుపాలెం, దుండివారి పాలెం, యాజలి పంచాయతీల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన బాపట్ల ఎన్నికల పరిశీలకురాలు నల్లమోతు రుతురాణి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పరిపాలన సౌలభ్యం కోసం సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు,ఆరోగ్య కేంద్రాలు నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బాగు చేశారని ఆమె గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాలకు సచివాలయాల ద్వారా పరిపాలన గుమ్మం ముందుకే చేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఇంకా ఆయా గ్రామాల పరిధిలో రాబోయే ఐదేళ్లలో ఎంతో అభివృద్ధి జరగబోతుందని కోన రఘుపతి వివరించారు. బోలాయపాలెం నాగరాజు పాలెం రహదారిని విస్తరిస్తున్నామన్నారు. నాగరాజు పాలెం లో తాగునీటి సమస్య కోసం నూతన మంచినీటి చెరువును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమస్యలను రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో పరిష్కరిస్తామని ఆయన తెలియజేశారు. దుండి వారి పాలెం నుంచి జాతీయ రహదారి అనుసంధానంగా రెండు లైన్ల రోడ్డును ఏర్పాటు చేస్తున్నామన్నారు. వచ్చే నెలలో జరగబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను ఎంపీగా నందిగం సురేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నెల 19వ తేదీన ఎమ్మెల్యేగా తాను నామినేషన్ దాఖలు చేయబోతున్నానని ఈ కార్యక్రమానికి అందర్నీ పేరుపేరునా ఆహ్వానిస్తున్నానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏడుకొండలు, ఉపాధ్యక్షుడు సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరెడ్డి, సర్పంచులు భావన్నారాయణ మునిరెడ్డి భాను ప్రసాద్ మల్లెల ఆదాం ఏడుకొండలు నక్కా లలిత కుమారి అక్కల శ్రీనివాస్ రెడ్డి,నాని, అయ్యప్ప రెడ్డి, వైస్ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి,ఎంపీటీసీలు ఆసిఫ్ లక్ష్మణ్, అక్కల వాణి అమీర్, యూత్ కన్వీనర్ సాగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆమోస్ ఉప సర్పంచ్ చిరంజీవి గవిని ఏడుకొండలు, వైసీపీ నాయకులు హరిబాబు రెడ్డి ప్రసాద్ రెడ్డి పేరాల వెంకట సురేష్ సొసైటీ డైరెక్టర్ శ్యాంబాబు యాకోబు, మాజీ జడ్పిటిసి శివారెడ్డి మాజీ ఎంపీటీసీ శివారెడ్డి లక్ష్మారెడ్డి దాసరి బాబురావు బెనర్జి కంకిపాటి నాగరాజు గొర్ల సుబ్బారావు ఇస్సాకు,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ విజయమే
# లక్ష్యంగా పనిచేయాలి

**పశ్చిమ నియోజకవర్గం కార్యకర్తలతో డాక్టర్ పెమ్మసాని**




**గుంటూరు : ఏప్రిల్ 07 (ఆంధ్రపత్రిక) :** విజయమే లక్ష్యంగా 26 డివిజన్లలోనూ టిడిపి కార్యకర్తలు, నాయకులు కలిసి పనిచేయాలి. పనిచేయకుండా ఫలితం ఎవరికీ దక్కదు. కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యత మాది.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. గుంటూరులోని స్థానిక టిడిపి పార్లమెంటరీ కార్యాలయంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్యకర్తల, నాయకుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ ఎన్నికల తర్వాత ఏయే డివిజన్లలో ఏ కార్యకర్త, ఏ స్థాయిలో కష్టపడ్డారు అన్నది తాను స్వయంగా తెలుసుకుంటానని, పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా తనకు, ఎమ్మెల్యేగా పిడుగురాళ్ల మాధవికి మెజారిటీ వచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రచార కార్యక్రమాల్లో, అధికారులతో, ఇతరత్రా సమస్యలు ఏమున్నా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అలాగే స్థానికంగా డివిజన్లో ఏ చిన్నపాటి సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పెమ్మసాని వివరించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం టిడిపి అసెంబ్లీ అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి, పశ్చిమ నియోజకవర్గం నాయకులు కోవెలమూడి రవీంద్రబాబు , కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, వేములపల్లి శ్రీరాం ప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కర్లపాలెం మండలం ఎం వి రాజు పాలెంలో పెద్దఎత్తున
## యువత తెలుగుదేశంలో చేరిక తెలుగుదేశం



**బాపట్ల ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** కర్లపాలెం మండలం, ఎంవీ రాజు పాలెంలో షేక్ భాషా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత తెలుగు దేశం పార్టీలో చేరారు. వారిని టీడీపి, జనసేన,బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ గారు తెలుగు దేశం పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు, ఈ సందర్భంగా నరేంద్ర వర్మ గారు మాట్లాడుతూ పార్టీకోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని మన చంద్రబాబు గారి సారధ్యంలోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.

పార్టీలో చేరిన వారి పేర్లు

అంకుషా, భాషా, సుబానీ,సిలార్, మొహిద్దీన్, జబీర్, భాషా, రసూలా, ఖాజావాలీ, రసూలా, సలీం( మేస్త్రి), గౌసి, జిలానీ, మూసా, ఖాజా, నారాయణ, బంసి (సంతోష్) మస్తాన్, బాజీ, షేక్ కరీమ్, షేక్ సలీమ్, సుబానీ షేక్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక చలనాలను పసిగట్టే
# "కాయితాల రుజువు" కథల సంపుటి

**అరుణతార వర్కింగ్ ఎడిటర్ పి వరలక్ష్మి**




**గుంటూరు : ఏప్రిల్ 07 (ఆంధ్రపత్రిక) :** ప్రస్తుత వ్యవస్థల పాలక వర్గాల నిర్బంధాలను లెక్క చేయక తాను నమ్మిన సిద్ధాంతాల కోసం రచనలు చేస్తున్న నల్లూరి రుక్మిణి ప్రస్ఫుటిస్తున్నాయని అరుణతార పత్రిక వర్కింగ్ ప్రెసిడెంట్ పి వరలక్ష్మి పేర్కొన్నారు. ప్రముఖ రచయిత్రి నల్లూరి రుక్మిణి రచించిన " కాయితాల రుజువు" కథా సంపుటి ఆవిష్కరణ, పరిచయ సభ స్థానిక బ్రాడీపేట యు టి ఎఫ్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న వరలక్ష్మి మాట్లాడుతూ విప్లవ రచయితలను, మేధావులను, తీవ్ర నిర్బంధాలకు గురి చేస్తున్న నేపథ్యంలో ఏ మాత్రం వెరవకుండా స్పష్టంగా తాను చెప్పదలుచుకున్న విషయాలకు దర్పణం ఈ కథల పరిచయం పుస్తకం అన్నారు. వర్తమాన సామాజిక సమాజంలో ఫైనాన్స్ పెట్టుబడి చేస్తున్న విధ్వంసాన్ని, సంక్షోభాన్ని, కుటుంబ జీవితాల్లోని మనుషుల వ్యక్తిత్వాలను, వెతలను కథల సంపుటి కళ్ళకు కట్టుతున్నదని తెలిపారు. ఎం టి ఎస్ ఉపాధ్యాయుడు మోదుగుల రవికృష్ణ మాట్లాడుతూ సమకాలిన సమస్యలకు శ్వేత పత్రం లాంటిది కాయితాల రుజువు పుస్తకం అన్నారు. సభకు అధ్యక్షత వహించిన అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "ధీ ధీ రణ', 'మరణానంతర జీవితం', కంపెనీ తిరణాల'వంటి కథలు ద్వారా రచయిత్రి రుక్మిణి వ్రాసిన "కాయితాల రుజువు" కథల సంపుటి ఆలోచనలను రేకెత్తిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో కేంద్ర సాయి అకాడమీ అవార్డు గ్రహీత పాపినేని శివశంకర్, విరసం సి ఎస్ ఆర్ ప్రసాద్, కాపు శ్రీనివాసరావు, ప్రొఫెసర్ వేణుగోపాలరావు, పలువురు రచయితలు, సాహిత్య అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే శివారు గ్రామాల
# అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**టిడిపి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గళ్ళా మాధవి**
**గళ్ళా మాధవికి బ్రహ్మరథం పట్టిన శ్రీ లక్ష్మి నగర్ ప్రజలు**



**గుంటూరు : ఏప్రిల్ 07 (ఆంధ్రపత్రిక) :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి గళ్ళ మాధవికి శ్రీ లక్ష్మి నగర్ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆదివారం 25వ డివిజన్ లో జోన్ 5 టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు, రాష్ట ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ తో కలిసి గళ్ళ మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత ప్రచార రథం పై నుండి ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు సాగి, 25వ డివిజన్ టీడీపీ కార్యాలయంను నేతలు ప్రారంభించారు. ఈ సందర్భముగా ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనేక మంది తమ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడి ఉందని, పాలకులు తమ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన కనీస సదుపాయలయిన రోడ్లు, డ్రైనేజి వ్యవస్థను అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్యం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు, అధికార పార్టీ నాయకుల మాటలు కోటలు దాటుతున్నాయి తప్ప, అభివృద్ధి అనేది భూతద్దం వేసి వెతికిన కూడా కనిపించటం లేదు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే శివారు కాలనీలను అభివృద్ధి చేసుకుంటూ వస్తామని, గుంటూరు పశ్చిమను అభివృద్ధిలో టాప్ ప్లేస్ లో ఉంచుతానని మాధవి పేర్కొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని చూసి అధికార పార్టీ నాయకులకు దిమ్మ తిరిగిపోతుందని, రాబోయే ఎన్నికల సునామీలో వైకాపా కొట్టుకొని పోవటం ఖాయమన్నారు. దౌర్జన్యపూరితమైన రాక్షస పాలనకు అంతం పలికి రానున్న రోజులు అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే టిడిపి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గాలం వెంకటేశ్వర్లు, చెంబేటి మణికుమారి, కసుకుర్తి హనుమంతరావు, సింహాద్రి కనకాచారి, కదిరి సంజీవరావు, చెంబేటి బాబు, జీవన్, ముత్తినేని రాజేష్, రావిపాటి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఆదివారం ఉదయం గుంటూరు ఎన్ టి ఆర్ స్టేడియం, అన్నమయ్య వాకింగ్ ట్రాక్ లో మార్నింగ్ వాకర్స్ తో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి గళ్ళా మాధవి పాల్గొన్నారు. అందరితో మమేకం అవుతూ వారి సమస్యలను, వాకర్స్ కు కావలసిన వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మానం పద్మశ్రీ , పోపూరి నరేంద్ర,లాల్ వజీర్, దామంచర్ల శ్రీనివాస్, ఉప్పుటూరి పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరస చేరికలతో
# ఫుల్ జోష్ మీద పెడన వైసిపి



**బంటుమిల్లి07 ఏప్రిల్ (ఆంధ్రపత్రిక) :** జగనన్నతోనే రాష్ట్రానికి మేలు బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం సాకారం పేదలంతా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ వెంటేఅని బడుగు, బలహీనవర్గాలు నమ్ముతున్నది జగనన్న ను మాత్రమే అని స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీలోకి చేరికలు శనివారం రాత్రి బంటుమిల్లి నుంచి టీడీపీ, జనసేన పార్టీ కార్యకర్తలు సుమారు 200 మంది రాము సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. బంటుమిల్లి టిడిపికి అత్యంత కీలకమైన వ్యక్తి కాళీ వరప్రసాద్ తో పాటు 50మంది టీడీపీ యువ నాయకులు పెడన నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము నాయకత్వానికి ఆకర్షితులై రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తో మరియు పెడన నియోజకవర్గ అభివృద్ధి రాము తోనే సాధ్యమని నమ్ముతూ రాము సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. అదే సందర్భంలో కృత్తివెన్ను మండలం చిన్నపాండ్రక గ్రామం నుంచి టిడిపి మరియు జనసేన పార్టీ నుంచి కార్యకర్తలు సుమారుగా 150 మంది రాము సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పెడన నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము వారందరికీ పార్టీ కండవాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి,పార్టీని బలోపేతం చేసేందుకు మీరందరూ శాయశక్తులా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీడీపీ విజయం కోసం
# ప్రతి ఒక్కరు పని చెయ్యాలి



**నూజివీడు ఏప్రిల్ 7, (ఆంధ్రపత్రిక) :** ముసునూరు మండలం కాట్రేనిపాడు గ్రామంలో మన నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి గౌరవనీయులు కొలుసు పార్థసారధి తనయుడు నితిన్ కృష్ణ ఆదివారం ముసునూరు మండల తెలుగు యువతతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ పట్ల విధేయతతో పనిచేసి, మన మిత్రపక్షాల అభ్యర్థి కొలుసు పార్థసారధి గారి గెలుపుకు కృషి చేయాలని యువతతో కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులతో
# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన 07 ఏప్రిల్ (ఆంధ్రపత్రిక) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం గూడూరు గ్రామంలో పెద్దమసీదు నందు ముస్లిం సోదరులతో సమావేశమై తదనంతరం వారి ఇస్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న పెడన నియోజకవర్గ జనసేన – బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ మరియు నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆప్యాయతల నడుమ
# కాగిత శిరీష ఎన్నికల ప్రచారం



**పెడన 07 ఏప్రిల్ (ఆంధ్రపత్రిక) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం శారదాయపేట గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికీ వెళ్లి తెలియజేస్తున్న పెడన నియోజకవర్గం జనసేన – బిజెపి బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ సతీమణి కాగిత శిరీషవీధి వీధినా మహిళా సోదరీమణులు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ, పూలమాలలు వేస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్న ప్రజలు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో తెలుగుదేశం – జనసేన – బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# డలరాం మాతృమూర్తి సరోజినమ్మ మృతి



**నూజివీడు ఏప్రిల్ 7, (ఆంధ్రపత్రిక) :** ముసునూరు మండల పార్టీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవినేని డాలారామ్ మాతృమూర్తి దేవినేని సరోజినమ్మ ఆదివారం ఉదయం మరణించారు. ఈ విషయం తెలిసిన నూజివీడు నియోజకవర్గ మిత్ర పక్షాల అభ్యర్థి గౌరవనీయులు కొలుసు పార్థసారథి భౌతిక కాయానికి పూల మాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళితులను మోసం చేసిన జగన్ మోహన్ రెడ్డి..
### రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోపి నాగబాబు



**పెడన 07 ఏప్రిల్ (ఆంధ్రపత్రిక) :** తెలుగుదేశం ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీల సంక్షేమానికి 27 సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది ఆ సంక్షేమ ఫలాలను మన ఎస్సీ సోదరులు లబ్ధి పొందడం జరిగింది కానీ ఇప్పుడు ఉన్న జగన్ ప్రభుత్వం ఆ 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి ఎస్సీను ద్రోహం చేయడం జరిగిందని పెడన నియోజకవర్గ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోపి నాగబాబు విమర్శించారు. ఈ ముఖ్యమంత్రి దళిత వ్యతిరేకి. దళితుల కోసం మేం తీసుకువచ్చిన 27 పథకాలను రద్దు చేశాడు. సబ్ ప్లాన్ ను పూర్తిగా నిర్వీర్యం చేశాడు. దళితుల కోసం ఖర్చు చేయాల్సిన రూ.28 వేల కోట్లను ఎక్కడికక్కడ దారి మళ్లించాడు. ఇతని అహంకారం ఎక్కడివరకు వెళ్లిందంటే... అంబేద్కర్ విదేశీ విద్య పథకం పేరును మార్చివేసి జగన్ విదేశీ విద్య అని పెట్టుకున్నాడు. దళిత ద్రోహి ఈ జగన్ మోహన్ రెడ్డి. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం ఉదంతం కూడా మీకు తెలుసు. చంపిన ఎమ్మెల్సీకి ఊరేగింపులు నిర్వహిస్తారు. దళితుడ్ని చంపి డోర్ డెలివరీ పంపించాడు. దీనిపై ఇంతవరకు చర్యలు లేవు. . దళితులను ఇంత నిర్వీర్యం చేసి, దళితులను పథకం ప్రకారం నాశనం చేసిన వ్యక్తి... ఇవాళ అంబేద్కర్ విగ్రహం పెట్టి దళితులను ఉద్ధరిస్తాను, సామాజిక న్యాయం చేస్తాను అంటే ఎవరైనా నమ్ముతారా?" అంటూ గోపి నాగబాబు విమర్శనాస్త్రాలు సంధించారు. పెడన నియోజవర్గం ఎస్సిసెల్ నాయకులు కార్యదర్శిలు బంటుమిల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు.

## పీసపాడులో రెండు ఇల్లు
# అగ్నికి ఆహుతి





**పెదకూరపాడు ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** క్రోసూరు మండలం పీసపాడు గ్రామంలో ఎస్టీ కాలనీకి చెందిన లక్ష్మీనారాయణ, శివయ్య ఇల్లు పూర్తిగా కాలిపోయినది, ఈ అగ్ని ప్రమాదంలో ఆస్తి నష్టం డబ్బులు, వస్తువులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయిపోయినాయి. ఈ ప్రమాద విషయం తెలుసుకున్న పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఆర్థిక సహాయం అందించారు.

## గతంలో ఇచ్చిన హామీలపై
# ఆర్కేని నిలదీయండి!

### మంగళగిరి సొంతమనుకుని
### సేవచేస్తున్నా ఆశీర్వదించండి
### మంగళగిరి నియోజకవర్గ రచ్చబండ సభల్లో నారా లోకేష్, డా. పెమ్మసాని



**గుంటూరు, ఏప్రిల్ 07 (ఆంధ్రపత్రిక) :** కరకట్ట కమలాసన్‌గా పేరొందిన మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి నిధులు ఇవ్వలేదని, ఇళ్లపట్టాలు ఇవ్వలేదని ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నానని రెండునెలల క్రితం చెప్పాడు. మళ్లీ ఇప్పుడు వచ్చి నాటకాలు ఆడుతున్నారు. మీ వద్దకు వచ్చినపుడు గతంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రజలంతా ఆర్కేని నిలదీయాలని యువనేత నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం రేవేంద్రపాడు, నూతక్కి, కుంచనపల్లిలో జరిగిన రచ్చబండ సభలకు యువనేత హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓడిపోయిన రోజునుంచే మంగళగిరి నా సొంతమనుకుని సేవలందిస్తున్నా. అయిదేళ్లుగా సొంతనిధులతో 29సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాను. 4ట్యాంకర్లు పెట్టి తాగునీరు అందించాను, వర్షంపడి రోడ్లుపాడైతే సొంతడబ్బుతో గ్రావెల్ వేశాను. అధికారంలో లేకపోయినా యుద్ధ ప్రాతిపదికన సమస్యలు పరిష్కరించాను. మంగళగిరి నియోజకవర్గ ప్రజలు గుండెలమీద చేయివేసుకుని ఆలోచించండి. 25ఏళ్లుగా ఇక్కడ శాసన సభ్యులుగా ఎన్నికైన వారు నేను చేసిన పనుల్లో పదోవంతు అయినా చేశారా? గత ప్రభుత్వ హయాంలో రేవేంద్రపాడు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయిస్తే, వైసిపి అధికారంలోకి వచ్చాక నిలిపివేశారు. అయిదేళ్లుగా కనీసం మరమ్మతులు కూడా చేయలేదు. ఈ బ్రిడ్జి శిథిలావస్థకు చేరడం వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా ఇబ్బందిగా ఉంది. 2నెలల్లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక రేవేంద్రపాడు బ్రిడ్జి నిర్మిస్తా. జగన్ అధికారంలోకి రాష్ట్రానికి గుంతల రోడ్ల పథకాన్ని ప్రవేశపెట్టారు. గత ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే ఆర్కే ఏం చెప్పారు? ఇళ్లు లేని వారందరికీ ఇళ్లపట్టాలు ఇప్పిస్తానని చెప్పి ఒక్కరికైనా పట్టా ఇచ్చారా? నియోజకవర్గంలో డ్రైనేజి సమస్య తీవ్రంగా ఉంది. అధికారంలోకి వచ్చాక అండర్ గ్రౌండ్ డ్రైనేజి చేపడతాం. పక్కనే కృష్ణానది ఉన్నా ఇక్కడి ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడటం విచారకరం. కృష్ణానది నుంచి పైప్ లైన్ వేసి ఇంటింటికీ కుళాయి అందించే బాధ్యత నాది. జగన్ అధికారంలోకి వచ్చాక కరెంటు ఛార్జీలు, ఆర్టీసి ఛార్జీలు, ఇంటిపన్ను, చెత్తపన్ను అంటూ రకరకాలపై ప్రజలపై భారాలు మోపారు. యువగళం పేరుతో కుప్పం నుంచి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకున్నాను. వాటన్నింటినీ పరిశీలించాక చంద్రబాబు, పవనన్న సూపర్-6 హామీలను ప్రకటించారు. లక్షలు ఖర్చుపెట్టి చదివించిన బిడ్డలకు ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతున్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే మా ప్రథమ ప్రాధాన్యత, పరిశ్రమలు రప్పించి అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలిస్తాం. సంక్షేమం, అభివృద్ధి సైకిల్ కు రెండు చక్రాలు. పనిచేయడానికి మంగళగిరి నియోజకవర్గానికి వచ్చా. దేశంలోనే మంగళగిరిని అభివృద్ధికి చిరునామాగా మారుస్తా. మీ ఇంటిబిడ్డలా భావించి రాబోయే ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించండి, అత్యధిక మెజారిటీతో గెలిపించి సేవచేసే అవకాశం కల్పించాలని లోకేష్ కోరారు. 2019లో జగన్ ను చూసి వైయస్సార్ కొడుకు, ఓదార్పు యాత్ర చేస్తున్నాడు అని నమ్మి ప్రజలు 151 సీట్లతో గెలిపించారు. గెలిచిన తర్వాత 30 ఏళ్ల ప్రజాభిమానం సంపాదించాల్సిన జగన్ ప్రజలను వేధిస్తున్నారు. బుద్ధి, జ్ఞానం ఉన్న ఏ నాయకుడు కూడా ప్రజల కష్టం, చెమటతో నిర్మించిన ప్రజా వేదికను కూల్చడానికి ఇష్టపడరు. ప్రజల కోసం తన జీవితాన్ని ధార పోసిన చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయించిన జగన్ తన వికృత పాలనను మరోసారి చూపించారు. చంద్రబాబు హయాంలో పనిచేసిన అయోధ్య రామిరెడ్డికి బాబు అప్పట్లో పలు బాధ్యతలు అప్పగించారు. వేస్ట్ మేనేజ్మెంట్, ఐ.టి అభివృద్ధి బాధ్యతలు అప్పగిస్తే అందులో అవినీతి చేసిన అయోధ్య రామి రెడ్డి ఇవాళ మంగళగిరిలో అరాచక రాజ్యమేలుతున్నారు. అయోధ్యరామిరెడ్డిని, ఆర్కెను ఒకటే అడుగుతున్నాను. ఈ ఐదేళ్లలో నియోజకవర్గంలో ఒక తట్ట మట్టి అయినా ఎత్తారా? కనీసం ఒక రోడ్డుకు ప్యాచ్ వర్క్ అయినా పూర్తి చేశారా? పార్లమెంటు పరిధిలో ఒక కాపు సోదరుడిని బెదిరించి, రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తానని హెచ్చరించి మరీ వైసీపీ బరిలోకి దింపుతుంది. తనకు ఇష్టం లేదు మహాప్రభో అని ఆ వ్యక్తి మొత్తుకున్నా, ఈ జగన్ బలవంతంగా పోటీ చేయిస్తున్నారు.

**లోకేష్ దృష్టికి రేవేంద్రపాడు, నూతక్కి గ్రామస్తుల సమస్యలు**

దుగ్గిరాల మండలం రేవేంద్రపాడులో నిర్వహించిన రచ్చబండ సభలో గ్రామస్తులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజి, తాగునీటి సౌకర్యం కల్పించాలి. ఇళ్లులేని వారికి ఇంటిపట్టాలు ఇప్పించాలి. ఆరోగ్యశ్రీ పథకం కింద ఆసుపత్రుల్లో వైద్యం అందించడం లేదు. కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందనే సాకుతో పెన్షన్ ను నిలిపివేస్తున్నారు. రోడ్డువిస్తరణలో మసీదు పోయేలా ఉంది. ముస్లింలకు మసీదు, కమ్యూనిటీ హాలు, ఖబరస్థాన్ ఏర్పాటుచేయాలి. 80లక్షలు మంజూరయ్యాయని చెప్పిన ఎమ్మెల్యే ఆర్కే 80రూపాయలు కూడా ఇవ్వలేదు. దళితులకు శ్మశానవాటిక లేదు. రేవేంద్రపాడు పొలిమేరల్లో పొలాలకు వెళ్లే పుంతరోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. నూతక్కి ప్రజలు తమ సమస్యలు చెబుతూ మురుగునీరు పంటకాల్వల్లోకి వస్తుంది, డ్రైన్ల నిర్మాణం చేపట్టాలి. లంకభూములకు పట్టాలిచ్చి, వరదల బారినుంచి కాపాడాలి. ఇంటర్ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలి. ఇసుక కొరత వల్ల పనుల్లేక ఇబ్బందులు పడుతున్నాం. కుంటిసాకులతో పెన్షన్లలో కోతలు విధిస్తున్నారని చెప్పారు. లోకేష్ స్పందిస్తూ ఇళ్లు లేనివారికి ఇళ్లపట్టాలతోపాటు ఇళ్లు నిర్మించి ఇస్తాం. సిసిరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, తాగునీటి సౌకర్యం కల్పిస్తాం. పంటకాల్వలకు లాకులు ఏర్పాటు చేస్తాం. శ్మశానవాటికల సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉంది. భూసేకరణ చేసి జనాభా దామాషా ప్రాతిపదికన శ్మశానాలకు స్థలాలను కేటాయిస్తాం. అధికారంలోకి వచ్చాక ముస్లింలకు మసీదు, కమ్యూనిటీ హాలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. మైనారిటీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించి బలోపేతం చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల...
# పవర్ లిఫ్టింగ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**తిరువూరు, ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** ఎన్టీఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, తిరువూరు ఫిట్ జోన్ కోచ్ వీ మల్లేశ్వరరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణంలోని ఫిట్ జోన్ వ్యాయమశాలలో ఆదివారం జరిగింది. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మల్లేశ్వరరావు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జి వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా వి.మల్లేశ్వరరావు, కోశాధికారిగా బుడిపూటి వెంకట్రావు, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు. కృష్ణాజిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎమ్ వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా ఎండి సహిద, కోశాధికారిగా ఉషారాణి మరియు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏపీ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎమ్ ప్రభాకర్, సౌత్ ఇండియా కార్యదర్శి ఎస్ కోటేశ్వరరావు నూతన కార్యవర్గ అధ్యక్ష, కార్యదర్శి, కార్యవర్గ సభ్యులను అభినందించారు. క్రీడలు యువత శారీరక మానసిక వికాసానికి తోడ్పడతాయని, క్రీడల్లో రాణించే యువతీ యువకులకు స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగవుతాయని మల్లేశ్వరరావు తెలిపారు. పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జిల్లా, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి వెళ్లడానికి మరింత కృషి చేయాలని, జాతీయ అంతర్జాతీయ పోటీల్లో రాణించి తిరువూరు పట్టణానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తిరువూరు లాంటి చిన్న పట్టణంలో కూడా వ్యాయామంతాలను నిర్వహిస్తూ, ఎంతో మంది క్రీడాకారులను తయారు చేస్తున్న జిమ్ కోచ్ మల్లేశ్వరరావును పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు. పెద్దల ప్రోత్సాహంతో మునుముందు మరిన్ని విజయాలు సాధించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల కోచ్ లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన
# నంబూరు వసంతకుమారి



**పెదకూరపాడు ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** అమరావతి మండలం లేమల్లె సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి మతి నంబూరు వసంతకుమారి పరామర్శించారు. అమరావతి మండలం కంభంపాడులో బాధితుల ఇళ్లకు వెళ్లి వారి భౌతిక కాయాలకు నివాళులర్పించారు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాలకు నంబూరు వసంత కుమారి ఆర్థిక సాయం అందించారు.

## బి.ఎస్.పి ఎన్నికల
# ప్రచార షెడ్యూల్ విడుదల



**తిరువూరు, ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక):** బహుజన సమాజ్ పార్టీ ఎన్నికల షెడ్యూల్ ను ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి లక్కపోగు వందన్ కుమార్ విడుదల చేశారు. ఆదివారం స్థానిక బిఎస్పి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఎన్నికల ప్రచార కార్యక్రమం వివరాలు వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సోమవారం నుండి పార్టీ ప్రచారం ముందరం చేస్తున్నట్లు వందన కుమార్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరువూరు నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో రోడ్ షోలు, బహిరంగ సభలు నిర్వహిస్తూ ప్రజల్లోకి వెళ్లేందుకు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ప్రజలకు రాజ్యాధికారం దక్కాలంటే బడుగు బలహీన వర్గాల ప్రజలు బహుజన్ సమాజ్ పార్టీకి మద్దతు తెలపాలన్నారు. నేను గుర్తుపై ఓట్లు వేసి బహుజన్ సమాజ్ పార్టీ ని గెలిపించాలని పిలుపునిచ్చారు.

# శ్రీ పోలేరమ్మ తల్లికి పూజలు చేస్తున్న వసంత కుమారి



**పెదకూరపాడు ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** పెదకూరపాడు మండలం తమ్మవరం గ్రామములో కొలువై ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు సతీమణి నంబూరు వసంత కుమారి . ఈ సందర్భంగా వసంత కుమారి మాట్లాడుతూ ఆ అమ్మవారి దయవల్ల నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు,భక్తులు పాల్గొన్నారు.

## ప్రజాగళం సభను విజయవంతం చేసిన
# ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు..
### భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరు గ్రామంలో శనివారం నిర్వహించిన ప్రజాగళం సభకు తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలిపిన పెదకూరపాడు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్.

## అందరు కలిసికట్టుగా
# టిడిపి విజయానికి కృషి చేయాలి



**పెదకూరపాడు ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** గుంటూరులోని పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఆఫీస్ లో వివిధ గ్రామాలు నుచి వచ్చినా నాయకులు తో పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతు పెదకూరపాడు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరాలంటే ప్రతి ఒక్కరు కలిసికట్టుగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి టిడిపి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు

# నేరాలకు పాల్పడితే జైలుకే..



**తిరువూరు, ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** పాత నేరస్తులు సత్ప్రవర్తనతో మెలగాలని, ఏవైనా అల్లర్లు, గొడవలకు పాల్పడినా, నేరాలు చేసిన జైలుకు వెళ్ళవలసి వస్తుందని తిరువూరు ఎస్ఐ సత్యనారాయణ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎన్నికల నియమావళి సందర్భంగా పాత నేరస్తులు, రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. పాత నేరస్థులపై నిఘా ఉంటుందని ఏదైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే రౌడీషీట్లు తెరుస్తామని తెలిపారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన పాత నేరస్తులు కౌన్సిలింగ్ లో పాల్గొన్నారు.

## ఆప్‌ని అంతం చేయాలని బిజెపి కుట్రలు

(మొదటిపేజీ తరువాయి)

నిరాహార దీక్ష చేపట్టారు.అరవింద్ కేజ్రీవాల్' అరెస్టుకు నిరసనగా ఏప్రిల్ 7న ఆమ్ ఆద్మీ పార్టీ అగ్రనేతలు న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఒక రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఢిల్లీలో మాత్రమే కాకుండా.. బోస్టన్‌లోని హార్వర్డ్ స్క్వేర్, లాస్ ఏంజెల్స్‌లోని హాలీవుడ్ సైన్, వాషింగ్టన్‌లోని ఇండియన్ ఎంబసీ వెలుపల, న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్, టొరంటో, లండన్ మెల్‌బోర్న్‌లలో కూడా భారతీయులు ఇలాంటి నిరసనలు నిర్వహించారు.పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ గ్రామం ఖట్కర్ కలాన్ వద్ద సామూహిక నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ రామ్ నివాస్ గోయెల్, డిప్యూటీ స్పీకర్ రాఖీ బిలా, మంత్రులు అతిషి, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్ సహా పలువురు సీనియర్ ఆప్ నేతలు దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద ఉదయం 11 గంటల నుంచి సామూహిక నిరాహార దీక్షలో పాల్గొన్నారు.కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా నిరాహార దీక్షలో పాల్గొనాలని ఆప్ ఢిల్లీ యూనిట్ కన్వీనర్ గోపాల్ రాయ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం ఆప్‌ని అంతం చేయాలనే బీజేపీ కుట్రలో భాగమేనని ఆయన ఆరోపించారు. ఏప్రిల్ 15 వరకు కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీలో ఉంటారు.

## వేసవిలో చల్లని కబురు

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురవనున్నాయి. అయితే మరోవైపు నుంచి మాత్రం ఎండల తీవ్రత ఉంటుందని వెల్లడించింది. ఏపీలో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోద వుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల నుంచి భానుడు మండిస్తున్నాడు. మధ్యాహ్నానికి మాడు పగిలి పోతోంది. సాయంత్రం ఆరుగంటల తర్వాతే ఎండల తీవ్రత తగ్గుతోంది. ఇలా ఎండలు మండుతున్న తరుణంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. కొన్నిచోట్ల ఉరుములు, మెరు పులతో వర్షాలు కురవ నుండగా మరికొన్నిచోట్ల ఎండ తీవ్రంగా ఉండనుంది. దీనివల్ల అసౌకర్యమైన వాతావరణం నెలకొంటుంది. రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో మాత్రం ఎండలు తీవ్రంగానే ఉంటాయని వాతావరణశాఖ తెలిపింది. ఈనెల ఐదోతేదీన నంద్యాలలో అత్యధికంగా 43.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కర్నూలు లో 43.5 డిగ్రీలు, అనంతపురంలో 43.1 డిగ్రీలు, తిరుపతిలో 42.4 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటున్న నేపథ్యంలో ప్రజలు ఇళ్లల్లోనే ఉండాలని, గర్భిణీలు, వృద్ధులు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. శరీరం డీహైడ్రేట్ కు గురికాకుండా ఇంట్లో తయారుచేసిన పానీయాలైన లస్సీ, నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు లాంటివి తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. అత్యవసరమైన పని ఉంటేనే బయటకు రావాలని, మధ్యాహ్నం వేళ అసలు రావొద్దని, వచ్చినా గొడుగు కచ్చితంగా ఉండాలని, దాహం వేయకపోయినా తరుచుగా మంచినీరు తాగుతుండాలని, అలాగై వైద్యుల సలహాలు తీసుకోవాలని వాతావరణశాఖ అధికారులు తెలియజేస్తున్నారు. కొద్దిరోజులు ఈ తరహా వాతావరణమే కొనసాగే అవకాశం ఉందని, అప్పటివరకు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

## పోరాడే సైనికులు మా కార్యకర్తలు

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్రెడ్డి ఎక్స్(ట్విటర్) వేదికగా స్పంది ంచారు. "కాంగ్రెస్ ఓ మహా సముద్రం.. అందులో మా కార్యకర్తలు నీటి బిందువులు కాదు.. పేదల బంధువులు. మా కార్యకర్తలు పోటెత్తే కెరటాలు, పోరాడే సైనికులు. వాళ్ళు త్యాగ శీలురు, తెగించి కొట్లాడే వీరులు. జెండా మోసే బోయీలు మాత్రమే కాదు.. అజెండాలు నిర్ణయించే నాయకులు. నిన్నటి తుక్కుగూడ గడ్డపై పోటెత్తిన కాంగ్రెస్ మహా సముద్రపు కెరటాలు చెప్పిన నిజమిది.. చేసిన శబ్దమిది" అని రేవంత్రెడ్డి అన్నారు.

## జగన్‌పై ప్రశాంత్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల వ్యూహకర్తగా పనిచేసిన ఆయన.. ఛత్తీస్గఢ్ మాజీ సీఎంతో జగన్ ను పోల్చారు."ఛత్తీస్గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ లాగే ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి బదులు నియోజకవర్గాలకు 'ప్రొవైడర్' మోడ్లోనే జగన్ ఉండిపోయారు. ఒకప్పటి చక్రవర్తుల మాదిరిగా తాయిలాలతోనే సరిపెట్టడం తప్పితే ఇంకా ఏం లేదు. ప్రజలకు నగదు బదిలీ చేశారు. కానీ, ఉద్యోగాలు కల్పించడం,రాష్ట్రాభివృద్ధిని మరింత ఊతమిచ్చేందుకు ఏమీ చేయలేదు" అని పీటీఐకి ఇచ్చిన ఇంట ర్వ్యూలో ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. హైదరాబాద్లో ఇటీవల నిర్వహించిన ఓ సదస్సులోనూ జగన్ ఓటమి ఖాయమని పీకే చెప్పిన విషయం తెలిసిందే.ఇక జాతీ య స్థాయిలో భాజపా విజయావకాశాలపై ప్రశాంత్ కిశోర్ మాట్లాడారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, బీహార్ కలిపి మొత్తంగా 204 లోక్‌సభ స్థానాలుంటే 2014 లేదా 2010లో భాజపా ఇక్కడ 50 సీట్లకు మించి సాధించలేదని గుర్తుచేశారు. 2014లో 20 చోట్ల, 2010లో 47 స్థానాల్లో కాషాయ పార్టీ గెలుపొందిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు మే 13న జరగనున్న విషయం తెలిసిందే.

## ఆధారాలు ఉన్నా చర్యలు ఏవి..!

(మొదటిపేజీ తరువాయి)

ప్రమేయం ఉందనే ఆరోపణలు ఉన్నాయని, నిందితు లంతా స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే అనుచరులేనని షర్మిల ఆరోపించారు. భూమి కోసం అవినాష్ అను చరులే హత్య చేశారని విమర్శించారు. పోలీసులు... నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజలు ఓట్లేసి గెలిపించింది హత్యలు చేయించడానికా? అని ప్రశ్నించారు. ఇక్కడే అన్యాయం జరు గుతుంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఏంటని నిలదీశారు. ఎక్కడ చూసినా అక్రమాలు, దౌర్జన్యాలు జరు గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మేనమామ అంటూనే రవీంద్రనాథ్ రెడ్డిపై షర్మిల విమర్శలు గుప్పించారు. సాక్ష్యాలు తారుమారు చేస్తుంటే అవినాష్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. "హత్యా రాజకీ యాలు ప్రోత్సహిస్తున్న వారికి వైకాపా టికెట్లు ఇచ్చింది. తెలంగాణ నుంచి వచ్చానని మా మేనమామ అంటున్నారు. అక్కడ కేసీఆర్‌ను ఓడించాం.. మా పని అయిపోయింది. ఏపీలో నా పని ఉంది కాబట్టే ఇక్కడికి వచ్చాను. కడప స్టీల్ ప్లాంట్ పూర్తయి ఉంటే వేలమందికి ఉద్యోగాలొచ్చేవి. శంకుస్థాపనలే తప్ప ప్రాజెక్టు ముందుకు కదల్లేదు. 6 నెలల ముందు నిద్ర లేచారు. వివేకాను హత్య చేసిన వాళ్లు యథేచ్ఛగా తిరుగుతున్నారు. అన్ని ఆధారాలు ఉన్నా చర్యలు లేవు.. నిందితుడికే జగన్ మళ్లీ టికెట్ ఇచ్చారు. హత్య చేసిన వాళ్లను గెలిపించాలని చూస్తున్నారు. ఒక వైపు వైఎస్ఆర్ బిడ్డ.. మరో వైపు వివేకాను హత్య చేసిన నిందితుడు. వైఎస్ఆర్ మాదిరిగా ప్రజలకు అందుబాటులో ఉంటా" అని ప్రజలకు హామీ ఇచ్చారు.

## త్వరలో తొలి స్లీపర్ వందేభారత్..

(మొదటిపేజీ తరువాయి)

తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అన్ని రైల్వే జోన్ల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు.. కొత్త రైళ్లను నడపడం, ట్రిప్పులను పెంచడం, రూట్లను మార్చడం తదితర అంశాలపై చర్చించనున్నారు. ఈశాన్య రైల్వే రూపొందించిన ప్రతిపాదన ప్రకారం నూతన స్లీపర్ వందేభారత్ రైలు వారానికి మూడు రోజులు నడవనుంది. గోరఖ్‌పూర్ నుంచి రాత్రి వేళల్లో ఈ రైలును నడపాలని ప్రతిపాదించారు. ఈ రైలు గోరఖ్‌పూర్ నుండి న్యూఢిల్లీకి 12 గంటల్లో చేరుకుంటుంది. ఈ సమావేశంలో ఈ రైలుకు ఆమోదం లభిస్తే 2024, జూలై నుంచి ఈ రైలు రాకపోకలు సాగించే అవకాశాలు కనిపిస్తున్నాయి.గోరఖ్‌పూర్ నుంచి న్యూఢిల్లీకి నేరుగా రైలు నడపాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉంది. ప్రస్తుతం గోరఖ్‌పూర్ నుండి ప్రయాగ్‌రాజ్ వరకు వందే భారత్ రైలు నడుస్తోంది. నూతన ప్రతిపాదనల ప్రకారం స్లీపర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ గోరఖ్‌పూర్ నుండి రాత్రి 10 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10 గంటలకు న్యూఢిల్లీ చేరుకుంటుంది. అంటే గోరఖ్‌పూర్ నుంచి ఢిల్లీకి కేవలం 12 గంటల్లోనే చేరుకోవచ్చు.

## గాజా కాల్పుల విరమణ..

(మొదటిపేజీ తరువాయి)

విడుదల చేసేదాకా గాజాలో కాల్పుల విరమణకు ఒప్పుకునేలేదని తేల్చిచెప్పారు. ఆదివారం జరిగిన ఇజ్రాయెల్ క్యాబినెట్ సమావేశానికి ముందు బెంజమిన్ నెతన్యాహు ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రపంచ దేశాల ఒత్తిడి తమపై పెరుగుతున్నప్పటికీ హమాస్ గొంతెమ్మ కొరికలకు తాము ఒప్పుకోబోమని తేల్చిచెప్పారు. కాల్పుల విరమణకు సంబంధించి ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఈజిప్టులో తాజా రౌండ్ చర్చలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో నెతన్యాహు వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. కాగా, గతేడాది అక్టోబర్ 7న దక్షిణ ఇజ్రాయెల్‌పై పాలస్తీనాకు చెందిన మిలిటెంట్ గ్రూపు హమాస్ మెరుపుదాడి చేసిన విషయం తెలిసిందే.ఈ దాడిలో వందల మంది ఇజ్రాయెల్ పౌరులను చంపడమే కాకుండా కొంత మంది పౌరులను హమాస్ ఉగ్రవాదులు తమ వెంట బంధీలుగా తీసుకువెళ్లారు. అప్పటి నుంచి ఇజ్రాయెల్ పాలస్తీనాలోని పలు ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపిస్తోంది. గాజాను పూర్తిగా ఛిద్రం చేసింది. ఇజ్రాయెల్ దాడులు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి.

## రాజ్యాంగంతో పని లేదా..?

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాని మోదీ ఫైర్ అయ్యారు. తూర్పు మిద్నపూర్‌లో ఎన్ఐఏ అధికారులపై టీఎంసీ కార్యకర్తల దాడిని ప్రధాని ఖండించారు.ఆదివారం జల్పాయ్‌గురిలో జరిగిన ప్రచార ర్యాలీలో ప్రధాని మాట్లాడారు. 'వారి పార్టీ అవినీతి నేతలను స్వేచ్ఛగా వదిలేయాలని తృణమూల్ భావిస్తోంది.దర్యాప్తు సంస్థలు వస్తే వారిపైనే దాడి చేస్తారు. శాంతిభద్రతలను నాశనం చేయడానికి టీఎంసీ కంకణం కట్టుకుంది. వారికి రాజ్యాంగంతో పని లేదు' అని విమర్శలు గుప్పించారు. తూర్పు మిద్నపూర్‌లో ఎన్ఐఏ అధికారులపై దాడులు జరిగిన మరునాడే ప్రధాని స్పందించడం చర్చనీయంశమైంది.

# అభివృద్ధికి ఓటు వేస్తారా..?

(మొదటిపేజీ తరువాయి)





నిదర్శనం. మనల్ని వదిలి 30 సంవత్సరాలైనా.. ఆయన ప్రజల కోసం, పేదల కోసం పడిన శ్రమ అందరి గుండెల్లో నిలిచిపోయేలా చేశారు. ఆదర్శ మూర్తిగా నిలిచారు. ఈ పామర్రులో ప్రమాణం చేస్తున్నా. పేదరికం లేని రాష్ట్రాన్ని చూడాలనేది నా ఆశయం. అదే ఎన్టీఆర్ గారి సందేశం. పేదల్ని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీ యంగా అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత నేను తీసుకుంటాను. ఈ గడ్డపై ఎంతో మంది సాహితీ, సాహిత్య, సాంస్కృతిక, రాజకీయ, సినీ రంగాలకు చెందిన ఎంతో మంది హేమాహేమీలు ఈ గడ్డపైనే పుట్టారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య, ఛంద్ర రాజేశ్వరరావు, కె.ఎల్.రావు, మండలి వెంకట కృష్ణారావు లాంటి ఉద్ధండులు పుట్టిన గడ్డ ఇది. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య ఈ గడ్డపైనే పుట్టారు. ఆ జెండా దేశానికి గర్వంగా ఎగురుతోంది. గంటశాల, మల్లాది రామకృష్ణ శాస్త్రి, వేటూరి సుందరరామ్మూర్తి, నార్ల వెంకటేశ్వరరావు, అక్కినేని లాంటి ఎంతో మంది పుట్టిన గడ్డ ఇది. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యన్నారాయణ పుట్టింది ఇక్కడే. అలాంటి తులసి మొక్కలు పుట్టిన గడ్డపై కొన్ని గంజాయి మొక్కలు పెరుగుతున్నాయి. పవిత్రమైన ఈ మట్టిని మలినం చేస్తున్నాయి. ఎవడెక్కువ బూతులు తిడితే వాడికి మంత్రి పదవి, ఎవరు దాడులు చేయిస్తే వారికి ప్రమోషన్లు ఇచ్చే దారుణమైన పరిస్థితి వచ్చింది. ప్రజలు కోరుకున్నది అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన. కానీ జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి గురించి ఏనాడైనా ఆలోచించారా? అమరావతి వచ్చి ఉంటే ఔటర్ రింగ్ రోడ్డు ఇక్కడి నుండి 15కి.మీల దూరం నుండి వచ్చి నూజివీడు, మచిలీపట్నం రోడ్డు గుండా హనుమాన్ జంక్షన్ వద్ద కలిసేది. ఇక్కడ నుండి ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కితే ఎటు కావాలన్నా పది నిమిషాల్లో వెళ్లేవాళ్లం. భూములకు ధరలు పెరిగేవి. గ్రామాలు, ప్రజల దశ దిశ మారిపోయేవి. కానీ, ఈ గంజాయి బ్యాచ్ అమరావతితో ఆడుకున్నారు. మూడు రాజధానులు అంటూ బుద్ధీ జ్ఞానం లేని వాళ్లు, గుంతలు కూడా పూడ్చలేనివాడు మూడు రాజధానులు కడతానంటున్నాడు. ఏం మాట్లాడుతున్నాడో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. పిన్నల్లు సహా ఏ ఒక్కటైనా.. సంపద సృష్టించి, ఆదాయం పెరిగితే ఆ సొమ్మును ప్రజలకు పంచాలి. గతంలో అదే చేశాను. హైదరాబాద్ ను అభివృద్ధి చేశా. పెట్టుబడులు తెచ్చా, పరిశ్రమలు ఏర్పాటు చేశా, ఐటీ కంపెనీలు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించాను. ఈ రోజు ఇక్కడి యువత ఇంకా ఉద్యోగాల కోసం హైదరాబాద్ వెళ్లాల్సి వస్తోంది. కానీ, నేను మరోసారి అధికారంలోకి వచ్చి ఉంటే హైదరాబాద్ కంటే ధీటైన రాజధానిని కడితే.. ఇక్కడే లక్షలాది ఉద్యోగాలొచ్చేవి. 29 వేల మంది రైతులు 35 వేల ఎకరాల భూముల్ని అందించారు. అమరావతి పూర్తి చేసి ప్రభుత్వానికి వేల కోట్ల ఆదాయం సమకూరేది. ఆ సొమ్ముతో అన్ని రకాల సంక్షేమ పథకాలు అమలు చేసే అవకాశం ఉంటుంది. జగన్ రెడ్డి రాగానే ప్రజావేదికను కూల్చేసి విధ్వంస పాలనను ప్రారంభించాడు. రాష్ట్రానికి తీరని ద్రోహం చేశాడు. రైతులు ఎవరైనా సంతోషంగా ఉన్నారా? నీళ్లు ఉన్నందువల్లే కృష్ణా, గోదావరి డెల్టాలు బాగుపడ్డాయి. నీళ్లుంటేనే నాగరికత, అభివృద్ధి జరుగుతుంది. కానీ తర్వాత ఎగువన అనేక ప్రాజెక్టులు కట్టుకొచ్చారు. ఖరీఫ్ కూడా వేసే పరిస్థితి లేదు. అదే సమయంలో విభజనతో పోలవరం పనులు మనకు ఇచ్చారు. కానీ, పోలవరం కంటే ముందు పట్టిసీమ పూర్తి చేసి కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చాం. అందువల్ల సీజన్ మిస్ కాకుండా పంటలు పండించుకునే అవకాశం వచ్చింది. పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానిస్తే.. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో రెండు పంటలకు నీళ్లిచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి పరిస్థితిలో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి పోలవరాన్ని గోదావరిలో కలిపేశాడు. ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేనని తేల్చేశాడు. కానీ తెలుగుదేశం అధికారంలో ఉండి ఉంటే.. ఈ పాటికి పోలవరం పూర్తయ్యేది. కానీ, ఇప్పుడు కాలువల్లో కన్నీరు పారుతోంది. మళ్లీ హామీ ఇస్తున్నా.. పోలవరం పూర్తయితే కృష్ణా డెల్టా సస్యశ్యామలం అవుతుంది. రేపు జరిగే ఎన్నికల్లో మన ప్రగతి కోసం ఓటు వేయాల్సిందిగా కోరుతున్నా.ఏ రైతుకైనా గిట్టుబాటు ధర లభిస్తోందా? ధాన్యం కొనుగోలు చేస్తున్నారా? అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా. రైతును రాజుని చేసే బాధ్యత నేను తీసుకుంటాను. ప్రతి రైతుకు అన్నదాతతో రూ.20 వేలు ఇస్తా. రైతు కూలీలు, కౌలు రైతులకు ప్రత్యేక కార్పొరేషన్ పెట్టి ఆదుకునే బాధ్యత నేను తీసుకుంటాను. ప్రజా సమస్యలపై మనం చేస్తున్న పోరాటానికి ప్రతి ఒక్కరూ సహ కరించాలి.ఈ నియోజకవర్గంలో సైకిల్ గుర్తుపై ఒక ఓటు, గ్లాసు గుర్తుపై మరో బటన్ నొక్కండి. వర్ల కుమార్ రాజా, వల్లభనేని బాలశౌరిలను గెలిపించండి. సమాజం పట్ల బాధ్యతగల నాయకుడు, వైసీపీలో అరాచకాలు చూసి ఇమడలేకపోయాడు. అమరావతి పోల వరం సహా అన్ని పనులూ నాశనం చేశాడు. చివరికి ఎంపీ సీటు ఇస్తామన్నా మాకొద్దంటూ బయటకొచ్చారు. అలాంటి బాధ్యత కలిగిన నాయకుడిని గెలిపించుకోవాల్సిన అవసరాన్ని గుర్తించాలి. ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చిన వర్ల కుమార్ రాజా.. గత ఎన్నికల్లో ఓడిపోయాడు. కానీ, పార్టీ జెండాను ఎప్పుడూ వదల్లేదు. నమ్ముకున్న వ్యక్తిని గెలిపించే వరకు వదిలిపెట్టబోను. ఇలాంటి నాయకులను ఆశీర్వదిస్తే.. నియోజకవర్గాన్ని ఏం చేస్తారో ఆలోచించండి. కష్టకాలంలో పార్టీ కోసం అండగా నిలిచి, పోరాడిన కుటుంబం ఈ వర్ల కుమార్ రాజాది. అవసరమైతే ఎదురు ఖర్చు చేసి వర్ల కుమార్ రాజాను గెలిపించుకుని నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిద్దాం. పొత్తు ధర్మంలో భాగంగా ఈ సీటు జనసేనకు కేటాయిస్తే.. నేను పార్టీ మాటకు కట్టుబడి ఉంటానని చెప్పిన నాయకుడు కొనకళ్ల నారాయణ. ఇది తెలుగుదేశం పార్టీ పట్టుకునే నాయకుడికి ఉండే గర్వం. దేవినేని ఉమ పార్టీ ప్రారంభం నుండి పార్టీలోనే ఉన్నాడు. సీటు ఇవ్వలేకపోతే.. మారు మాట మాట్లాడలేదు. సీటు కాదు.. పార్టీ ముఖ్యం అన్న నాయకులు వీళ్లు. వీళ్లని గుండెల్లో పెట్టుకునే బాధ్యత నాది. కొలుసు పార్థసారథి వైసీపీలో ఇమడలేకపోయాడు. అక్కడ ఉంటే.. జాతిక ద్రోహం చేసినట్లేనని బయటకొచ్చి నూజివీడు నుండి బరిలో దిగుతున్నాడు. మనకు నాయకులు కావాలి. జగన్ రెడ్డికి డబ్బులు కావాలి. గంజాయి బ్యాచ్ కావాలి. బ్లేడ్ బ్యాచ్ కావాలి. గొడ్డలి పట్టుకుని తిరిగేవారు కావాలి. కానీ నాకు.. ప్రజల గుండెల్లో ఉండే నాయకులు కావాలి. ప్రజలు ఆలోచించాలి.

# చంద్రబాబు దారి అడ్డదారి

(మొదటిపేజీ తరువాయి)

కొనకనమిట్ల సభ వేదికగా 'ఎల్లో బ్యాచ్' కుట్రలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు.చంద్రబాబు దారి అడ్డదారి.. పేదల భవిష్యత్‌ను అడ్డుకు నేందుకు మూడు పార్టీలు కలిసి వస్తున్నాయి. ప్రజల ఎజెండాతో మనం.. జెండాలు కట్టి వాళ్లు.. జగన్‌కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావు. ప్రజలకు, చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు" అంటూ సీఎం జగన్ దుయ్యబట్టారు."వెన్నుపోట్లు, దగా, మోసం, అబద్ధాలు, కుట్రలు చంద్రబాబు మార్క్ రాజకీయం. ఇంటింటికి అందుతున్న సంక్షేమాన్ని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమా?. మన అడుగులు ముందుకా.. వెనక్కా అని తేల్చే ఎన్నికలివి. చంద్రబాబుకు ఓటేస్తే జగన్ తెచ్చిన పథకాలకు ముగింపే. చంద్రబాబు ఆలోచనలు ఎప్పుడూ పాతాళంలో ఉంటాయి" అని సీఎం జగన్ ధ్వజమెత్తారు."56 నెలలుగా అందుకున్న పెన్షన్లను అర్థాంతరంగా నిలిపివేయించాడు. ఆదివారమైనా, సెలవురోజైనా వాలంటీర్లు ఇంటికొచ్చి పింఛన్లు ఇచ్చేవారు. మండే ఎండలో పేదలను నడిరోడ్డుపై నిలబెట్టాడు. అవ్వాతాతలను చంపుతున్న నరహంతకుడు చంద్రబాబు. వాలంటీర్ వ్యవస్థ చంద్రబాబు గుండెల్లో రైళ్లు పెరిగెత్తించింది. అందుకే వాలంటీర్లు లేకుండా చంద్రబాబు కుట్ర. తన రాజకీయం కోసం పేదల్ని చంపే చంద్రబాబు శాడిస్ట్ కాక ఇంకేంటి?. పేదలకు మంచి జరుగుతుంటే చూడలేని వాడే శాడిస్టు" అంటూ చంద్రబాబుపై సీఎం జగన్ నిప్పులు చెరిగారు.అవ్వాతాతలను చంపిన చంద్రబాబును శాడిస్టు అనాలి. దళితులను అవమానించని వాడిని శాడిస్టు అనాలా? వద్దా?. మన ప్రభుత్వంలో మంచి జరుగుతోందని గీతాంజలి చెప్పడమే ఆమె చేసిన పాపం. తన మనుషులతో సోషల్‌మీడియాలో గీతాంజలిని వేధించి చంపారు. 20 జెలూసిల్ ట్యాబ్లెట్లు వేసుకున్నా తగ్గని కడుపుమంట చంద్రబాబులో కనిపిస్తోంది. అసూయ, కుళ్లు, కడుపు మంటతో చంద్రబాబు బాధపడుతున్నాడు. చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తుకువస్తుందా?. మహిళల సాధికారితకు పెద్దపీట వేశాం. ఆక్వారైతులకు రూపాయిన్నరకే విద్యుత్ అందిచాం. వందేళ్ల తర్వాత భూముల్ని రీ సర్వే చేయిస్తున్నాం" సీఎం జగన్ వివరించారు."ప్రతీ ఇంటికీ మంచి కోసం మనం అధికారాన్ని ఉపయోగించాం. మేం చేసిన పనులన్నీ కళ్ల ముందు కనిపిస్తున్నాయి. చంద్రబాబు మాత్రం దోచుకోవడం కోసం అధికారాన్ని దుర్వినియోగం చేశారు. చంద్రబాబు చరిత్ర ఏంటో అందరికీ తెలుసు. జన్మభూమి కమిటీలతో పేదలను ఇబ్బంది పెట్టారు. 2014లో ఈ ముగ్గురే కూటమిగా ఏర్పడ్డారు. ముఖ్యమైన హామీలు అంటూ చంద్రబాబు ఇంటింటికి కరపత్రాలు పంపించారు. 2014లో ఈ మూడు పార్టీలు ఏం హామీలిచ్చాయో అందరికి తెలుసు. పొదుపు సంఘాల రుణాలు పూర్తిగా మాఫీ చేస్తామన్నారు.. చేశారా?. నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు.. నెలకు రూ.2వేలు ఇచ్చారా?" అంటూ సీఎం జగన్ నిలదీశారు.14 ఏళ్లుగా సీఎంగా పనిచేసిన చంద్రబాబు ఒక్క స్కీం కూడా తీసుకురాలేదు. గ్రామ, వార్డు, సచివాలయాలంటే మీ జగన్.. మీ బిడ్డ. గ్రామగ్రామాన విలేజ్ క్లీనిక్ అంటే.. మీ జగన్.. మీ బిడ్డ. ఇంటింటికి వాలంటీర్ల సేవలంటే.. మీ జగన్.. మీ బిడ్డ. అవ్వాతాతలకు పెన్షన్ అంటే మీ జగన్.. మీ బిడ్డ. విప్లవాలు మీ బిడ్డ పాలనలో సాగాయి. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ బడులు రూపురేఖలు మార్చాం. వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షలకు పెంచాం. రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలు వస్తున్నాయి" అని సీఎం జగన్ తెలిపారు.

## అభిషేక్ బెనర్జీ సంచలన ఆరోపణలు

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్(టీఎంసీ) పనేనని ఆరోపించారు. తృణమూల్ నేతలకు రాజ్యాంగం, శాంతిభద్రతలు ఏవీ పట్టవని ఆరోపించారు. ప్రధాని చేసిన ఈ వ్యాఖ్యలకు తృణమూల్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, స్వయానా సీఎం మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ కౌంటర్ ఇచ్చారు. ఎన్ఐఏ ఉన్నతాధికారులను బీజేపీ నేతలు వెళ్లి కలిసిన తర్వాతే తమ పార్టీ నేతలకు బాంబు పేలుడు కేసులో నోటీసులు వచ్చాయని అభిషేక్ బెనర్జీ ఆరోపించారు.అవసరమైతే బీజేపీ నేతలు ఎన్ఐఏ పోలీసు అధికారులను కలిసిన వీడియో కూడా విడుదల చేస్తామని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ముందు టీఎంసీ నేతలను అరెస్టు చేసేం దుకు ఎన్ఐతో కలిసి బీజేపీ కుట్రలు చేస్తోందని మండి పడ్డారు. అభిషేక్ బెనర్జీ ఈ వ్యాఖ్యలు చేసిన వెంటనే ఎన్ఐఏ స్పందించింది. అభిషేక్ వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని కొట్టి పారేసింది.

## జగన్‌కు ఎన్నికల సంఘం నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

వ్యాఖ్యలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి భారత ఎన్నికల సంఘం (ఈసీ) ఆదివారం నోటీసు జారీ చేసింది. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఏప్రిల్ 5న జగన్ రెడ్డిపై అధికారికంగా ఫిర్యాదు చేస్తూ ఈసీకి లేఖ రాశారు. వైఎస్ఆర్‌సిపి 'మేమంత సిద్ధం' సమావేశంలో చేసిన దురుద్దేశపూరిత వ్యాఖ్యలపై 48 గంటల్లోగా తన స్టాండ్‌ను సమర్పించాలని జగన్‌కు ఎన్నికల సంఘం నోటీసు పంపింది. లేని పక్షంలో సీఎం జగన్మోహన్ రెడ్డిపై తదుపరి చర్య కోసం సీఈసీకి నివేదిక పంపిస్తారు. ఏప్రిల్ 2, 3, 4 వ తేదీల్లో మదనపల్లె, పూతల పట్టు, నాయుడుపేటలో మేమంతా సిద్ధం సభలలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై సీఎం జగన్ పలు అనుచిత వ్యాఖ్యలతో విరుచుకు పడ్డారు. చంద్రబాబు హంతకుడు అని, ఆయనకు ప్రజలను మోసం చేయడం అలవాటని, శాడిస్ట్ అంటూ వ్యాఖ్యానించారు. చంద్రబాబు చంద్రముఖి సినిమాలో పశుపతిలా తిరిగి వచ్చారంటూ పలు తీవ్ర వ్యాఖ్యలు చేశారని వర్ల తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ఈసారి కూటమిదే విజయం

(మొదటిపేజీ తరువాయి)

మంత్రిని, ఒక విప్‌ను ఇచ్చింది. కానీ, ఒక్క కిలోమీటరు రోడ్డు కూడా వేయలేకపోయింది" అంటూ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను ఉద్దేశించి పవన్ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాత్రి అనకాపల్లిలో నిర్వహించిన వారాహి విజయభేరి యాత్రలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జగన్ ఒక సీఎం కాదు.. ఒక వ్యాపారి, ఇసుక దోపిడీ దారు అని ధ్వజమెత్తారు."నా ఒక్కడి ప్రయోజనాల కోసం రాజకీయాల్లోకి రాలేదు. మంత్రి పదవి కోరుకుంటే ఎప్పుడో వచ్చేది. కానీ, నాకు పదవులు ముఖ్యం కాదు.. రాష్ట్ర భవిష్యత్ ముఖ్యం. ఒక్క ఎంపీ, ఎమ్మెల్యే లేకపోయినా దశాబ్దకాలం పాటు పార్టీని నడపడం అంత సులభం కాదు. అయినా సరే, మీ భవిష్యత్తు బాగుండాలనే ఆకాంక్షతోనే పనిచేస్తున్నా.. ఈరోజు ఎక్కడికి వెళ్లినా నాకు అశేష ప్రజాభిమానం ఉంది. ఇంత ప్రజాభిమానాన్ని మా పార్టీకే సొంతం చేసుకోవాలన్న స్వార్థం ఉంటుంది. కానీ, స్వార్థాన్ని దాటి మీకోసం వచ్చా. కూటమి ప్రభుత్వం రావాలంటే ఒక్క తప్పు కూడా జరగకూడదు. అన్ని శక్తులు కలవాలి. అందుకే.. 21 అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాలతో సరి పెట్టుకున్నాం. అనకాపల్లి పార్లమెంట్ స్థానం జనసేనది అయినప్పటికీ కేంద్ర నాయకత్వం అభ్యర్థన మేరకు వదులుకోవాల్సి వచ్చింది. అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ, ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపే ఉద్యోగులకు న్యాయం చేస్తాం. ఉద్యోగులకు పింఛను ఎంత ముఖ్యమో నాకు తెలుసు.

## అలాంటి వాళ్లతో సావాసమా.. : ఆదిత్య ఠాక్రేపై విమర్శలు

**ముంబై :** ముంబై బీజేపీ ఎమ్మెల్యే నితేష్ రాణే శివసేన నేత, మాజీ కేబినెట్ మంత్రి ఆదిత్య థాకరేపై విమర్శలు చేశారు. ఓ మహిళను వేధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతను ఎలా కలిశారని ప్రశ్నించారు.అలాంటి వ్యక్తికి ఆదిత్య ఠాక్రే రక్షణ కల్పిస్తున్నారని రాణే ఆరోపించారు.రాణే మాట్లాడుతూ, 'వార్డ్ నంబర్ 106లో యూబీటీ శివసేన నేత అమోల్ సంసారే అనే వ్యక్తి ఆస్తి కోసం మహిళలను వేధించినందుకు ఆయనపై కేసు నమోదైంది. ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న ఆయన ఆదిత్య ఠాక్రేని కలిశారని అన్నారు. ఆదిత్య ఠాక్రే మద్దతు పలుకుతున్నట్లే కాదా అని రాణే ప్రశ్నించారు.

# చంద్రబాబు విజన్ వల్లే యువతకు ఉద్యోగాలు

(మొదటిపేజీ తరువాయి)



మాట్లాడుతూ... రాళ్లు రప్పలతో నిండిన మాదాపూర్ కళ్లముందు అభివృద్ధి చెందింది, సైబరాబాద్, ఫైనాన్సియల్ డిస్టిక్ట్ తోపాటు పలు పరిశ్రమలు ఆ ప్రాంతానికి వచ్చాయి, ఈరోజు అక్కడ ఎకరా వంద కోట్లు పలుకుతోంది. చంద్రబాబు నాటిన మొక్కను తర్వాత ప్రభుత్వాలు కొనసాగించడం వల్లే ఈరోజు విశ్వనగరంగా అభివృద్ధి చెందింది. ఆంధ్రప్రదేశ్ లో మాత్రం జగన్ గత ప్రభుత్వం ప్రారంభించిన రాజధాని, పోలవరం పనులను నిలిపేశారు, అనాలోచితంగా పిపిఎలను రద్దుచేశారు. ఫ్యాక్స్ కాన్, అమర్ రాజా, జాకీ వంటి పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. కులముద్రవేసి వేధించడంతో దేశంలోనే పేరెన్నికగన్న వ్యాక్సిన్ తయారీ సంస్థ భారత్ బయోటెక్ ఒరిస్సా వెళ్లి 1200 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేసుకుంది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ట్రాన్స్ పోర్టు, క్యాంటీన్ కాంట్రాక్ట్ కోసం టిసిఎల్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ ను నిర్బంధించారు, చివరకు ఈ విషయం పిఎంఓకి చేరి తీవ్రంగా మందలించడంతో వెనక్కితగ్గారు. ఇలాంటి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఉన్నచోట పరిశ్రమలు ఎలా వస్తాయి? జగన్ చేతగానితనం, అహంకారం వల్లే పరిశ్రమలన్నీ ఇతర రాష్ట్రాలకు క్యూ కడుతున్నాయి. స్వతహాగా జగన్ ఒక ఫ్యాక్షనిస్టు. బాబాయిని ఎలాచంపారో వివేకం సినిమాలో కళ్లకు కట్టినట్లుగా చూపించారు. ఎటువంటి అభివృద్ధి చెంధకుండా ప్రజలు తాము విసిరే చిల్లరకోసం ఎదురుచూస్తూ ఉండాలన్నది ఫ్యాక్షనిస్టు నైజం. జగన్ విధ్వంసక పాలనలో యువతకు ఉద్యోగాలు లేవు, చదువుకునే పిల్లలకు ఫీజు రీఎంబర్స్ మెంట్ ఎత్తేశారు, విదేశీవిద్య పథకాన్ని నాశనం చేశారు. చంద్రబాబు విజన్ తో నిర్మించిన సైబరాబాద్ వల్ల నేడు పదిలక్షలమంది యువతకు ఉపాధి లభిస్తోంది. ఫ్యాక్షనిస్టుకు, విజనరీకి ఉన్న తేడాను రాష్ట్రప్రజలంతా గమనించాలి. గత ప్రభుత్వంలో 72శాతం పూర్తిచేసిన పోలవరాన్ని రివర్స్ పాలనతో సర్వనాశనం చేశారు. జగన్ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో కాఫర్ డ్యామ్, డయాఫ్రం వాల్ దెబ్బతిన్నాయి. చంద్రబాబు ముందు చూపుతో కట్టిన పట్టిసీమే ఈనాడు దిక్కయింది. అతి చౌకగా లభించే రెన్యువబుల్ ఎనర్జీ పిపిఎలను జగన్ రద్దుచేసి, యూనిట్ 10రూపాయలకు ఓపెన్ మార్కెట్ లో కొనుగోలు చేయడంవల్లే విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడుతోంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీలు పెంచబోం. రెన్యువల్ ఎనర్జీని ప్రోత్సహించి పద్ధతి ప్రకారం ఛార్జీలు తగ్గించడానికి చర్యలు తీసుకుంటాం. ఏడాదిలోగా రాజధానికి అనుసంధానంగా ఉన్న రోడ్లనిర్మాణాలను పూర్తిచేస్తాం. గత అయిదేళ్లుగా రాష్ట్రంలో అన్నింటా డబ్బు, లాలూచీ, రాజకీయాలే, స్వతంత్రంగా పనిచేయాల్సిన ఎపిపిఎస్సీని కూడా భ్రష్టుపట్టించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డిఎస్సీతో టీచర్ పోస్టులను భర్తీచేస్తాం. అయిదేళ్లలో పెండింగ్ పోస్టులన్నీ భర్తీచేస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు.

## జన ప్రభంజనం మధ్య ఎన్నికల ప్రచారపర్వానికి

# శ్రీకారం చుట్టిన యార్లగడ్డ

ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యలు వింటూ ముందుకు సాగుతున్న వైనం

అధికారంలోకి వచ్చిన వెంటనే ధ్వంసమైన వ్యవస్థలన్నింటిని పునరుద్ధరించి ప్రజలకు మెరుగైన పాలన అందిస్తాం





**విజయవాడ రూరల్ ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** టీడీపీ-జనసేన-బి.జె.పి గన్నవరం నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు గడపగడపకు ప్రజాగళం పేరుతోఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆదివారం ఉదయం విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామంలో జనప్రభంజనం మధ్య ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యలను వింటూ పరిష్కార మార్గాలను అన్వేషిస్తూ ఎన్నికల ప్రచారం ముందుకు సాగింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టీడీపీ, జనసేన, బి.జె.పి శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారానికి హాజరయ్యారు. రాబోయే ఎన్డీయే కూటమి సంకీర్ణ ప్రభుత్వంలో ప్రజలకు అందించనున్న పథకాలను, గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి యార్లగడ్డ ప్రత్యేకంగా రూపొందించిన సూపర్ సిక్స్ ప్రణాళికను తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని, సమాజంలో ప్రతి పౌరుడు భాద్యతతో ఆలోచించి తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని కోరారు. పతనమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా చేయగల సమర్థుడు నారా చంద్రబాబునాయుడని ఆయన్ను తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి చేయాల్సిన భాధ్యత ప్రజలపై ఉందని తెలిపారు. ఆ డ బి డ్డ ల కు అండగా



ఉండేందుకు 18 సం?లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 1500, తల్లికి వందనం కింద చదువుతున్న ప్రతి చిన్నారికి సంవత్సరానికి రూ. 15 వేలు, ప్రతి పేదకుటుంబానికి సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు, అవ్వతాతలకు ఏప్రియల్ నెలనుండే నెలకు రూ. 4000 పింఛన్లు, నిరుద్యోగ యువతకు సంవత్సరానికి 4 లక్షల ఉద్యోగ, ఉపాది అవకాశాల కల్పన తదితర పథకాలను ఎటువంటి వివక్ష లేకుండా అందించి పేద ప్రజలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. గన్నవరం నియోజకవర్గంలోని పేదలను గుర్తించి 15 వేల మందికి ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ హక్కులను కాపాడటానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని, రాజ్యాంగం వారికి కల్పించిన హక్కులను చట్టబద్ధంగా అమలు చేసి సాధికార సంక్షేమాన్ని అందిస్తామని యార్లగడ్డ భరోసా ఇచ్చారు. పారిశ్రామిక రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి యువతకు ఉద్యోగం, ఉపాది కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. చంద్రబాబునాయుడుకి సంపద సృష్టించగల సమర్థత ఉందని, స్పష్టమైన విజన్ ఉన్న నాయకుడని, యువత కలల సౌధాన్ని నిర్మించడం అలాంటి నాయకత్వానికే సాధ్యం అని స్పష్టం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ గా నిలవాలంటే మళ్లీ చంద్రబాబు నాయుడు సారధ్యంలోనే సాధ్యం అవుతుందన్నారు. ప్రజలందరూ ఎన్డీయే కూటమికి మద్దతు పలికి సైకిల్ గుర్తుకు ఓటు వేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అహర్నిశలు కృషిచేసే తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారం అనంతరం గ్రామానికి చెందిన సతీష్, మెరుగు సుధాకర్, లక్ష్మణరావు తెలుగుదేశం పార్టీలో చేరగా.. యార్లగడ్డ గారు వారికి కండువా కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు నభిగారి కొండ, కార్యదర్శి ఎం. సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గొడ్డళ్ల రామారావు, గన్నవరం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు అద్దేపల్లి సాంబ, బచ్చుల బోసుబాబు, గూడవల్లి నర్సయ్య, సర్నాల బాలాజీ, దొంతు చిన్న, గుజ్జర్లపూడి బాబూరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు దండి సుబ్రహ్మణ్యరాజు, కొల్ల అనంద్ కుమార్, పట్టపు చంటి, పుట్టి నాగరాజు, బొమ్మసారి అరుణ కుమారి, తుపాకుల శివలీల, రాజులపాటి సాంబశివరాజు, కొంగని రవి కుమార్, కల్లెపల్లి సాయిరామరాజు, దూళిపూడి దుర్గాప్రసాద్, విజ్జి రాము, కల్లెపల్లి రామ కృష్ణంరాజు, పరుచూరి నరేష్, బొప్పన హరికృష్ణ, జనసేన నాయకులు బండ్రెడ్డి రవి, అడ్డగిరి రామకృష్ణ, పొదిలి దుర్గారావు, గోవర్ధన్, కాట్రగడ్డ రాంబాబు, కూనపరెడ్డి నాని, హరి, పోలిశెట్టి పవన్, పట్ట పవన్, స్వాతి, బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జి డా. ఫణి కుమార్, మల్లిఖార్జున రాజు, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు......

## ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన

# కేశినేని శ్వేత, హైమ



**విజయవాడ, ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్‌ని మర్యాదపూర్వక కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, దుస్సాలువాతో సత్కరించిన ఎంపీ కేశినేని నాని కుమార్తెలు కేశినేని శ్వేత, కేశినేని హైమా మరియు విజయవాడ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ లింగమనేని శివరాం ఎన్టీఆర్ జిల్లా సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు సంబంధించి ఈ మర్యాదపూర్వక భేటీ జరిగింది అవిజయవాడ పార్లమెంట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోక్సభ అభ్యర్థి ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) మరియు ఏడు నియోజకవర్గాల అభ్యర్థులతో చేయబోయే ఎంపీ కేశినేని నాని కుటుంబ సభ్యుల ప్రచారానికి సంబంధించి సలహాలను, సూచనలను అడిగి తెలుసుకున్నారు.

# పేదల సంక్షేమానికి పెద్దపీట

## - వైసీపీ అభ్యర్థి స్వామిదాసు



**తిరువూరు, ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి సాధ్యమవుతుందని తిరువూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామిదాస్ అన్నారు. తిరువూరు 15వ వార్డులో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆరోగ్యశ్రీ, విద్యా దీవెన, విద్యా కానుక, అమ్మ ఒడి, ఆసరా, చేయూత వంటి అనేక పథకాలను అమలు చేసి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. పేద ప్రజలందరికీ పక్కా గృహాలు సమకూర్చాలనే ధ్యేయంతోనే జగనన్న కాలనీలను నిర్మి స్తోందని స్వామిదాస్ పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన పేదలందరికీ రాజకీయాలకు అతీతంగా పథకాలు అందుతున్నందున వైఎస్సార్సీపీని ప్రజలందరూ బలపర్చాలని కోరారు. వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షుడు చలమాల సత్యనారాయణ, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, నగర పంచాయతీ కౌన్సిలర్లు మోదుగు ప్రసాదు, మూడు దుర్గారావు, పరసా శ్రీనివాసరావు, ఇనుపనూరి చిన్నారి, తంగరాల వెంకటరెడ్డి, పార్టీ నాయకులు తాళ్లూరు నవీన్ కుమార్, గజ్జల సీతారామరావు, నల్లబోతుల సీతారావమ్మ, గుంటూరు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావులకు ఘనస్వాగతం పలికిన

# జక్కంపూడి వైయస్సార్ కాలనీ పార్టీ శ్రేణులు



**మైలవరం, ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** మైలవరం నియోజకవర్గం జక్కంపూడి కాలనీ లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో నియోజకవర్గ పరిశీలకులు కర్రాహర్షవర్ధన్ రెడ్డి, అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్న విజయవాడ పార్లమెంట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) మైలవరం నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు నియోజకవర్గ వైఎస్సార్సీపీ శ్రేణులు భారీ గజమాలతో ఎంపీ కేశినేని నానిని, ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావును ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. మే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పై ఒకటి ఎమ్మెల్యే అభ్యర్థి పై మరొకటి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై ప్రతి ఒక్కరు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిపించిన ఈ కాలనీకి, గత ఐదేళ్లలో ఎప్పుడూ రాకుండా - ఎలక్షన్ సమయంలో మళ్లీ వచ్చి ఓట్లు అభ్యర్థిస్తున్న వ్యక్తి మనకు అవసరమా? అని ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని ప్రశ్నించారు. ఇప్పటికే త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో, బోర్లు వేయించాం, వాటర్ ట్యాంకర్లను మంజూరు చేయించాం. ఇంకా అవసరం ఉన్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామని సర్నాల తిరుపతి రావు భరోసా ఇచ్చారు. ప్రజాసేవలో కమిట్మెంట్‌తో పనిచేస్తున్న ఒక సామాన్యుని జగన్ గారు ఇక్కడ అభ్యర్థిగా నిలబెట్టారని, సర్నాల తిరుపతి రావుని అఖండ మెజారిటీతో గెలిపించుకొని, పనిచేయని నాయకులను తరిమికొడదామని ఎంపీ కేశినేని నాని కోరారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ వైయస్సార్సీపీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ హోదాల్లో పార్టీ కోసం కృషి చేస్తున్న నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కొలికపూడి విస్తృతంగా

# ఎన్నికల ప్రచారం





**తిరువూరు ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** అమరావతి రాజధాని ఉద్యమ రథసారథి, డైనమిక్ లీడర్, ఎన్డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొలకపూడి శ్రీనివాసరావు దంపతులు తిరువూరు సుగాలీ కాలనీ నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. కాలనీవాసులు కొలికపూడి శ్రీనివాసరావు దంపతులకు హారతులిచ్చి సాదర స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ చంద్రన్న సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు నెలకు 4వేలు పెన్షన్ వస్తుందని, తిరువూరు పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కరిస్తానని, రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేపడతామని, చదువుకున్న నిరుద్యోగులకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తామని కొలికపూడి దంపతులు స్థానికులకు భరోసా కల్పిస్తున్నారు. పార్టీ నాయకులు తాళ్లూరి రామారావు, బొమ్మసాని ఉమా మహేష్, 8వ వార్డు కౌన్సిలర్ నాళ్ళ సురేంద్ర, సింధు శ్రీను, యండ్రాతి కిరణ్, సత్య ప్రసాద్, ఉయ్యూరు జయప్రకాష్ (డుంబు) మీనా కుమారి, నల్లమోలు మధు, మోదుకు వెంకటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, ఐడి శ్రీనివాసరావు, కొలకపోగు రామకోటమ్మ, కాలనీ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ వైసీపీకి షాక్?

## టీడీపీలో చేరిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి







**సత్తెనపల్లి, ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో ఎన్నికల వేళ అధికార వైసీపీలో అలజడి కొనసాగుతూనే ఉంది. ప్రతి రోజు ఎవరో ఒకరు రాజీనామా చేయడం లేదా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడం సర్వసాధారణంగా మారిపోయింది. సాక్షాత్తు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు రాజీనామాలు చేస్తున్నారు. ఇక కింది స్థాయిలో ఈ పరిస్థితి మరింత ఆందోళనగా మారింది. రాజీనామా చేసిన నేతలు టీడీపీ కండువా కప్పుకుంటు న్నారు. తాజాగా ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి టీడీపీలో చేరారు. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు నాయకత్వం అవసరమని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి చెప్పారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన తెలుగుదేశంలో చేరారు. చంద్రబాబు కండువా కప్పి కృష్ణమూర్తిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ తాను ఏ పదవినీ ఆశించి టీడీపీలో చేరలేదని తెలిపారు. వైసీపీలో గత కొంతకాలంగా అనేకమైన ఇబ్బందులు, అవమానాలకు గురవుతున్నట్లు తెలిపారు. ఇక వారి అవమానాలు తట్టుకోలేకే వైసీపీని వీడినట్లు పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి, జగన్మోహన్ రెడ్డిపై ఉన్న అభిమానంతో ఇన్ని సంవత్సరాలు వైసీపీలో కొనసాగినట్లు తెలిపారు.

## ఆరంభ్ 2024ను నిర్వహించిన అన్ అకాడమీ

**విజయవాడ ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :**భారతదేశంలోనే అతిపెద్ద లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్ అన్ అకాడమీ, తాజాగా ఐఐటీ జేఈఈ, నీట్ యూజీ ఔత్సాహికుల కోసం ఈ ఏడాదిలోనే అతి పెద్ద ఈవెంట్ అయినటువంటి ఆరం భ్-2024ను నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్ర మంలో ప్రముఖ బాలీవుడ్ సెలబ్రిటీ కార్తీక్ ఆర్యన్‌తో సహా ప్రముఖ దర్శక-నిర్మాత కరణ్ జోహార్, అనుపమ్ మిట్టల్, టెన్నిస్ ఐకాన్ సానియా మీర్జా హాజరయ్యారు. వీరంతా గతంలో అన్ అకాడమీ ద్వారా విజయాల్ని అందుకున్న విద్యార్థుల్ని ప్రశంసించారు.

## జై భీమ్ భీమ్‌రావు భారత్ పార్టీ ఆధ్వర్యంలో

# భారీ ర్యాలీ



**మంగళగిరి, ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** జై భీమ్ రావు భారత్ పార్టీ అధ్యక్షుడు, ఆ పార్టీ మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి జడ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. తాడేపల్లి, మంగళగిరి ప్రాంతాల్లో జరిగిన ఈ ర్యాలీలో 100 కార్లు, 300 బైకులతో.. అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టిన ఈ ర్యాలీలో పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో జై భీమ్ రావు పార్టీ తరుపున మంగళగిరి అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు జడ శ్రావణ్ ఈ సందర్భంగా తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటానని, 1952 నుండి మంగళగిరిని పాలించిన పాలకులు వారి పార్టీల అజెండాలు మోశారు తప్ప ఒక్క పార్టీ కూడా ప్రజల అజెండా మోయలేదన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న యువత మంగళగిరిలో ఉన్నారని ఉపాధి అవకాశాలు మంగళగిరిలో లేవన్నారు. ఎమ్మెల్యే ఆర్కే, నారా లోకేష్ లు మంగళగిరికి ఏం చేశారో చెప్పాలని అన్నారు. వైసీపీ అభ్యర్థికి కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో చట్టబద్ధంగా పరిపాలన అందించే జై భీమ్ రావు పార్టీని ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. జడ శ్రావణ్ తనని 2024 ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకవర్గంలో అవినీతి రహిత పాలన అందిస్తానన్నారు కాన్షీరామ్, అంబేద్కర్ వారసుడిగా మంగళగిరిలో తాను గెలుస్తానని ధీమా వ్యక్తంచేశారు. ర్యాలీలో పెద్దఎత్తున జై భీమ్ రావు భారత్ పార్టీ నేతలు, కార్యకర్తలు, జడ శ్రావణ్ మద్దతుదారులు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రం అప్పుల పాలు అయిపోయింది



**తాడిగడప, ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** పోరంకి బోడె ప్రసాద్ గారి కార్యాలయంలో తాడిగడప మునిసిపాలిటీ యనమలకుదురు గ్రామంలోని వైసీపీ నాయకులు వైసిపి ఆటవిక పాలనపై విసిగి చెంది రాష్ట్రం అప్పుల పాలు అయిపోయిందని రాష్ట్రం బాగుపడాలంటే బాబు గారితోనే సాధ్యమని నమ్మి పెనమలూరు నియోజకవర్గ ఇన్చార్జి వర్యులు మాజీ శాసనసభ్యులు బోడే ప్రసాద్ గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన ఆరేపల్లి దాసు మరియు సేలం సుబ్బారావు గారు మరియు వారి అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరి యనమలకుదురులో బోడె ప్రసాద్ గారి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్ గారు యనమలకుదురు క్లస్టర్ ఇన్చార్జ్ అనంతనేని ఆజాద్ తాడిగడప మున్సిపాలిటీ బిసి సెల్ అధ్యక్షులు శొంఠి శివరామ ప్రసాద్ 15వ డివిజన్ అధ్యక్షులు వీరంకి కుటుంబరావు వీరంకి శశికాంత్ నంది 18 వ డివిజన్ అధ్యక్షురాలు పడల రజిని 19 డివిజన్ అధ్యక్షులు భుఖ్య రాజా రాష్ట్ర సగర అధ్యక్షులు వేగులూరి గిరి కృష్ణాజిల్లా సగర అధ్యక్షులు తాడిశెట్టి వీరస్వామి కోయ ఆనందప్రసాద్ పీత గోపీచంద్ సంఘపు రంగారావు మన్నే వాసు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆహారపు అలవాట్లతో సురక్షితమైన ఆరోగ్యం



**తిరువూరు, ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక) :** పరిశుభ్రమైన ఆహారపు అలవాట్లు, క్రమం తప్పని వ్యాయామంతో ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షుడు వల్లభనేని రవీంద్ర సూచించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా తిరువూరు నాగార్జున కాలేజీలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. జంక్ ఫుడ్స్ జోలికి పోవద్దని, నిల్వ ఉన్న ఆహారాన్ని తీసుకోవద్దని సూచించారు. తాజా కాయగూరలు పళ్ళు ఎక్కువగా తినాలని, నిత్యం ఉదయపు నడక లేదా వ్యాయామంతో మంచి ప్రయోజనాలు ఉన్నాయని రవీంద్ర తెలిపారు. జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, స్థానిక ప్రతినిధులు రాంప్రదీప్, హరికృష్ణ, ఎన్జీవో అసోసియేషన్ తిరువూరు తాలూకా యూనిట్ అధ్యక్షుడు ఎం ప్రకాష్ బాబు, నాగార్జున కళాశాల ప్రిన్సిపల్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## సింహ వాహనంపై శ్రీరామచంద్రమూర్తి

# తేజోవిలాసం



తిరుమల,తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం ఉదయం 8 గంటలకు సింహ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. సింహ రూప దర్శనంతో శక్తులన్నీ చైతన్యవంతమవుతాయి. సోమరితనం నశించి పట్టుదలతో ప్రవర్తించి సర్వత్రా విజయులమై ఆధిపత్యంతో రాణించే స్ఫూర్తి సిద్ధిస్తుంది. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను, నా వాహనమైన సింహం సమాన ప్రయత్నంతో ఉంటామని ఈ సింహ వాహనం ద్వారా స్వామివారు నిరూపిస్తున్నారు. అనంతరం ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంలతో శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరాములవారి ఉత్సవమూర్తులకు అభిషేకం చేశారు.



వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఇఓ నాగరత్న, ఏఇఓ పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, కంకణభట్టర్ సీతారామాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

**-ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి గెలుపొందుతా -టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలకృష్ణ**

**హిందూపురం, ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక):** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండవ రోజు ఎమ్మెల్యే, కూటమి అసెంబ్లీ అభ్యర్థి నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో బిజెపి, జనసేన, టిడిపి నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కూటమి అభ్యర్థి బికె పార్థసారథి, జనసేన జిల్లా అధ్యక్షుడు వరుణ్, స్థానిక బిజెపి అసెంబ్లీ ఇన్చార్జ్ ఆదర్శ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు పట్టుకొమ్మ లాంటి వారిని దీన్ని దృష్టిలో పెట్టుకొని పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలని కోరారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రోత్సాహంతో అసెంబ్లీ ఓటరు దేవుళ్ళ ఆశీర్వాదంతో త్వరలో జరగబోవు ఎన్నికల్లో మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందుతానని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అరాచక పాలన





సాగించిన వైసీపీకి కాలం చెల్లిందని ఇక వచ్చేది ప్రజాభివృద్ధికి పాటుపడే నారా చంద్రబాబు నాయుడు పరిపాలన వస్తుందని తెలిపారు. బిజెపి, జనసేన, టిడిపి కలిసి ఎన్నికల్లో పనిచేయడం రాష్ట్ర ప్రజలకు శుభ పరిణామన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఉంటే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ డాక్టర్ సురేంద్రబాబు, శ్రీనివాసరావు,నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజ్, పరిమళ, డిఈ రమేష్, బాచి,జయప్ప, రంగారెడ్డి,చంద్రమోహన్ యాదవ్,రాఘ వేంద్ర, సతీష్, నెట్టప్ప, బాచి, భారీ ఎత్తున తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### బడుగు బలహీన వర్గాల

## ఆశాజ్యోతి వైయస్ జగన్



**ఆగిరిపల్లి, ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి మండలం నూగండపల్లి, పిన్నమరెడ్డి రెడ్డి ,రాజవరం రాజవరం గొల్లగూడెం గ్రామాల లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజీవి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని, వారి అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నారని, పార్టీలకతీతంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, మరల ఈ సంక్షేమ ఫలాలు అందాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటేసి నూజివీడు శాసనసభ్యుడిగా నన్ను ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించవలసిందిగా కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైయస్సార్సీపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి సంక్షేమం జగనన్న లక్ష్యం

**- హిందూపురం వైసీపీ అభ్యర్థి దీపిక**

**లేపాక్షి,ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక):** సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా లేపాక్షి మండలములోని కంచి సముద్రం, మద్దిపి, బసవన్నపల్లి ,బయన్నపల్లి, మామిడి మాకులపల్లి ,గ్రామాలలో, హిందూపురం నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి టీఎన్ దీపిక ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దీపిక మాట్లాడుతూ మీ ఇంటి ఆడబిడ్డగా, మీ చెల్లిగా, మీ ముందుకు వస్తున్నాను.రెండుసార్లు నందమూరి బాలకృష్ణ గెలిచి ప్రజలకు అందుబాటులో ఉండకుండా హైదరాబాదులోనే ఉంటున్నారని, నేనైతే ఇక్కడ లోకల్ వ్యక్తిని ఏ సమస్య వచ్చినా ఎల్లప్పుడూ మీకు హిందూపురంలోనే అందుబాటులో ఉంటానని, ఒక్కసారి అవకాశం ఇవ్వండి హిందూపురం నియోజకవర్గం రూపురేఖలు మారుస్తానని తెలియజేశారు. పేద ప్రజలకు మేలు చేసే జగనన్న ప్రభుత్వం మళ్లీ వస్తేనే అభివృద్ధి సంక్షేమాలు కొనసాగుతాయని "ప్రతి ఒక్కరి సంక్షేమం జగనన్న లక్ష్యం "అని పేద వర్గాలు బాగుపడాలని లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపి పార్టీ దేనిని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని వాలంటీర్ వ్యవస్థను చేసి చూపించిన ఏకైక ముఖ్యమంత్రి జగనేనని తెలియజేశారు. గతంలో ఇదే కూటమి ప్రభుత్వం 600 హామీలతో ప్రజల ముందుకు మేనిఫెస్టో తీసుకువచ్చారని, అందులోని ఒక పథకాన్ని కూడా అమలు చేయలేదని మేనిఫెస్టో ను చెత్తబుట్టలో



వేసిన ఘనత చంద్రబాబుది అని ఎద్దేవ చేశారు. పిల్లల కోసం అమ్మ ఒడి, రైతుల కోసం రైతు భరోసా, వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళల, కోసం పెన్షన్లు ,మహిళల కోసం ఈ బీసీ నేస్తం ,వైయస్సార్ ఆసరా, పథకాలు అందిస్తున్నామని తెలియజేశారు. ఈ పథకాలన్నీ కొనసాగాలంటే జగనన్న ప్రభుత్వం మళ్ళీ రావాలని, రానున్న ఎన్నికలలో రెండు బటన్లు నొక్కి వైసిపి అసెంబ్లీఅభ్యర్థిగా టీఎన్ దీపికాను పార్లమెంట్ అభ్యర్థిగా శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ ఆదినారాయణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మహేందర్ నాథ్ అగ్రిగోల్డ్ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, సర్పంచులు ఆదినారాయణ, మంజునాథ్ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీటీసీలు చలపతి ,జెకె ప్రభాకర్ మంజునాథ్ మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ



**గూడూరు.ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక):** సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం పట్టణ పరిధిలోని దివ్యాంగులను గుర్తించి ప్రతినెల రెండవ ఆదివారం దివ్యాంగుల భరోసా కార్యక్ర మం ద్వారా దివ్యాంగులకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్ర మం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం డి.ఎన్.అర్ కమ్యూ నిటీ హాల్‌లో దివ్యాంగుల భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం సభ్యుడు ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ సిద్ధారెడ్డి జనార్ధన్ రెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డి దివ్యంగుల భరోసా కార్యక్రమానికి చేయూత అందిస్తున్నారని తెలిపారు. పట్టణంలో ఎప్పటికప్పుడు సర్వే నిర్వహిస్తూ దివ్యాంగులను గుర్తించి వారికి అండగా సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి సేవా సంస్థ సేవలు అభినందనీయం

**- శ్రీ కంటి రామ్మోహన్ రావు**



**గూడూరు.ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక):** వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం,పేదలకు పాదరక్షలు అందజేయడం అభినందనీయమని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ శ్రీకంటి రామ్మోహన్ రావు కొనియాడారు. రెండోపట్టణ పరిధిలోని మాళవ్యానగర్ ప్రాంతంలో స్ఫూర్తి సేవా సమితి అద్వర్యంలో దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.దాత పురుషోత్తం రాజు సహకారంతో పేదలకు పాద రక్షలు అందజేశారు. అలాగే దామోదర్ రాజు వారి మిత్ర బృందం సహకా రంతో పాదచారులకు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి అతిధిగా హాజరైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ శ్రీకంటి రామ్మోహన్ రావు మాట్లాడుతూ... ఎండలు మండుతున్న సమయంలో స్ఫూర్తి సేవా సమితి అద్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమని కొనియాడారు. ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సేవా సంస్థ ప్రతినిధులు బాలక్రిష్ణం రాజు,దామోదర్ రాజు, సత్య నారాయణ రాజు, క్రిష్ణంరాజు, సురేంద్ర, అనీల్ కుమార్ రాజు, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



**గూడూరు.ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గూడూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర భారతి కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు .డాక్టర్లు ఉచితంగా పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం, మంచి పౌష్ఠికాహారం తీసుకోవాలన్నారు.

# వైసీపీ విస్తృత ప్రచారం



**గూడూరు.ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని దివిపాలెం, గాంధీనగర్ ప్రాంతాల్లో గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి మేరిగ మురళీధర్, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి గురుమూర్తి పర్యటించి, ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రం బాగుపడాలన్న, పేదలకు సంక్షేమ పథకాలు చేరాలన్న సీఎం జగన్ తోనే సాధ్యమన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మరలా సీఎంగా జగన్మోహన్ రెడ్డి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ సిపి పార్టీ గుర్తు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించ వలసిందిగా ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్ర మంలో గూడూరు నియోజకవర్గ పరిశీలకులు ఎం.అర్.సి రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షులు మల్లు విజయ్ కుమార్ రెడ్డి రాష్ట్ర వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చేవూరు విజయ మోహన్ రెడ్డి , యద్దల నరేంద్ర రెడ్డి ,గూడూరు రూరల్ మండలం పరిషత్ అధ్యక్షుడు గురవయ్య, కొండూరు సునీల్ రెడ్డి విద్యాసాగర్ ,దివి పాలెం, గాంధీనగర్ వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీల

# ఇరువర్గాల మధ్య ఘర్షణ

**-పోలీసులపై దాడి.... -పోలీసు జీపు ధ్వంసం....**




**హిందూపురం, ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక):** పట్టణంలోని హస్నాబాద్ లోని ముస్లిం స్మశాన వాటిక కభరస్థాన్ వద్ద ప్రార్థనలు చేసే విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. కబ్రస్థాన్‌లోనే శిష్యులతో పాటు ఉండే వలీముల్లా అనే మత గురువు తన శిష్యులను వారి తల్లిదండ్రులకు కూడా కాకుండా చేసి వారిని తాను చెప్పినట్లు చేసేవారిగా తయారు చేసుకున్నాడని ఎప్పటినుండో వివాదం చిల్లరేగుతుంది. కబరస్థాన్‌లో ఓ అడ్వకేట్ తన స్నేహితులతో కలిసి ప్రార్థనలకు శనివారం రాత్రి 12 గంటల సమయంలో హస్నాబాద్ కభరస్థాన్కు వెళ్లగా అక్కడ వలీముల్లా శిష్యగణం ప్యాంట్లు పైకి జరుపుకోవాలని లేకుంటే అక్కడ నుండి వెళ్లిపోవాలని హెచ్చరించారు. దీంతో ఓ అడ్వకేట్ అతని స్నేహితులు తాము హిందూపురం వాసులని మీరు ఎవరు మాకు చెప్పడానికి అనగా ఒకరిపై ఒకరి దాడి చేసుకున్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా ఇరువర్గాలకు నచ్చజెప్పారు. అంతలోనే ఇరు వర్గాలు భారీ స్థాయిలో చేరుకుని ఒకరిపై ఒకరు దాడులు చేసుకునే క్రమంలో ఘర్షణను ఆపడానికి వెళ్లిన పోలీసులపై దాడి చేయడంతో ఏఎస్ఐ రమణ, ఓ కానిస్టేబుల్ షేక్షావలికి,మరో ఇద్దరు స్పెషల్ పార్టీ పోలీసులకు గాయాలు అయ్యాయి. ఈ దాడిలో పోలీస్ జీప్ కూడా ధ్వంసం అయ్యింది. హిందూపురంలోనే బిఎస్ఎఫ్ కేంద్రభద్రత బలగాలు ఉన్న సరైన సమయంలో అధికారులు సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో పోలీసులకు గాయాలయ్యాయని పోలీసుల్లో నైరాశ్యం చోటుచేసుకుంది.

## గ్రేడ్ సంస్థ శేషాద్రికి

# ఘనంగా సన్మానం



**బంగారుపాళ్యం,ఏప్రిల్ 7(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల కేంద్రంలోని గ్రేడ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు ఎస్.శేషాద్రి చేసిన సేవలకు గాను జెర్మనీ యూనివర్సిటీ గౌవర డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది.అందుకుగాను శేషాద్రి,సుమతి దంపతులను నలగాంపల్లి వద్ద గల నందిని హెూటల్ ఫంక్షన్ హాలులో ఆదివారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులు,స్నేహితులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా హాజరైనా డాక్టరు రామకృష్ణ రైజ్ సంస్థ తిరుపతి, బి.జీ. నాయుడు, కోర్ సంస్థ తిరుపతి, బాలకృష్ణమ నాయుడు, తిరుపతి, పద్మనాభ నాయుడు, అమ్మఒడి సంస్థ చిత్తూరు,మునస్వామి సత్యేంద్ర శేఖర్, కుప్పం,డాక్టర్ మాధవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం - ప్రాణ దానంతో సమానం

**- ఎన్.డి. ఏ కూటమి అభ్యర్థి పాశిం సునీల్ కుమార్**



**గూడూరు.ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక):** రక్తదానం-ప్రాణ దానంతో సమానమని ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థి పా శిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం గూడూరు ఆల్ ఇండియా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన రక్తదాన శిబిరాన్ని టీడీపీ ఇంఛార్జి పాశిం సునీల్ కుమార్, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం అల్లు అర్జున్ పుట్టినరోజుని పురస్కరించుకొని రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం అభినందనియమన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, తలసీమియా చిన్నారులు ప్రతి నెల రెండుసార్లు రక్తం ఎక్కించుకోవల్సిన అవసరం ఉందని అలాంటి చిన్నారుల ప్రాణాలు కాపాడేందుకు అల్లు అర్జున్ అభిమానులు చేస్తున్న సేవా కార్యక్రమం అభినందనీయమన్నారు. అనంతరం రక్తదానం చేసిన అసోసియేషన్ సభ్యులను సత్కరించి, సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో పెటేటి చంద్రనీల్, మోహన్, ఇంద్రవర్ధన్, అసోసియేషన్ సభ్యులు శివ, గని, సుమంత్, మణి, కార్తిక్, లోకేష్, ప్రశాంత్, గంగాధర్, దినేష్, క్రాంతి,నాని, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీంలకు రంజాన్ తోఫా పంపిణీ



**గూడూరు.ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక):** మహమ్మదీయాన్ వెల్ఫేర్ నెట్వర్క్ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని మహమ్మదీయాన్ వెల్ఫేర్ నెట్వర్క్ గౌరవాధ్యక్షుడు రియాజ్ అహ్మద్ అన్నారు. గూడూరు పట్టణంలోని షాదీ మందిర్ లో మహమ్మదీయన్ వెల్ఫేర్ నెట్వర్క్ ఆధ్వర్యంలో 170 పేద ముస్లిం కుటుంబాలకు అతిథులు మరియు నెట్వర్క్ సభ్యులు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మదీయాన్ వెల్ఫేర్ నెట్వర్క్ గౌరవాధ్యక్షుడు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ నెట్వర్క్ సభ్యులు పేద ముస్లింలకు అండగానిలుస్తూ అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రధానంగా పేద ముస్లిం పిల్లల చదువులకు ఎంతో సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కాలేషా, అబ్దుల్ రహీం, సయ్యద్ అన్వర్, షేక్ మహబూబ్ బాషా, సయ్యద్ ర ఊఫ్, షేక్ జిలాని భాష, గౌస్ బాషా, ఖాదర్ బాషా, షేక్ జానీ భాష కరీముల్లా, షేక్ నాజర్, సాదిక్, మోబీన్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

పేదల బతుకు మారింది వైఎస్సార్సీపీ వల్లే
పొత్తుల పార్టీలవారు చిత్తు కావడం ఖాయం
కరటంపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే మేకపాటి
ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు,ఏప్రిల్ 7(ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంక్షేమ పాలన అందించాలని, ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ఇలాగే కొనసాగాలంటే మళ్లీ ప్రజలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం కరటంపాడు, సాతానుపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే మేకపాటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలకు వెళ్లిన ఎమ్మెల్యే మేకపాటి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. గడచిన ఐదేళ్లలో జగనన్న అందించిన సుభిక్ష పాలనను ప్రజలకు వివరించి మళ్లీ ఒక్కసారి అవకాశం ఇస్తే ఆ సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు మరిన్ని ప్రజా ఉపయోగకరమైన పనులు చేపడుతారని అన్నారు. ఐదేళ్లుగా ప్రతి నెలా ఒకటో తేదినే పించను అందించామని, దీనిని జీర్ణించుకోలేక ప్రతి పక్ష పార్టీలు వాలంటీర్ల వ్యవస్థ సేవలను అడ్డుకుని పించన్ దారులను కష్టాలకు గురిచేశారన్నారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందచేశారని, ఒక్క కరటంపాడు పంచాయతీ పరిధిలోని రూ. 12.63కోట్ల మేర డీబీటీ, నాన్ డీబీటీ పథకాల ద్వారా అందచేయడం జరిగిందని వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.22 లక్షలు అందచేయధం జరిగిందని అన్నారు. పంచాయతీ పరిధిలో 171 మంది రైతులకు సంబంధించిన సుమారు 140 ఎకరాలకు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించడం జరిగిందని వివరించారు. గత ఐదేళ్ల కాలంలో జగనన్న ఇంతటి సంక్షేమాన్ని అందించారని, రానున్న రోజుల్లో కరటంపాడు పంచాయతీకి చేయబోయే పనులను సైతం ఇప్పుడే తెలుపుతున్నామని అన్నారు. హాల్ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, బస్ షెల్టర్ ఏర్పాటుతో పాటు పంట కాలువకు సిమెంట్ కాంక్రీట్ నిర్మా ణం, శ్మశానానికి మౌళిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులన్నింటిని పూర్తి చేస్తామని వివరించారు. సంక్షేమ సారథి జగనన్నను ఎదుర్కొనేందుకు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ ఒక్కటే పోటి చేయలేక ఒక సినిమా యాక్టర్ ను ముందు తీసుకొచ్చారని, అతనితో కూడా పనికాదని తెలుసుకుని ఢిల్లీకి పరుగెత్తి టిక్కెట్లు అందించి మరీ పొత్తులు పెట్టుకున్నారని, ఇలా పార్టీల పొత్తులతో పడి ప్రజలతో పొత్తు మరచిపోయారని, వారిని ప్రజలందరూ చిత్తుగా ఓడించడం ఖాయమన్నారు. సంక్షేమా భివృద్ధి కోసం జగనన్న ప్రజలతో పొత్తు పెట్టుకున్నారని, రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో పోటి చేస్తున్న వైఎస్సార్సీపీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలన్నారు.

ప్రజలే ఆయన వారధులుగా మారి మరోమారు సారధ్య బాధ్యతలు అప్పగించాలని అన్నారు. ఈ సంద ర్భంగా పలువురు వైఎస్సార్సీపీలో చేరడంతో వారిని పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కరటంపాడు లోని మస్జిదే అక్సాలో ముస్లీం సోదరులతో కలసి ఇఫ్తార్ విందులో పాల్గొ న్న ఎమ్మెల్యే మేకపాటి తొలుత ప్రత్యేక దువా కార్యక్రమంలో పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లీం సోదరులతో కలసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, ముస్లీం సోదరులకు ముందస్తుగానే రంజాన్ మాస శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు.

ఇఫ్తార్ విందులు

## సోదర భావాన్ని పెంపొందిస్తాయి



**హిందూపురం, ఏప్రిల్ 7 (ఆంధ్ర పత్రిక):** రంజాన్ పవిత్ర మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ, ఎంపీ అభ్యర్థి బికె పార్థసారధిల ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు అల్ హిలాల్ పాఠశాలలో పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ అన్ని ప్రాంతాల కంటే భిన్నంగా హిందూపురం ప్రాంతంలో హిందూ, ముస్లింలు ఐక్యమత్యంతో మెలగడం ఎంతో ఆనందదాయకం అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు భగవంతుని మధ్య ఉపవాసాలు చేపట్టడమన్నారు. కులాలు మతాలు వేర్వేరు అయినప్పటికీ భగవంతుడు అందరికీ ఒకటే అన్నారు. భగవంతుడు చెప్పిన భక్తిమార్గంలో పయనిస్తూ ఆపదలో ఉన్న పేదలను ఆదుకునేందుకు కృషి చేయాలన్నారు. అనాదిగా హిందూపురం ప్రాంతంలో తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటున్న ముస్లిం మైనారిటీలు టిడిపి పార్టీని ఆదరించి అభిమానిస్తున్న ఎంతో గర్వకారణమన్నారు. అనంతరం పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింల ఉపవాస దీక్షలను పురస్కరించుకొని ఎమ్మెల్యే బాలకృష్ణ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు తమ వంతు సహకారం అందించాలన్నారు. అనంతరం ముస్లిం పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దువా చేశారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ విందు ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హిందూ, ముస్లింలు ఒకరికొకరు ఆహార పదార్థాలు పండ్లు తినిపించుకొని సంబరంగా ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రావు, టీడీపి నాయకులు సురేంద్ర, పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

కల్లూరుపల్లిలో

## వైసిపి నుండి టిడిపి జనసేనలోకి వలసలు



**బంగారుపాళ్యం-ఏప్రిల్ 7(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని కల్లూరుపల్లి పంచాయతిలోని కల్లూరుపల్లి దళిత వాడలో సుమారు 30 కుటుంబాలు వైసిపి నుండి ఆదివారం మండల టిడిపి కన్వీనర్ ఎన్ పి జయప్రకాష్ నాయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎన్ పి జయచంద్ర నాయుడు,మాజీ జెడ్పిటిసి పి.మహేంద్ర,జనసేన యువత అధ్యక్షుడు ఎ కిషోర్,యూనిట్ ఇంఛార్జిలు ఏ రవి,వేణుగోపాల్ ల ఆధ్వర్యంలో టిడిపి,జనసేన పార్టీలో చేరారు.వారికి నాయకులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ముందుగా టిడిపి జనసేన నాయకులకు మేళతాలతో,బాణా సంచా కాలుస్తూ పూలు చల్లుతూ,కోలాటాలు వేస్తూ ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మమ్మల్ని గ్రామంలోని సొంత వైసిపి నాయకులు మాకు చాలా అన్యాయం చేశారని మాకు ఇక్కడ ఇళ్ల స్థలాలను ఇవ్వకుండా అడ్డుకున్నారని అందుకే ఇక్కడ ఇమడలేక టిడిపి నాయకుల పైన నమ్మకంతో టిడిపిలో చేరామని తెలిపారు.అందుకు ఎన్ పి జయప్రకాష్ నాయుడు మాట్లాడుతూ మీరు మన కూటమి ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులను గెలిపించండి టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన నెల లోపు మీ సమస్యలు అన్నిటిని పరిష్కరించి మీకు టిడిపి,జనసేన పార్టీలు అండగా ఉంటావని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా అమ్ములమ్మ,మునీశ్వరమ్మ,లలితమ్మ,శ్యామల,లక్ష్మమ్మ,సుగుణమ్మ, చంద్రమ్మ,వి ఎం షణ్ముగం,టి.విజయకుమార్,వినాయకం,సి.రఘుపతి,సి.ప్రసాద్,సి.హరిబాబు,కె.భాస్కర్,సి.లోకేష్,సి.కిరణ్,సి.సి.అనిల్కుమార్,కె.తేజ,కె.నందు,వి.చరణ్,సి.వంశీ,సి,రాజేష్,పి.వినాయక,పి.ఢిల్లీ,సి.మునిరత్నం,సి.మురగయ్య,బి.అరుణ్ తదితరులు టిడిపి జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ గౌడ్, తుంబకుప్పం రమేష్,గిరిబాబు,కుప్పాల మురళి,హేమచంద్ర నాయుడు,లోకనాథ నాయుడు, మొగిలి మంజునాథ్ సంక్రాంతిపల్లి హరి,పెరుమాళ్ యాదవ్,గోపాల్ నాయుడు,వెంకటయ్య, శేఖర్,కర్ణ రెడ్డి, వికాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అచ్చ తెలుగు పదం అన్నమయ్య సొంతం



**తిరుపతి, ఏప్రిల్ 7, ఆంధ్రపత్రిక :** శ్రీ తాళ్లపాక అన్నమయ్య ఆనాడు జనబాహుళ్యంలో ఉన్న అచ్చ తెలుగు పదాలతో తిరుమల శ్రీవారిపై వేలాది సంకీర్తనలు రచించారని టీటీడీ శ్రీ వేంకటేశ్వర కల్యాణోత్సవ ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆచార్య చంద్రశేఖర్రెడ్డి పేర్కొన్నారు. శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 521వ వర్ధంతి ఉత్సవాల్లో భాగంగా తిరుపతిలోని అన్నమాచార్య కళా మందిరంలో నిర్వహిస్తున్న సాహితీ సదస్సులు ఆదివారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆచార్య చంద్రశేఖర్రెడ్డి "అన్నమయ్య బాషా సౌందర్యం " అనే అంశంపై ఉపన్య సించారు. ఆనాడు పండితుల భాషగా ఉన్న సంస్కృతాంధ్ర పదాలను కాకుండా, సాధారణ జనం మాట్లాడే భాషతో, రాయలసీమలోని మాండలికాలతో కీర్తనలు రచించినట్టు చెప్పారు. దీన్ని బట్టి అన్నమయ్యను వ్యవహారిక భాషోద్యమానికి ఆద్యుడని భావించవచ్చన్నారు. అన్నమాచార్యులు తెలుగు పద సాహిత్యానికి ఆద్యుడని, ఆయన పద సంపదను భావితరాలకు అందించాలన్నారు. గుంటూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ఆచార్యులు డాక్టర్ నాగరాజ్యలక్ష్మీ "అన్నమయ్య కీర్తనలలో అలంకారాలు " అనే అంశంపై ఉపన్యసిస్తూ, అన్నమయ్య అలంకారాలను 12 రాశులకు ప్రతీకగా విభజించవచ్చని, పద్యానికి పదానికి సమాన గౌరవం ఇచ్చినట్లు తెలిపారు. అన్నమయ్య వాగ్గేయకారులకు, కవులకు భాషా సందేశం, కీర్తనలు, కీర్తన అంశాల విధాన సందేశం, తాత్విక, సంగీత సందేశం ఇచ్చినట్లు చెప్పారు. ఆడవారికి అలంకరణలు ఎలా శోభను ఇస్తాయో, సంకీర్తనల్లో అలంకారాలు అలా శోభ నిస్తాయని తెలిపారు. సంస్కృతం, తెలుగులో ఏ కవి తమ కవిత్వంలో ఆలంకరాలతో వర్ణించలేదని, ఒక్క అన్నమయ్య మాత్రమే తన పద కవిత్వంలో అలంకారాలు ఉపయోగించినట్లు వివరించారు. హైదరాబాద్కు చెందిన ప్రముఖ సాహితీ వేత్త శంకర్ రావు "అన్నమయ్య కీర్తనలు పరిష్కరణ " అనే అంశంపై ఉపన్యసిస్తూ, అన్నమయ్య సాహిత్యాన్ని వేటూరి ప్రభాకర శాస్త్రి, సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి, రాళ్ళపల్లి అనంత కృష్ణ శర్మ, గౌరిపెద్ది రామ సుబ్బశర్మ, డాక్టర్ జగన్నాథ్ రావు తదితరులు రాగిరేకుల్లోని అన్నమయ్య సాహిత్యాన్ని పరిష్కరించి, నేటి గాయకులు పాడుకునే విధంగా అందించినట్లు చెప్పారు. 15వ శతాబ్దం నాటి సాహిత్యాన్ని పరిష్కరించాలంటే, ఆనాటి సాహిత్య చరిత్ర, సంకీర్తనలు పట్టు, అవగాహన ఉండాలన్నారు. కవికి గాయకుడికి పరిష్కార కర్త వారధి లాంటి వారిని వివరించారు. సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు విజయవాడకు చెందిన శ్రీనృత్య కళాంజలివారిచే నృత్య రూపక ప్రదర్శన అందరిని అలరించింది. అంతకుముందు ఉదయం 9 గంటలకు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు శ్రీమతి బుల్లెమ్మ బృందం సంగీత సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ, పుర ప్రజలు పాల్గొన్నారు.

## నేడు వీక్ష స్కూల్ నందు ఉచిత మెడిటేషన్

**తిరుపతి, ఏప్రిల్ 7, ఆంధ్రపత్రిక :** తిరుపతి నగరంలోని బైరాగపట్టెడ ఆర్చ్ వద్దగల "వీక్ష ద విజినరీ స్కూల్" నందు ఈ నెల 8వ సోమవారం సాయంకాలం 6 గంటలకు ఉచిత మెడిటేషన్ క్లాసులు నిర్వహించనున్నట్లు స్కూల్ నిర్వాహకులు తెలిపారు. ఉచిత మెడిటేషన్ క్లాసులకు అన్ని వయుసులవారు పాల్గొనవచ్చునని చెప్పారు. ఈ ఉచిత మెడిటేషన్ క్లాసులకు బ్రహ్మశ్రీ కంచి రఘు రామ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, అలాగే ప్రత్యేక అతిథిగా ఆర్కె గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఫౌండర్, ఛైర్మన్ డాక్టర్ టి.రామకృష్ణారెడ్డి పాల్గొంటారని వీక్ష పాఠశాల అధినేత డాక్టర్ టి రామకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ధ్యానం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని, మానసిక పరిశుభ్రతకు ఇది ఒక ముఖ్యమైన పద్ధతి అని తెలిపారు. ప్రశాంతతతో కూడిన మనస్సు, మంచి ఏకాగ్రత, అవగాహన స్పష్టత, సమాచార అభివృద్ధి, మానసిక నైపుణ్యాలు ధ్యానం వల్ల వృద్ధి చెందుతాయని, మానవుల ప్రతిభ ధ్యానం ద్వారా వికసించడం జరుగుతుందన్నారు. మన మనస్సు ఆందోళన నుండి విముక్తి పొందేలా ప్రశాంతత, శాంతి ధ్యానం వల్ల కలుగుతుందని, ధ్యానంలో వచ్చే ఆనందం ద్వారా మనం ఆనందకరమైన, స్వచ్ఛమైన స్థితిని అనుభవించగలుగుతామని చెప్పారు. ధ్యానం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయి. మానసిక పరిశుభ్రతకు ఇది ఒక ముఖ్యమైన పద్ధతి. ప్రశాంతతతో కూడిన మనస్సు, మంచి ఏకాగ్రత, అవగాహన స్పష్టత, సమాచార అభివృద్ధి, మానసిక నైపుణ్యాలు ధ్యానం వల్ల వృద్ధి చెందుతాయని, మానవుల ప్రతిభ ధ్యానం ద్వారా వికసించడం జరుగుతుంది. ధ్యానం ద్వారా దేహానికి అంతర్గత బలం చేకూరుతుందని తెలిపారు. ప్రముఖ మెడిటేషన్ ట్రైనర్ సీనియర్ పిరమిడ్ మాస్టర్ లక్కు ప్రేమానంద రెడ్డి ఈ ఉచిత మెడిటేషన్ క్లాసులలో మెడిటేషన్ మెళకువులు నేర్పించనున్నారని, కావున ఆసక్తి గల ప్రతి ఒక్కరూ ఉచిత మెడిటేషన్ క్లాసుల నందు పాల్గొని మెడిటేషన్లో మెళకువలు నేర్చుకోవాలని వీక్ష పాఠశాల అధినేత డాక్టర్ టి రామకృష్ణారెడ్డి కోరారు.

## టిడిపి వైపు మాజీ వైసిపి జెడ్పీటీసీ చూపు

**మంత్రాలయం ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక):** మంత్రాలయం మండలంలోని మాజీ జెడ్పీటీసీ టీడీపి లోకి వెళ్తున్నట్లు తెలిసింది. మంత్రాలయం నియోజక వరం సామాజిక సమీకరణలో భాగంగా టీడీపి అధిష్టానం బోయ వాల్మీకి వర్గానికి చెందిన మాధవరం ఎన్ రాఘ వేంద్ర రెడ్డిను తేదేపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించింది. నియోజకవర్గం లో అధిక శాతం బోయలు ఉన్నందున వారికి టీడీపి టికెట్ కేటాయించారు. మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డీ, తేదేపా సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్యా , జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు ముత్తారెడ్డి ఆదివారం మాలపల్లి లో మాజీ జెడ్పీటీసీ ఇంటికి వెళ్ళి తెదేపాలోకి ఆహ్వానించారు. చంద్రబాబు బీసీ లకు టీడీపి టికెట్ ఇచ్చారని మనమందరం బీసీలు ఏకమై మంత్రాలయం నియోజకవర్గంలో టీడీపి గెలిచి చంద్రబాబుకు కానుకగా ఇద్దామని తెలిపారు.అందుకు మాజీ వైసిపి జెడ్పీటీసీ సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ర్యాలీలు




**సోమల, ఏప్రిల్ 7, ఆంధ్ర పత్రిక:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మానవులు పని వత్తిడి వల్ల ఇతర కారణాల వలన తమ ఆరోగ్యం గురించి పట్టించుకోవడం మానేశాడు. అలా నిర్లక్ష్యం చేయడం వలన భవిష్యత్లో తను అనారోగ్యంతో బాధ పడవలే నని తెలిపారు.అంతే కాకుండా సమయానికి ఆహారం తీసుకోక పోవడం ,నిద్రలేమి సమస్యతో ఎంతో మంది బాధ పడుతున్నారు. మానవులు మొదట తన ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసు కోవాలని అన్నారు.మనం ఆరోగ్యంగా ఉంటే కదా మిగిలిన కార్యక్రమాలు చేపట్టవచ్చుఅని అన్నారు.కావున ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం కోసం తగిన సమయంలో తమ తమ అలవాట్లు మార్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు ,ఏ.ఎన్. ఎం.లు సి.హెచ్.ఓ.అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యపుపందిరి వాహనంపై

## భక్తులను కటాక్షించిన శ్రీరామచంద్రమూర్తి

**తిరుపతి, ఏప్రిల్ 7, ఆంధ్రపత్రిక :** తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం రాత్రి 7 గంటలకు ముత్యపుపందిరి వాహనంపై శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారు భక్తులను కటాక్షించారు. గజరాజులు, వృషభాలు, అశ్వాలు ముందు కదులుతుండగా, భజన బృందాలు కోలాటాలు ఆడుతుండగా స్వామివారు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్స్వామి, డెప్యూటీ ఇఓలు గోవింద రాజన్, నాగరత్న, విజిఓ బాలి రెడ్డి, ఎఇఓ పార్థసారధి, సూపరింటెండెంట్ సోమశేఖర్, కంకణభట్టర్ సీతారామాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు చలపతి, సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అందరిని కలుపుకొని

## టిడిపి విజయానికి కృషి చేస్తా..



**వేటపాలెం, ఏప్రిల్ 7,(ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల కార్యకర్తలందరిని కలుపుకొని పార్టీ గెలుపుకు కృషి చేస్తానని చీరాల, పర్చూరు తెలుగుదేశం, జనసేన పార్టీల సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ పొగడ దండ రవికుమార్ అన్నారు. ఆదివారం ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తనకు ఈ అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీరాల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం ఎం కొండయ్య కుమారుడు అమర్నాథ్ పాల్గొన్నారు. వీరిని కార్యకర్తలు దృశ్యాలువాతో సత్కరించి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. అనంతరం అమర్నాథ్ మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో అధిక శాతం టిడిపి జనసేన అభిమానులు ఉన్నారని, గతంలో ఇక్కడ టిడిపి గెలిచిందని, ఈసారి జరిగిన సర్వేల్లో టిడిపి గెలుపుతో ఎం ఎం కొండయ్య చీరాల ఎమ్మెల్యేగా చీరాల పరిసర ప్రాంతాల్లో టెక్స్ టైల్, పర్యాటక రంగం అభివృద్ధికి కృషి చేయబోతున్నారన్నారు. ఈ ప్రాంతంలో అనేకమంది చదువుకున్న నిరుద్యోగులు ఉన్నారని వారి ఉపాధికి రాబోయే కాలంలో అనేక సంస్థలు నిర్మించబోతున్నామన్నారు. కార్యక్రమంలో టీం 99 కోఆర్డినేటర్ ఏడుకొండలు జనసేన మండలాధ్యక్షుడు మార్కండేయులు, పలువురు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మర్రిపాడులో టిడిపి ఆత్మీయ సమావేశం



**మర్రిపాడు,ఏప్రిల్ 7(ఆంధ్రపత్రిక):** మండల కేంద్రంలోని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో టిడిపి మండల అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు అధ్యక్షతనటీడీపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయసమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో వైఫల్యం చెందారన్నారు. రూ 2.70 వేల కోట్ల రూపాయలు నేరుగా అందరి ఖాతాలకు వేస్తున్నామని ప్రతి ఒక్కరూ వైసీపీకి ఓటు వేయాలని ముఖ్యమంత్రి అంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు 89 లక్షల రేషన్ కార్డులు ఇవ్వగా వైసిపి ప్రభుత్వం వాటిని 69 లక్షలకు కుదించారని ఈరేషన్ కార్డులు తొలగించడానికి గల కారణాలను వైసిపి ప్రభుత్వం చెప్పాలన్నారు. టిడిపి హయాంలో రేషన్ కార్డు కలిగిన వారికి బియ్యంతో పాటు 8 రకాల సరుకులు అందజేశారని, వైసిపి ప్రభుత్వం బియ్యానికి పరిమితం చేసిందన్నారు. కేంద్రప్రభుత్వం 5.65 వేల మెట్రిక్ టన్నులు బియ్యాన్ని ఉచితంగా ఇస్తే జగన్ ముద్రించిన కార్డులకు ఇస్తున్నారన్నారు. రైతు భరోసా కింద రైతులకురూ 13500లు ఇస్తామని చెప్పిరూ7500లు ఇస్తూ కేంద్ర ప్రభుత్వం రైతులకు పిఎం కిసాన్ కింద ఇచ్చే రూ 6000 లు కలుపుకుని మొత్తం నేనే ఇస్తున్నానని అనడం సిగ్గుచేటన్నారు. ఇలా పేదలను రైతులను జగన్ మోసం చేస్తున్నారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం వాటా ఇవ్వక 70 పథకాలు రద్దయ్యాయన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సంక్షేమానికి 19 శాతం నిధులు ఖర్చు చేయగా, వైసిపి ప్రభుత్వం 15శాతం నిధులు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ కింద 16 లక్షల మంది పేద విద్యార్థులకు అందించామని, జగన్ ప్రభుత్వం 9 లక్షల మంది విద్యార్థులకు ఇచ్చిందన్నారు. మద్యం తయారు చేసే కంపెనీలకు విజయసాయిరెడ్డి సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అవినాష్ రెడ్డి, మిథున్ రెడ్డి యజమానులుగా ఉండి విషపూరితమైన మద్యము తయారుచేసి పొట్లాదిమంది పేదల బ్రతుకులతో ఆటలాడు కుంటున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి మద్యం వ్యాపారంలో లక్షల కోట్లు దోసుకుంటున్నారన్నారు. బాబాయిని చంపిన వారిని వెంటపెట్టుకొని తిరుగుతున్నారన్నారు. రాష్ట్రాన్ని దోచుకోవడానికి జగన్ అధికారంలోకి వచ్చాడని విమర్శించారు. అధికారాన్ని కాపాడుకు నేందుకు ఒకసారి తండ్రిని మరొకసారి బాబాయ్ గుండెపోటు గొడ్డలిపోటని జగన్ చిత్రీకరించాడని ఎద్దేవా చేశారు. దోపిడి సామ్రాట్ జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపాలని సొంత చెల్లెలు ప్రజలకు నిజాలు తెలియజేసేందుకు బయలుదేరారన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సోమశిల హై లెవెల్ కెనాల్ పనులు పూర్తి చేసి మండల ప్రజలకుసాగుత్రాగునీరు అందిస్తామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కింద 3000 రూపాయలు, ఐదేళ్లలో యువత కు 20 లక్షల మందికి ప్రైవేటు ప్రభుత్వంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ 15వేలు, ఇద్దరు ఆడబిడ్డలు ఉంటే రూ 30000, ముగ్గురు ఉంటేరూ 45వేలు ఇస్తామన్నారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ 20వేలు అందజేస్తామని, ప్రతి మహిళకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. 18 ఏళ్లు దాటిన ప్రతి ఆడబిడ్డకు నెలకురూ 15 వేలు చొప్పున 54 సంవత్సరాల వరకు ఇస్తామ న్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. సబ్ ప్లాన్ నిదుల తో బీసీలను ఆదుకుం టామని , బలహీన వర్గాలవారికి 50 సంవత్సరాలకే పెన్షన్ సౌకర్యం కల్పిస్తామన్నారు. త్వరలో జరగబోయే మహాసంగ్రామం లో మొదటి ఓటు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, తనకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శాంతకుమారి, వైసిపి నాయకులు రవీంద్రారెడ్డి గిరినాయుడు శాఖమూరి నారాయణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి ఇద్దరు బాలురు మృతి



**సదుం, ఏప్రిల్ 07 (ఆంధ్ర పత్రిక) :** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజక వర్గంలోని సదుం మండలంకి చెందిన ఇద్దరు బాలురు ఈతకు వెళ్లి మృతి చెందారు. సదుం మండలం చెరుకువారి పల్లి గ్రామానికి చెందిన శరవణ వ్యాపారనిమిత్తం సదుంలో తమ కుటుంబంతో నివాసం వుంటున్నారు. ఆయన కుమారులు ఇద్దరు అభినాష్ (14), అశ్విన్ (13)లు ఆదివారం మధ్యాహ్నం సదుం నడిగడ్డ మార్గ మధ్యలోని రఘుపతి నాయన చెరువులో ఈతకు వెళ్లారు. చెరువులో దిగి ఈత రాకపోవడంతో మునిగి పోయి చనిపోయారు. దగ్గరలో ఉన్న స్థానికులు గమనించి కాపాడడం కోసం ప్రయత్నిచారు అప్పటికే మృతి చెందారు. వారి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహాలను సదుం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం సదుం ఎస్సై మారుతి సిబ్బంది పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

### జర్నలిస్టుల సమస్యలను

# ఎన్నికల మ్యానిఫెస్టోల్లో చేర్చాలి

**ఐజేయు కార్యదర్శి డి.సోమసుందర్ !**

**నరసాపురం(మొగల్తూరు), ఏప్రిల్ 7(ఆంధ్రపత్రిక):** వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమానికి ఒక సమగ్ర ప్రణాళికను ప్రకటించాలని , జర్నలిస్టుల డిమాండ్లను ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలని ఐ.జే.యు. జాతీయకార్యదర్శి డి.సోమసుందర్ వివిధ రాజకీయ పక్షాల నేతలకు విజ్ఞప్తి చేశారు. ఏ.పి.యు.డబ్ల్యూ.జే. పశ్చిమ గోదావరి జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.మార్టేరు రెడ్డి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన సమావేశానికి యూనియన్ జిల్లా అధ్యక్షుడు వి.ఎస్.సాయిబాబా అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.సోమసుందర్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు చిరకాలంగా ఎదుర్కుంటున్న సమస్యలపై రూపొందించిన 15 అంశాల జర్నలిస్ట్ మేనిఫెస్టోను రాష్ట్రంలోని వివిధ రాజకీయ పక్షాల అగ్రనేతలకు అందచేసామని , వాటిని ఎన్నికల ప్రణాళికలో చేర్చాలని కోరామని తెలిపారు. వారంతా సానుకూలంగా స్పందించారని తెలిపారు. రాష్ట్రంలో ప్రింట్ ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న వేలాదిమంది వర్కింగ్ జర్నలిస్టులకు వృత్తిభద్రత, వేతన భద్రత కల్పించాలని, జర్నలిస్టుల భద్రతకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని, పనిచేస్తున్న పాత్రికేయులు అందరికీ అక్రెడిటేషన్ సదుపాయం కల్పించాలని, వారి సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అమలులో ఉన్న జర్నలిస్ట్ సంక్షేమ నిధిపథకాన్ని పునరుద్ధరించాలని, వయోధిక పాత్రికేయులకు పింఛను ఇవ్వాలని, వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమును పటిష్టం చేయాలని, జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని జర్నలిస్ట్ మానిఫెస్టోలో కోరామన్నారు. జర్నలిస్టుల సమస్యల




పరిష్కారం కోసం ఏ ఏ పార్టీలు ముందుకు వస్తాయో చూడాలని అన్నారు. ఎన్నికల అనంతరం ఎవరు అధికారంలోకి వచ్చినా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడానికి సిద్ధంగా ఉండాలని సోమసుందర్ పిలుపు ఇచ్చారు.యూనియన్ జిల్లా అధ్యక్షుడు వి.ఎస్. సాయిబాబా మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి వాటి పరిష్కారానికి తమవంతు కృషి చేస్తున్నామని అన్నారు. జర్నలిస్టుల మధ్య ఐక్యత అవసరమని అన్నారు.సంఘాన్ని జిల్లాలో పటిష్టం చేయాలని కోరారు.యూనియన్ జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల తరుణంలో పాత్రికేయులు విధినిర్వహణలో వివాదాలకు తావు లేకుండా కవరేజ్ చేయాలని కోరారు. విధినిర్వహణలో ఉన్న పాత్రికేయులపై తరచూ దాడులు జరుగుతున్నాయని, ఎన్నికల సమయంలో దాడులు జరగకుండా పాత్రికేయులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సమాజంలో వివిధ వర్గాల మధ్య రాజకీయ పక్షాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తకుండా వార్తా రచన ఉండాలన్నారు.ఐ.జే.యు. జాతీయ కౌన్సిల్ సభ్యులు బెల్లంకొండ బుచ్చిబాబు మాట్లాడుతూ వార్తల నాణ్యత, పాత్రికేయుని నైపుణ్యం, నిబద్ధత కు సమాజంలో గౌరవం ఉంటుందని, వృత్తి విలువలతో పాత్రికేయులు పనిచేయాలని కోరారు. వృత్తిపరమైన ట్రేడ్ యూనియన్‌గా ఏ.పి.యు.డబ్ల్యు.జే. పనిచేస్తున్నదని,ఆర్భాటాలకు, హడావుడికి దూరంగా యూనియన్ బాధ్యులు పని చేయాలని కోరారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యర్రంశెట్టి గిరిజాపతి మాట్లాడుతూ ఒకప్పుడు పత్రికారంగానికి సమాజంలో మంచి గౌరవం ఉండేదని, నాటి పాత్రికేయుల కృషిని స్ఫూర్తిగా తీసుకుని యువ పాత్రికేయులు వృత్తిలో రాణించాలని కోరారు. యూనియన్ జిల్లా కోశాధికారి ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఏప్రిల్ నెలాఖరులోగా జిల్లాలో సభ్యత్వం పూర్తి చేయాలని, జిల్లా స్క్రూటినీ కమిటీ పరిశీలన తర్వాత సభ్యత్వ జాబితాను ఖరారు చేసి రాష్ట్ర కమిటీకి పంపుతామని అన్నారు. సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జక్కంశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి పులవర్తి నరసింహారావు, చిన్న మధ్యతరహా పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు కాగిత సూర్యనారాయణ, కార్యదర్శి పి.ఏడుకొండలు, జిల్లా యూనియన్ ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ, తదితరులు మాట్లాడారు.ఏప్రిల్ నెలాఖరు లోగా యూనియన్ సభ్యత్వాన్ని పూర్తి చేయాలని, నరసాపురం సార్వత్రిక ఎన్నికల అనంతరం జూన్ లో పాత్రికేయులకు వృత్తి నైపుణ్యం పెంచేందుకు శిక్షణా తరగతులు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఇజ్రాయిల్, ఆచంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్‌తో పాటు అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం జర్నలిస్టు ప్రతి నిధులకు ఘనంగా సత్కరించి అభినందించారు.

### వడదెబ్బ బారినపడకుండా

# జాగ్రత్తలు పాటించండి

**విజయవాడ, ఏప్రిల్ 7(ఆంధ్రపత్రిక):** వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదివారం ఓ ప్రకటనలో సూచించారు. పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నందున ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని.. ఎండ తీవ్రతకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. పంచాయతీరాజ్, మునిసిపల్, గ్రామీణనీటిసరఫరా, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులు సమన్వయంతో



వ్యవహరిస్తూ ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. చలివేంద్రాలు సజావుగా పనిచేసేలా చూడాలన్నారు. అవసరమైతే అదనంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. చిన్నారులు, గర్భిణులు, వయోవృద్ధులు తదితరుల విషయంలో ప్రత్యేక జాగ్రతలు పాటించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది, ఏఎన్ఎం, ఆశాలు సమన్వయతో పనిచేస్తూ అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన ఆరోగ్య సేవలు అందేలా చూడాలన్నారు. వడదెబ్బ తగలకుండా నీరు, పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని.. తేలికైన కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. రోజులో కనీసం 15 గ్లాసుల నీళ్లు తాగాలని..

పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ ఆహారం తక్కువ మోతాదులో ఎక్కువసార్లు తీసుకోవాలన్నారు. ఎండలో బయట కు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ వంటివి ఉపయోగించాలన్నారు. తలనొప్పి, తల తిరగడం, తీవ్రమైన జ్వరం, మత్తు నిద్ర, కలవరింతలు, ఫిట్స్, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితి వంటివి వడదెబ్బ లక్షణాలని వివరించారు. ఒకవేళ వడదెబ్బకు గురైతే ప్రాథమిక చికిత్సగా వ్యక్తిని నీడ ఉండే ప్రదేశానికి చేర్చి.. చల్లని గాలి తగిలేలా చూడాలన్నారు. ఉప్పు కలిపిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజు ద్రావణం లేదా ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణాన్ని (ఓఆర్ఎస్) తాగించాలన్నారు. వడదెబ్బ తగిలి అపస్మారక పరిస్థితిలో ఉన్న రోగికి నీరు తాగించకూడదని వీలైనంత త్వరగా సమీప ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. వడదెబ్బను తేలిగ్గా తీసుకోవద్దని.. చిన్న చిన్న జాగ్రత్తలే ప్రాణాలకు పెద్ద రక్షణగా నిలుస్తాయని కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు.

### మరో రెండు నెలల్లో

# బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం



**గన్నవరం,ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక):** మరో రెండు నెలల్లో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురానున్నట్లు గన్నవరం నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావ్ సతీమణి జ్ఞానేశ్వరి తెలిపారు. స్థానిక శ్రీనగర్ కాలనీలో ఆదివారం సాయంత్రం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింకి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి తన భర్త వెంకట్రావ్ చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంచిపెట్టారు.

ఈ సందర్భంగా టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టబోయే పలు సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలపై దాడుల అధికమయ్యాయని వీటినిరికట్టేందుకు ప్రత్యేక చట్టాన్ని రూపొందిస్తామని ఇప్పటికే చంద్రబాబునాయుడు హామీ ఇచ్చిన సంగతి గుర్తు చేశారు. గన్నవరంలో బహుళజాతి ఐటి కంపెనీలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం టౌన్ అధ్యక్షుడు జస్థి శ్రీధర్, ఎంపీటీసీలు కొమ్మరాజు సుధీర్, పడమట రంగారావు, మద్దినేని వెంకటేశ్వరావు, పాలడుగు నాని, గూడపాటి తులసీమోహన్, జస్థి మురళి కృష్ణ, అల్లూరి రాజేష్, మేడసాని రామకృష్ణ, వాటుగూటి మురళి,షేక్ రఫీ, మండవ రమ్యకృష్ణ, మండవ లక్ష్మి, ఆళ్ళ దామయంతి, దేవినేని సులోచన, తదితరులు పాల్గొన్నారు.

### ఇనుగంటివారి పేట గ్రామంలో ఇఫ్తార్ విందులో

# పాల్గొన్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**సీతానగరం,ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక):** ఇనుగంటివారి పేట గ్రామంలో జరిగిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా రాజానగరం నియోజవర్గ వైకాపా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పాల్గొన్నారు. ముస్లింలకు రంజాన మాసం పవిత్రమైందని మత గురువులు ఈ సందర్భంగా తెలియజేశారు. పవిత్ర రంజాన మాసం సందర్భంగా ఇనుగంటివారిపేట గ్రామం నందు ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ విందుకు ముస్లిం



సోదరులు అధిక సంఖ్యలో హాజరై ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ రంజాన మాసంలో సోదరులు కఠోర నియమా లతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు. ఈ ప్రార్థనలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఇఫ్తార్ విందు సోదరభావం పెంపొంది లౌకిక విలువలు కాపాడుతూ దేశంలో ఉన్న ప్రజల మధ్య ఐక్యతాభావం పెంచుతుందన్నారు. చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే జక్కంపూడి రంజాన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యం శ్రీరామచంద్రమూర్తి, వైస్ ఎంపీపీ సత్యం మదన్మోహన్ బాబు,షేక్ ఇబ్రహీం,షేక్ కరీం,మండల కో కన్వీనర్ కరుటూరి హరిబాబు,చల్లమళ్ళు సుజీరాజు,కొంచా చంద్ర భాస్కరరావు,పెందుర్తి దేవదాసు,పలువురు ముస్లిం పెద్దలు, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీరు రావాల్సిందే..!!

**మైలవరం, ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక):** మీరు రావాల్సిందే, పార్టీలో చురుకుగా పాల్గొనాల్సిందే, మైలవరం అభ్యర్థి సర్నాల తిరుపతిరావు విజయంలో మీరు భాగస్వాములు కావాల్సిందే అంటూ మైలవరం ఎఎంసి మాజీ చైర్మన్, మైలవరం మండల వైఎస్సార్సీపీ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పామర్తి శ్రీనివాసరావుతో మైలవరం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కర్ర హర్షవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం రాత్రి ఆయన పామర్తి శ్రీనివాసరావు కార్యాలయంలో ఆయనతో మరోమారు భేటీ అయ్యారు. మైలవరం



సీటును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకునే పరిస్థితిలో లేరని, ఈ సీటుపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారని, ఈ నేపథ్యంలో ఈ సీటు గెలుపులో మీ పాత్ర తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ప్రత్యేక ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. గతంలో పార్టీ అభివృద్ధి కోసం మీరు చేసిన సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి ప్రత్యేకంగా తమను పంపించడం జరిగిందని వారు పేర్కొన్నారు. మీ నిజాయితీ, నిబద్ధత మేము గుర్తించాం, అందుకే పలుమార్లు మీతో భేటీ అవుతున్నాం, ఎట్టి పరిస్థితుల్లోనూ మీరు పార్టీలో చురుకుగా పాల్గొనాల్సిందే, మీ సేవలు పార్టీకి ఎంతో అవసరం, పార్టీ అభ్యర్థి గెలుపులో మీరు కీలక పాత్ర పోషించాలి అంటూ పామర్తిపై హర్షవర్ధన్ రెడ్డి తీవ్ర ఒత్తిడి పెంచారు. పార్టీలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, రాబోయే రోజుల్లో పార్టీలో జరిగే పరిణామాల పట్ల తాను అసంతృప్తితో ఉన్నట్లు పామర్తి చెప్పారు. అన్నిటినీ ప్రక్షాళన చేద్దామని అందుకు మీ సహకారం ఎంతో అవసరం అని హర్షవర్ధన్ రెడ్డి ఆయనకు సూచిం చారు. పార్టీలో పదవులను అనుభవించి పార్టీకి ద్రోహం చేసి వెళ్లిపోయిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మళ్లీ గెలవడానికి వీల్లేదంటూ పార్టీ హై కమాండ్ గట్టి నిర్ణయంతో ఉందని, ఈ నేపథ్యంలో పార్టీలో అన్ని వర్గాలను, అందరు నేతలను కలుపుకొని పోయే అవసరం ఉందని, అందుకు మీ సహకారం ఎంతో అవసరం అని హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మీరు రావాల్సిందేనని పార్టీ ఆదేశాల మేరకు అవసరమైతే మళ్లీ మళ్లీ వస్తామని ఎట్టి పరిస్థితులలోనూ పార్టీలో మీ పాత్ర ప్రముఖంగా ఉండే విధంగా ఎన్ని ప్రయత్నాలు అయినా చేస్తామని ఆయన స్పష్టం చేశారు. దీంతో పామర్తి సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. పామర్తి పార్టీలో చురుకుగా పాల్గొన్నట్లయితే కొన్ని వర్గాలు ఏకతాటిపై నడవటంతో పాటు పార్టీకి దగ్గర అవడం, మైలవరం, జి కొండూరు, రెడ్డిగూడెం మండలాలలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో పామర్తి వస్తే తమ ఆటలు సాగవని మరికొందరు ఆయన రాకను అడ్డుకునే వారు కూడా లేకపోలేదు. అయితే ప్రత్యేక పరిశీలకు నిగా విచ్చేసిన హర్షవర్ధన్ రెడ్డి మాత్రం వీటన్నిటిని లెక్కచేయకుండా పార్టీ ప్రక్షాళనే ధ్యేయంగా పామర్తిని పార్టీలోకి చురుకుగా పాల్గొనే విధంగా తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

### ప్రకటనకే పరిమితమైన

# పేపరురహిత కార్యాలయం..

**వర్కు అంతా కంప్యూటర్లలోనే.....కమీషన్లకోసం పేపరురీమ్స్ కొనుగోలు..**
**అవసరం లేకపోయినా స్టోర్‌లో గుట్టల కొద్దీ పేపరు కట్టలు..**
**అసలు ఇండెంట్ పెట్టింది ఎవరు..**
**ఉపాధి మరియు శిక్షణ శాఖలో రోజురోజుకూ బయటపడుతున్న అవినీతి భాగోతాలు,**
**చక్రం తిప్పుతున్న ఆర్‌డిడిలు..**

**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 7(ఆంధ్రపత్రిక):** ఉపాధి మరియు శిక్షణా సంస్థకు చెందిన ప్రధాన కార్యాలయం (విజయవాడ) లో రోజురోజుకూ అక్రమాలు, అవినీతి భాగోతాలు బయటపడుతూనే ఉన్నాయి. ఈ శాఖలో పనిచేస్తున్న రీజనల్ డిప్యూటీ డైరెక్టర్లు రూల్స్‌కి వ్యతిరేకంగా డిప్యూటేషన్ల ప్రక్రియ నిర్వహించడం వంటి అనేక అంశాలు ఆలస్యంగా వెలుగు చూస్తున్నాయి. నిన్న, మొన్నటి వరకూ డిప్యూటేషన్లు, అక్రమ పదోన్నతులు, బదిలీ వెలుగుచూడగా నిన్న అధికారులు అనధికారికంగా వినియోగిస్తున్న వాహనాలు విషయం బయటపడుతుంది. ఇప్పుడు లెక్కకు మించిన పేపర్ రీమ్స్ కొనుగోలు బయటపడుతుంది.. వేగవంతంగా మారుతున్న ఆధునిక కంప్యూటర్ (డిజిటల్) యుగం మనం కూడా మారుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలనే గవర్నమెంట్ ఒకవైపు ప్రభుత్వ కార్యాలయాలన్నింటికి ఈ- ఆఫీసులుగా మార్చి పేపరు రహితంగా పాలన సాగాలని ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో కంప్యూరట్లను ఏర్పాటుచేసింది. అయితే దీనికి భిన్నంగా ఉపాధి మరియు శిక్షణా సంస్థకు చెందిన విజయవాడలోని డైరెక్టరేట్ కార్యాలయంలో లారీల కొద్దీ పేపర్ రీమ్స్ నిల్వ ఉండటంపైనా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కొన్న పేపరు రీమ్స్‌కి అసలు బడ్జెట్ ఎక్కడ నుండి మీట్ అయ్యారనే సందేహాలు కలుగుతున్నాయి. ఉపాధి మరియు శిక్షణా సంస్థ పూర్తిగా అంటే నూరుశాతం ఈ-కార్యాలయంగా మార్చమని ప్రభుత్వం ఆదేశాలు కూడా జారీచేసింది. అయితే ఇలాంటి ఆదేశాలను బేఖాతరు చేసి పేపరు కొలుగోలు చేశారంటే ఉన్నతాధికారుల పర్యవేక్షణపైనా పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ఈ-కార్యాలయం వల్ల ఎటువంటి స్వప్రయోజనం కలగదని గ్రహించిన ఉన్నతాధికారులు ఉదాశీనత, నిర్లక్ష్యవైఖరి కారణంగానే ఈ-ఆఫీసు విధానానికి స్వస్తి పలికి మాన్యువల్‌గా విధానంలోనే అంటే పాతపద్ధతిలోనే కొనసాగిస్తున్నారంటే ఉన్నతాధికారులు నిర్లక్షవైఖరికి అద్దంపడుతుంది. ఈ-ఆఫీసులో ఫైల్స్ రన్ చేస్తే అది శాశ్వత ప్రాతిపదికన పారదర్శకత కలిగి ఏ అధికారి, ఏ సమయంలో ఏ పనిచేశారనే అంశాలు శాశ్వతంగా రికార్డై ఉంటుంది. తద్వారా ఆయా పని వివరాలు ఎప్పుడు కావలిస్తే అప్పుడు తెలుసుకునే అవకాశం ఏర్పడుతుంది. ఒకవేళ ఏ సమయంలోనైనా ఏ అధికారిపైన అయినా అభియోగాలు ఎదురైతే డిజిటల్లో పొందుపర్చిన ఆధారాలతో పూర్తి విషయాలను వెలిగితీసి నిజానిజాలను నిగ్గుతేల్చుడానికి ఉపయోగపడుతుంది. పారదర్శకత, అక్కౌంట్‌బులిటీ, పర్మినెంట్ రికార్డులుగా ఒక్క ఈ-ఆఫీసులోనే సాధ్యపడుతుంది. అయితే ఇలాంటి అవకాశాలు లేకుండా ఉండేందుకు పేపరు రహిత ప్రక్రియకు అధికారులే తెరదించి తిరిగి పాతపద్ధతిలోనే పేపరు పద్ధతినే కొందరు అధికారులు కొరుతున్నారంటే వాళ్లు చేసిన అవినీతి ఏ దశలోనూ బయటపడదనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు స్పష్టమౌతుంది. అయితే కొందరు ఉన్నతాది, కారులు చేస్తున్న అవినీతి, అక్రమాలకు రికార్డు ఎవిడెన్స్ లేకుండా చేయడానికి ఇప్పటికీ కూడా పేపర్లతోనే ప్రయాణం చేస్తున్నారు. వాస్తవానికి ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా ఎ నుండి హెచ్ వరకూ సెక్షను అనేవి ఉండటం పరిపాటి. ఎ అంటే అక్కౌంట్స్‌గా, సి అంటే ఎస్టాబ్లిష్‌మెంట్, డి అంటే ట్రైనింగ్, ఈ అంటే స్టోర్స్, ఎఫ్ అంటే అప్రంటీస్, హెచ్ అంటే విజిలెన్స్ జి అంటే జనరల్ అడ్మినిస్రేషన్ సెక్షను ఉంటాయి. వీటితో పాటు కమీషనర్, ప్రిన్సిపాల్ సెక్రటరీ, అడిషనల్ కమీషనర్లకు పేషీలు ఉంటాయి. అయితే ప్రభుత్వ పరంగా ఏదైనా వస్తువు కొనుగోలు చేయాలంటే ఆయా సెక్షన్ల నుండి ఏఏ వస్తువు లు కావాలో ముందస్థుగా రిక్విజేషన్ (ఇండెంట్) పెట్టాల్సి ఉంటుంది. రిక్విజేషన్‌ల్లోని అంశా లను, ఐటెమ్స్‌ని కొనుగోలు చేసేముందు వాటి బడ్జెట్‌ని అంచనావేసి ఉన్నతాధికారులకు నివేదిస్తారు. వారి నుండి అనుమతులు లభించిన తరువాత కొనుగోలు చేయడానికి టెండర్ ప్రక్రియకు వెళతారు. టెండర్లు ఒకే అనుకున్నతరువాత సదరు వస్తువులను కొనుగోలు చేశారు.



వస్తువు కొనుగోలు చేసిన కార్యాలయానికి చేరుకున్న తరువాత ఆయా వస్తువులను ఏ సెక్షన్లు వారు రిక్విజేషన్ పెట్టారో ఆయా సెక్షన్లకు డెలివరీ చేస్తారు. అయితే ఉపాధి మరియు శిక్షణా సంస్థకు చెందిన డెరెక్టరేట్‌లోని హెచ్‌వోడిలో లారీల కొద్దీ పేపరు రీమ్స్‌ను 2023-24 సంవత్సరంలో ఎందుకు కొన్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకవైపు ఈ-కార్యాలయం కొనసాగుతుంటే విజయవాడలోని ఉపాధి మరియు శిక్షణా సంస్థకు చెందిన డెరెక్టరేట్‌లోని హెచ్‌వోడిలో లారీల కొద్దీ పేపరు రీమ్ ఎలా వచ్చాయనే అంశంపై పలు అనుమానాలు వ్యక్తంఅవతున్నాయి. అసలు ఏఏ సెక్షన్ల వారు రిక్విజేషన్ పెట్టారో ఇప్పటికీ స్పష్టత లేకుండా ఉందంటే ఉన్తనాధికారులు ఏ స్థాయిలో అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉపాధి మరియు శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ జిల్లాల్లోనూ ప్రభుత్వ ఐటిఐలు ఉన్నాయి. అయితే ఈ ఐటిఐలకు ఏదైనా ఐటెమ్స్‌ని కొనుగోలు చేయాలంటే ఆయా ఐటిఐ పరిధిలోనే బడ్జెట్‌ని బట్టి కొనుగోలు చేస్తారు. అయితే విజయవాడల లోని ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ డైరెక్టరేట్‌లో కనిపిస్తున్న పేపరు రీమ్స్



కేవలం డైరెక్టరేట్‌లో మాత్రమే తప్ప ఇతర ఐటిఐలకు వెళ్ళే అవకాసం లేదని కొందరు ఉన్నతాధికారులు చెబుతున్నారు. అసలు ప్రభుత్వ కార్యాలయంలో పేపరు రహిత పాలక జరుగుతుంటే దీనికి భిన్నంగా పేపరు రీమ్స్ భారీగా కొనుగోలు చేశారంటే ఉన్నతాధికారులు చేతివాటం ఏ స్థాయిలో ఉందోనంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.



హైదరాబాద్‌లోని కూకట్ పల్లిలో బి.ఆర్. అంబేద్కర్ బాలా నగర్ మెట్రో స్టేషన్ ప్రక్కన ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్స్ టి.డి.పి ప్రొఫెషనల్ వింగ్-తెలుగు యువత ఏర్పాటు చేసిన కొండపి నియోజకవర్గ వివిధ రంగాల వృత్తి నిపుణుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కొండపి శాసనసభ అభ్యర్థి డోల బాల వీరాంజనేయ స్వామి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువనాయకులు మాగుంట రాఘవ రెడ్డి, యువ నాయకులు దామచర్ల సత్య, తేజస్విని పొడపాటి మరియు తదితర నాయకులు, ఐ.టి రంగ ఉద్యోగస్తులు మరియు పలువురు టిడిపి అభిమానులు పాల్గొన్నారు





# ప్రతి ఫిర్యాదుపైనా ప్రత్యేక దృష్టి

- 964 ఫిర్యాదులకు 949 ఫిర్యాదుల పరిష్కారం
- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**విజయవాడ, ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక):** జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఓటర్ హెల్ప్‌లైన్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీసెస్ పోర్టల్ (ఎన్‌జీఎస్‌పీ) తదితర మార్గాల ద్వారా 964 ఫిర్యాదులు రాగా వీటిలో 949 ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ పూర్తయిందని, మిగిలినవి పురోగతిలో ఉన్నాయని కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఓటరు హెల్ప్‌లైన్ (1950) ద్వారా 124 ఫిర్యాదులు రాగా అన్నింటిని పరిష్కరించినట్లు వెల్లడించారు. ఎన్‌జీఎస్‌పీ ద్వారా 305 ఫిర్యాదులు రాగా 304 ఫిర్యాదులను పరిష్కరించినట్లు తెలిపారు. అదే విధంగా వాట్సాప్ నంబరు (9154970454) ద్వారా 21 ఫిర్యాదులు రాగా 20 ఫిర్యాదులు, కాల్ సెంటర్ (0866-2570051) ద్వారా 21 ఫిర్యాదులు రాగా 21 ఫిర్యాదులను పరిష్కరించినట్లు తెలిపా రు. కంప్లయింట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (సీఎంఎ స్) ద్వారా 42 ఫిర్యాదులు రాగా 39 ఫిర్యాదుల ను, సీఈవో మెయిల్స్ ద్వారా 13 ఫిర్యాదులు రాగా 9 ఫిర్యాదులను పరిష్కరించినట్లు తెలిపారు. సీ-విజిల్ యాప్ ద్వారా 389 ఫిర్యాదులు రాగా వాటిని క్షుణ్నంగా పరిశీలించి అన్నింటిని పరిష్క రించినట్లు వెల్లడించారు. తిరువూరు నియోజ కవర్గానికి సంబంధించి 50 సీ-విజిల్ ఫిర్యాదు లురాగా.. విజయవాడ పశ్చిమకు సంబంధించి 6, విజయవాడ సెంట్రల్‌కు సంబంధించి 47, విజయవాడ తూర్పునకు సంబంధించి 70, మైలవరంకు సంబంధించి 18, నందిగామకు సంబంధించి 107, జగ్గయ్యపేట నియోజకవర్గా నికి సంబంధించి 87 ఫిర్యాదులు, ఇతర పోలింగ్ స్టేషన్ల పరిధి నుంచి 4 ఫిర్యాదులు వచ్చినట్లు వివరించారు. 49 ప్రతికూల వార్తలకు సంబంధిం చి 43 అంశాలపై తగిన చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ప్రతి ఫిర్యాదుపైనా ప్రత్యేకంగా దృష్టిసారించి నాణ్యతతో పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.



వైఎస్సార్ కాలనీలో నూతన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన విజయవాడ ఎంపీ కేశినేని నాని

వేలాదిగా పాల్గొన్న నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

# ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పని చేయాలి

**మైలవరం, ఏప్రిల్ 7: (ఆంధ్రపత్రిక):** మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలో ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైలవరం నియోజకవర్గ శాసన సభ అభ్యర్థి సర్నాల తిరుపతిరావుతో కలసి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని నాని ప్రారంభించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీకి చెందిన వందనాలు మరియు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసినేని నాని, శర్మాల తిరుపతిరావు మాట్లా డుతూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలియజేశారు.వైయస్సార్సీపి జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త నాయ కులు కలిసికట్టుగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ వైయస్సార్ సిపి పరిశీలకులు అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, కర్ర హర్షవర్ధన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.




తీవ్ర ఎండల కారణంగా దుస్తులు కప్పుకొని వెళ్తున్న ప్రజలు

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్



# శ్రీవారి సేవలో సీఎస్

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి



**తిరుమల,ఏప్రిల్ (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేపట్టారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలను ఇఓ ఎవి.ధర్మా రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఓ లోకనాథం, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ అభివృద్దే నా ధ్యేయం

కేశినేని చిన్ని, సుజనాచౌదరి ఉద్ఘాటన

రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థి విజయం ఖాయం:కొణిజేటి రమేష్



**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 7, (ఆంధ్రపత్రిక):**విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని తెలుగుదేశం విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాద్ (చిన్ని),విజయవాడ పశ్చిమ బిజెపి అభ్యర్థి వై.సుజనా చౌదరి ఉద్ఘాటించారు. ఆదివారం వన్‌టౌన్‌లో తెలుగుదేశం నాయకులు కొణిజేటి రమేష్ స్వగృహం వద్ద నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో కేశినేని చిన్ని ,సుజనా చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొణిజేటి రమేష్ ఆధ్వర్యంలో అభ్యర్థులు ఇరువురికి వేద పండితులు వేద మంత్రాల మధ్య ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సుజనా చౌదరి మాట్లాడుతూ తనకు ఢిల్లీలో ఉన్న పరిచయాలతో విజయవాడ నగరాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. టిడిపి నాయకులు కొణిజేటి రమేష్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి, బిజెపి అభ్యర్థుల విజయం ఖాయమని అన్నారు. టిడిపి వాణిజ్య విభాగం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు రాజు సోలంకి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి ఘనవిజయం సాధించడం ఖాయమని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పిళ్ళా సుదర్శన్ రావు, అమరా గోపాల కృష్ణ,ఈది సాంబశివరావు, ఈది సూరిబాబు, బిజెపి నాయకులు అడ్డూరి శ్రీరామ్, పొట్టి శ్రీహరి, బోగవల్లి శ్రీధర్, బి.శివకుమార్ పట్నాయక్, అవ్వారు బుల్లబ్బాయి, ఎన్.ప్రభుకుమార్ పాల్గొన్నారు.



# పాత ఇసుక విధానంతో నిర్మాణ రంగానికి గతవైభవం

మంగళగిరిలో కన్ స్ట్రక్షన్ అకాడమీ ఏర్పాటు చేస్తాం

బైక్ మెకానిక్‌లకు ఆధునాతన వాహనాలపై శిక్షణ

బైక్ మెకానిక్‌లు, ఇసుక కార్మికులతో నారా లోకేష్ భేటీ

**ఉండవల్లి. ఏప్రిల్ 7 (ఆంధ్రపత్రిక):** రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్మాణ కార్మికులకు మెరుగైన శిక్షణ కోసం మంగళగిరిలో కన్ స్ట్రక్షన్ అకాడమీ ఏర్పాటుచేస్తామని యువనేత నారా లోకేష్ చెప్పారు. మంగళగిరి నియోజకవర్గం చిర్రావూరు, ప్రాతూరు, గుండిమెడ, పెదకొండూరు, గొడవర్రు గ్రామాలకు చెందిన ఇసుక ముఠా కార్మికులతో ఉండవల్లి నివాసంలో యువనేత భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... జగన్ పాలనలో మొదటి బాధితులు భవన నిర్మాణరంగం కార్మికులే. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాత ఇసుక విధానం తీసుకువచ్చి, నిర్మాణ రంగానికి గత వైభవం చేకూరుస్తాం.ఉండవల్లిలోని నివాసంలో టూ వీలర్ అసోసియేషన్ ప్రతినిధులతో యువనేత ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... నేడు అనేక కొత్త టెక్నాలజీలు వస్తున్నాయి. బీస్ 5, బిఎస్ 6, ఎలక్ట్రిక్ వాహనాలు వస్తున్నాయి. దానికి అనుగుణంగా బైక్ మెకానిక్స్‌కి శిక్షణ ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లా లేదా పార్లమెంట్‌ని యూనిట్‌గా తీసుకొని బైక్ రిపేర్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చాక బైక్ మెకానిక్స్‌కి ప్రభుత్వ గుర్తింపు కార్డులు, వైద్యసౌకర్యం, చంద్రన్న భీమా అమలు చేస్తాం. ఈ సందర్భంగా టూ వీలర్ మెకానిక్ లు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. అసోసియేషన్ కు కమ్యూనిటీ భవనం నిర్మాణంతో పాటు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. పనిముట్లు, షాపుల అభివృద్ధికి సబ్సిడీపై రుణాలు మంజూరుచేయాలని విజ్ఞప్తి చేశారు. ఆటోనగర్‌లో గ్యారేజీలకు స్థలాలు ఇవ్వాలని కోరారు. తమ పిల్లల చదువులకు ఇబ్బందులు పడుతున్నామని, జగన్ పాలనలో నిలిచిపో యిన విదేశీ విద్య పథకాన్ని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.



చెన్నైలోని రెడ్ హిల్స్, రోడ్ నెంబర్ 134 వినాయగపురం బస్ స్టాండ్, శ్రీ సెల్వలక్ష్మి మహల్‌లో చెన్నై నందు నివసించు కనిగిరి నియోజకవర్గ ప్రజల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కనిగిరి శాసనసభ అభ్యర్థి ఉగ్ర నరసింహ రెడ్డి మరియు ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువనాయకులు మాగుంట రాఘవ రెడ్డి ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొన్న కనిగిరి వాస్తవ్యులు, నాయకులు తెలుగు దేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com